

పత్రిక
14-5-65



'దేవత'లో రామారావు, సావిత్రి

నేడే చూడండి!



VIKRAM PRODUCTIONS MADRAS
విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
రచన
సదాశివబ్రహ్మం
సంగీతం
K-హనుమంతరావు
నిర్మాత-దర్శకుడు
B.S.రంగా
చంద్రహాస
నవయుగ
NVKR


జగపతి పిక్చర్స్
Rooplata
అంతస్తులు
REVATHI
దర్శకత్వం
వి.మధుసూదనరావు
నిర్మాత
వి.రాజేంద్రప్రసాద్, B.Sc.

మ న లో మా ట

నేటి పత్రికలలో కథలు - చిన్నవి కాని, పెద్దవికాని - వ్రాసే వారిలో స్త్రీల సంఖ్యే ఎక్కువగా ఉంటుందనటంలో అతిశయోక్తి లేదేమో, అనిపిస్తుంది. పశ్చిమ అయిరోపా దేశాలలో 'పారిశ్రామిక యుగం' ప్రారంభం అయినప్పటినుంచీ తీరిక పెరిగిన మధ్యతరగతి స్త్రీల వల్లనే నవలల అమ్మకాలు అధికం అయ్యాయని ఒక సాహిత్య చరిత్రకారుడు వ్రాశాడు. ప్రస్తుతం మన దేశంలో కూడా ఇటువంటి పరిణామాలే ఏర్పడుతున్నవేమో కాని పత్రికలు చదివేవారిలో ఆడ వారే అధికులు ఉండవచ్చు. ఇది పరిశోధించి తెలుసుకొనవలసిన విషయం...అయితే, ఇటీవల హైదరాబాదులో జరిగిన రచయిత్రుల సభని సమీక్షించే చిన్న వ్యాసం ఒకటి ఈ సంచికలో వేస్తున్నాము...

*　　　*　　　*

ఇదే సంచికలో హైదరాబాదు నగరంలో శ్రీ ఎన్. టి. రామారావుగారు జరిపిన కార్యక్రమానికి సంబంధించిన వ్యాసం ఒకటి కూడా ప్రచురిస్తున్నాము.

*　　　*　　　*

స్థలాభావం వలన యీ వారం 'వేల్పులకైనా మార్పులు తప్పవు' వెయ్యలేకపోతున్నాము...

*　　　*　　　*

త్వరలో కొత్త సీరియల్ నవల ప్రారంభం అవుతుంది. వివరాలకి ఎదురుచూడండి.

వి ష యా ను క్ర మ ణి క

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 14—5—'65

విశ్వావసునామ సం॥ వైశాఖమాస శుద్ధ చతుర్థి

సంపుటము : 57 సంచిక 37

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి, మద్రాసు-1

చ ం దా వి వ రా లు

ఇండియా రూ. 15 60, ఇతర దేశాలు: ఓడమీద (Sea Mail) రూ. 28 60. విమానం ద్వారా (Air Mail) బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు: రూ. 120 00. అమెరికా రూ. 176 80. ఆస్ట్రేలియా రూ 148.20.

విడిప్రతి 30 పై.
సంవత్సర చందా 15 60 పై.
6 మాసాల చందా 7.80 పై.

చ ం దా దా రు ల కు...

ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతి పత్రికలకు చందా పంప గోరేవారు, మా మద్రాసు కార్యాలయానికి పంపాలి. ఇందువల్ల పత్రికలను త్వరగా పంపటానికి వీలవుతుందని గమనించ గోరుతున్నాము.

సర్క్యులేషన్
మేనేజర్.

ఉత్తరాలు

కథలు

లతికగారి సత్యాగ్రహం వ్యాసం చదివాను. వారు వ్రాసిననట్లుగా సత్యాగ్రహ ఉద్యమానికి కారకులు గాంధీగారు కారు.

లోకమాన్య బాలగంగాధర తిలక్ 'స్వరాజ్యము నా జన్మహక్కు అది పొందితీరెదను' అని చాటినవారు. దేశమెల్ల ఈ నాదము ప్రతి ధ్వనించినది. మొదటిసారిగా కల్లు పాకల వద్ద సత్యాగ్రహము చేసినది లోకమాన్య తిలక్ సత్యాగ్రహం యెడల బ్రిటిష్ అధికారులకు గుండెల్లో రైళ్లు పరిగెత్తి దేశద్రోహం నేరంక్రింద తిలక్‌ను బంధించినారు. తన తప్పును వాదించే ప్లీడర్ లేనందున తనే 5 రోజులు—21 గంటలసేపు వాదించారు ఆయన వాదనకు ప్రపంచం ఆశ్చర్య పడింది. కాని యేమి లాభం? ఆరుఏండ్లు ప్రవాసశిక్ష విధించారు లోకమాన్యునకు కారాగార అనంతరం లండన్ వెళ్లినారు లండన్ నుంచి మనదేశము వచ్చుటకు వాళ్లు అనుమతించలేదు

ఖిలాఫతు విషయములు గురించి జలియన్—వాలాబాగ్ దురంతములను గురించి దేశవ్యాప్తమగు ఉద్యమము లేవదీయుటకు మహాత్ముడు బద్ధకంకణుడైనాడు క్రోధాగ్ని పర్వతం యెక్కడలో బ్రద్దలగునో తెలియని ప్రమాదస్థితి అది

ఆగస్టు 1వ తేదీన సత్యాగ్రహం ప్రారంభించెదనని విప్లవశంఖమును పూరించినాడు వీరకేశరి గాంధీ వీరావేశముతో వుద్రూతలు ఊగింది దేశం సమర సన్నాహము యిట్లు త్వర్ద్రుత గతిలో నుండి తపశక్తిని కూడా మహాత్మున కోసం గదలచినట్లు లోకమాన్యుడు 1920 సం జూలై 31వ తేదీన కన్నుమూసినారు. దేశం మూల మూలల ప్రజ్వలించిన విప్లవజ్యోతి ఆరిపోకుండా అందుకొన్నారు మహాత్ముడు మోహన్‌దాసు కరమ్‌చంద్ లోకమాన్యుని యుద్యమము సఫలముచేయు మహాదృష్టము మహాత్మునికి దక్కినది

కొమ్మరాజు శివన్నారాయణ. (గుడివాడ)

*   *   *

లతిక వ్రాసిన "సత్యాగ్రహము' కథలో సత్యభామకు మరియు మన గాంధీజీగారలకు గల అవినాభావ సంబంధము చాల బాగుగా వ్రాసినారు. కాని చివరనుండి నాలుగవపేరాలో "కృష్ణుడు రుక్మిణికి పువ్వు యివ్వలేదు బ్రిటిష్‌వాళ్లు మనకి స్వరాజ్యము యివ్వలేదు" అని వ్రాసినారు. కాని కృష్ణుడు పువ్వు యివ్వనిది సత్యభామకు, కావున "కృష్ణుడు సత్యభామకు పువ్వు యివ్వలేదు" అని వ్రాయవలసినది కాన గమనించగల విషయము.

కె లక్ష్మీప్రసన్న (హైదరాబాద్)

*   *   *

30—4—65 సంచికలో కె యం కె. చిన్నా (విశాఖ)గారు శ్రీ 'లతిక' తమ 'కథకంచికి' వ్యాసంలో సూర్యశశాంకవహ్నినయనుడు శివుడని పేర్కొనుట తప్పని ఖండించేరు. అందుకు నా సమాధానం —

"వందే శంభుము మాపతిం, సురగురుం, వందే జగత్కారణం, వందే పన్నగ భూషణం, శశిధరం' వందే పశూనాం పతిం, వందే సూర్య శశాంకవహ్ని నయనం, వందేముకుందప్రియం, వందే భక్త జనాశ్రయంచ వరదం, వందే శివం శంకరం"

రాంబాబు (అదపాక)

*   *   *

30—4—65వ తేదీ సంచికలోని, ఉత్తరాల శీర్షికయందు— కె. ఎం కె చిన్నా(విశాఖ) గారి లేఖలో సూర్యశశాంక వహ్నినయనుడు అనగా శివుడు కాదని వ్రాశారు. ఈఅభిప్రాయం పొరపాటు 'వందే శంభుముమాపతిం సురగురుం' అనే శ్లోకంలో 'వందే సూర్యశశాంకవవహ్నినయనం వందే ముకుందప్రియం' అని శివునికి మాత్రమే ఉద్దేశింపబడి వ్రాయబడింది అదివిష్ణుసోత్రములో యెక్కడున్నది ఆధారం చూపగలరని ఆశిస్తున్నాను

సంకీస (మద్రాసు)

సీరియల్

"అవస్వరం" కథ ముగింపు నన్ను చాలా ఉత్సాహపరిచింది అసలు కథ అంతత్వరలో ముగింపు అవుతుందని అనుకోలేదు కథ ముగించాలన్న ఉద్దేశముతో సంఘటనలు త్వరత్వరగా తీసికొనివచ్చారు. మొత్తంమీద నవల అత్యుత్తమంగా ఉంది, ముగింపు తప్ప

21—4—65 తేదీ సమాప్తం అయిన ఈ సీరియల్ చదువుతుంటే హృదయం బాధతో బరువెక్కింది ఏమైనా నవం గొప్పగా ఉందనుటలో అతిశయోక్తి లేదు.

ఇంతటి చక్కని నవలను అందించినందులకు రచయిత్రికు హృదయపూర్వక ధన్యవాదాలు

కుమారిగన్నమనీడి రజనీదేవి (రాయకుదురు)

*   *   *

త్రివేణిగారు కన్నడంలో రచించిన "అపస్వరం" అన్న సీరియల్ శర్వాణిగారు తెలుగు పాఠకులకు అందించారు. నవల మొదటనుంచి చాల రసవత్తరంగా సాగిపోయింది. కాని ముగింపు అంత ఉత్సాహవంతంగా లేదు. కామణ్ణను చూస్తుంటే, అతని పట్ల మీర ప్రవర్తన ప్రారంభంనుంచి జాలిగొలిపేదిగా ఉంది. చివరన గూడ మీర ప్రవర్తన చూస్తుంటే కామణ్ణ పట్ల ఎంతో జాలి పుడుతుంది. మొత్తానికి నవల అయిపోయింది. రచయిత్రికి ధన్యవాదాలు.


చిన్నసందేహం మీర చివరన మెడిసన్ చదవాలని కామన్న అనుమతిని సంపాదిస్తుంది కాని అందులో చేరటానికి వయస్సుతో నిమిత్తంలేదా?

జి రామశేషన్ (అనంతపురం)

సినిమాబాలట్

23—4—65 సంచికలో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు వారిని ఉత్తమనటులుగా పాఠకులు ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత తెలియజేశారు. శ్రీనాగేశ్వరరావుగారి మంచితనానికి ఇదొక ఉదాహరణం. వారు ఇంకా ఎన్నో సంవత్సరాలు కృషి చెయ్యగలరని హామీ గూడ ఇచ్చారు. శ్రీ నాగేశ్వరరావు గారు తానుగా కృషి చేయడం కన్నా ఆంధ్ర రాజధాని నగరంలో ఒక విద్యాలయం స్థాపించి నవయువకులకు తగిన శిక్షణ నిచ్చి ప్రోత్సాహపరచి కనీసం తనలాటి ఉత్తమ నటులుగా ఏకొద్దిమంది శిష్యులనో తయారు చేసినట్లయితే వారి జీవితం ధన్యమవుతుందని నా అభిప్రాయం.

మేడికుర్తి మహేశ్వర్ (హైదరాబాద్)


భారతీయ
సేనలు
రాజకీయాలు
స్వాతంత్ర్యం లేని ఏనుగ!
పాకిస్తాన్ మన సోదరుడు,
ఇండియా మన
స్నేహితుడు
మాత్రమే!
కచ్ లో
దాడి
జాన్సన్
విల్సన్
మనిద్దరిలో
కొన్ని పోలికలు
వున్నాయిగదూ?
చూడు! వాళ్ళకన్నీ వున్నాయ్!
నాకూ కావాలి!
ఇవవావ్!!

న్యూఢిల్లీ లేఖ

సమరానికి సమాయత్తం!

సరిహద్దులలో సమరం మళ్లీ ప్రారంభమవుతున్నట్లున్నది తుపాకుల సవ్వడి, ఫిరంగుల మ్రోతలు వినిపిస్తున్నాయి

ఔరంగజేబు పాలించిన రోజుల్లోగాని, బ్రిటిష్ వారు పాలించిన 150 సంవత్సరాల కాలంలోగాని ఇండియామీద ఎవరూ దండెత్తలేదు మహమ్మద్ షా దేశాన్ని ఏలుతుండే రోజుల్లో యీ దేశంమీద దండయాత్ర జరిగింది అందుకు కారణం ఏమిటి? అనైక్యత !

కచ్ సరిహద్దుల్లో పాకిస్తాన్ జరుపుతున్న దురాక్రమణను గురించి చర్చ జరపాలని ప్రతిపక్షంవారు కోరారు ఈచర్చలో శ్రీలాల్‌బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ, లోగడ యీవిషయమై జరిగిన తప్పిదాలను మళ్లీమళ్లీ చెప్పుకోవటం వలన ప్రయోజనంలేదన్నారు

కాని, పదిహేను సంవత్సరాలపాటు నిర్విరామంగా దేశాన్ని ఏలిన కాంగ్రెసుప్రభుత్వం అధ్వర్యాన పరిహద్దుల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లను ఎందువల్ల చేసికోలేకపోయామో తెలిసికోవలసిన అవసరం ప్రజలకు లేదా?

ఆయన నిరాహారదీక్ష ఇంకా పూనలేదేం ?

గ్రామీణరక్షణ దళాలున్నాయి వాటికి యస్. కె డే నాయకులు. వీటిసంగతి పాకిస్తాన్‌కు ఇంకా తెలియదు కాబోలు వీటిపేరు, శ్రీ డే పేరు విన్న చైనాసేన ఒకప్పుడు తిరిగి చూడకుండా పరిగెత్తిపోయిందట.

శ్రీ జయప్రకాష్ నారాయణ్ రావల్పిండికి శాంతియాత్ర నొకదానిని నడిపారు ఇందులో శ్రీ శివరావ్, జె. జె. సింగ్, ముల్గోంకర్ వంటి వారంతా పాల్గొన్నారు. పాకిస్తాన్ దురాక్రమణకు వీరయినా ఏం సంజాయిషీ చెప్తారో వేచి చూడవలసి వుంది అబ్దుల్లాను అగౌరవపరచినందుకు శ్రీమతి మాల్తీసింగ్ సింగ్ ఉన్నాడంటె ఆయన జలంధరకు చెందిన ఒకన్యాయవాది. ఆయనకి దౌత్యాన్నిగురించి, బాధ్యతలను గురించి చాలా బాగా తెలుసు— గ్రీక్ వారికి తెలుగు ఎంతవచ్చో, సర్దార్ సాహెబ్‌కు రాజనీతి అంతే తెలుసు.

అయినప్పటికీ, ఇటువంటి వారి అసమర్థతను ప్రతిభావంతులయిన వుద్యోగులు కప్పిపుస్తూ వుంటారు. ఇండియాలోని విదేశీ వ్యవహారాల కార్యాలయంలో "గ్రెషమ్స్ లా" వేళ్లు తనుకొన్నది. ఇదొక 'కరెన్సీ లా'. మార్కెట్టులో నుంచి మంచి ధనాన్ని చెడు ధనమే తరిమివేస్తుందని దీని సారాంశం.

ఇండియాలోని విదేశాంగశాఖ కొన్ని నిర్ణీతమయిన తత్వాలకు రక్షణగాను, ప్రాతిపదికగాను నిలిచి పోయింది డెబ్భయి సంవత్సరాల యువకులకు యీశాఖ స్వాగతం ఇస్తూవుంటుంది— భీమసేన్‌సచార్‌లాంటివారికి సిలోన్‌లో ఇండియా హైకమీషనర్ వుద్యోగం లోగడ కాబినెట్ కార్యదర్శిగా పనిచేసిన యస్ యస్ ఖరా లాంటివారికి యీ అవకాశం వస్తే, వారు తోపలకూర్చుని ఘడియ

పాక్ దురాక్రమణ ప్రతిఘటనకు సన్నాహాలు

చైనాను గురించిగాని, పాకిస్తాన్ గురించిగానీ ప్రసంగించదలచిన ప్రతిపక్షాలవాదనకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అవకాశాన్ని ఇవ్వలేదనీ పార్లమెంటులో శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

కచ్ సరిహద్దుల్లో యీనాడు పాకిస్తాన్ తన సేనలను మోహరించి వున్నది. వారికి రోడ్డు సదుపాయాలున్నాయి. విమానాశ్రయాలున్నాయి. సైనిక స్థావరాలను నెలకొల్పారు. శ్రీ వినోబాభావే, జయప్రకాష్ నారాయణ్, జె.జె. సింగ్, ప్రభృతులయిన నాయకులు యీనాడు మౌనం వహించివున్నారు.

సరిహద్దుల్లో దక్షిణాది రాష్ట్రాలల్లో ఆ మధ్య అల్లర్లు జరిగాయని శ్రీ వినోబాజీ నిరహారదీక్షపూనారు. ఈ నాడు కచ్ సరిహద్దుల్లో కూడా కలతలు బయలుదేరాయి. మరి, భారత ప్రభుత్వం మీద ఇంకా కన్నెర్రచేసి వున్నారు.

శ్రీ కృష్ణమీనన్ కూడా పాకిస్తాన్‌బద్ధవిరోధుల్లో ఒకరు. అలాంటి పాకిస్తాన్‌ను ఎదిరించేందుకు ఆయన తన హయాంలో ఎలాంటి సైనిక కట్టుదిట్టాలను చేశారు?...ఇవి లేకపోగా, శ్రీ నెహ్రూలాంటి వారు వారు హాలెండ్‌లోని కందకాలను చూచి తృప్తిచెందారు. కచ్‌లో ఇలాంటి కందకాలను త్రవ్వితే ఎలా వుంటుందో పరిశీలించేందుకు డచ్ నిపుణుణ్ణి కూడా రప్పించాలని ఆయన అనుకొన్నారు. ఇది పది సంవత్సరాలనాటిమాట. అది అంతటితో సరి. అందుకు సంబంధించిన మరో కాగితం ఏదీ ఆ తర్వాత వెలుగునైనా చూడలేదు,

ఇండియాకు సంబంధించిన మరో విషాదం ఏమంటే, దేశాన్ని పరిపాలించేవారికి తెలివిగాని యోచనగానిలేవు. ఉదాహరణకు సర్దార్ స్వరణ్ బిగించుకొంటారు ప్రస్తుతపు రాయబారులు బి కె నెహ్రూ (అమెరికా), కె బి లాల్ (బెల్జియం) లాంటి వారి జోక్యాన్ని వీరు అభిలషించరు వీరు సర్దార్ స్వరణ్ సింగ్‌కు అణగిమణిగి వుంటారు

ఢిల్లీలోని కాంగ్రెసు నాయకులంతా పాకిస్తాన్ విషయమై ఏంచేస్తున్నారన్నది కూడా ప్రశ్నే! హిందూమహా సముద్రంలో దీవులమీద రక్షణ కేంద్రాలను అమెరికా, బ్రిటన్‌లు నిర్మిస్తున్న విషయమై కాంగ్రెసు సభ్యుడు రఘునాథసింగ్, కమ్యూనిస్టు సభ్యురాలు రేణుచక్రవర్తి 'కాల్ అటెన్షన్' తీర్మానాన్ని ప్రతిపాదించారు దీన్ని ఇండోనీషియా వేరే పేరుతో పిలవటం ప్రారంభించింది పైగా, యీ రక్షణకేంద్రాల నిర్మాణాన్ని ప్రతిఘటించటానికి అవసరమయిన శక్తి ఇండియాకు ఎక్కడిది?

చైనా ఒకప్పుడు ఇండియా మీద దాడి జరిపితే ఇండియాకు ఎవరు సాయం చేశారు? అమెరికా, బ్రిటన్ దేశాల తెల్లవారే వచ్చారు.

కాని, ఆశయమాత్రమైన ఆధారాలను పూతగా తీసికొని, హిందూమహాసముద్రంలో రక్షణ కేంద్రాలను నిర్మిస్తున్న బ్రిటన్, అమెరికాలను ఇండియా వ్యతిరేకించింది

ఈసమస్యకు రెండు అంశాలున్నాయి. ఎక్కడో వున్న 'ఇండియన్ ఓషన్'లో కేంద్రాలను నిర్మించటానికి అమెరికా, బ్రిటన్‌లు ఎందుకు అవిశ్

న్యూఢిల్లీ లేఖ

కంగా ప్రవర్తిస్తున్నాయి, అక్కడ ప్రజలు చెల్లించే పన్నులు ఆ దేశాలు ఎందుకిలా వృథా చేస్తున్నాయి అంటే, ఆయాదేశాల భద్రతకే ప్రమాదం ఏర్పడిందా? చైనా కనుక మళ్లీ ఇండియామీద దాడి జరిపితే పై రెండు దేశాలు ఇండియాకు సాయం చేస్తాయా! అణ్వస్త్రాలను వ్యతిరేకిస్తూ చిలుక పలుకుల్లాంటి నినాదాలు కూడా వినవస్తున్నాయి మనదేశం విధానం తెలియకనే శ్రీ సర్దార్ స్వరణ్ సింగ్ కూడా దానినే వల్లిస్తున్నారు

రెండవది: ఈనాడు భారతదేశం మీద చైనా, పాకిస్తాన్‌లు దాడులు ఎప్పుడు చేస్తాయో అనేది అగమ్యంగావుంది. అలాంటి స్థితిలో బ్రిటన్, అమెరికాలను విమర్శించే సమస్యలను బయటికి తీయటం తగునా? సర్దార్ స్వరణ్ సింగ్ ఇంతకన్నా తెలివైన పని చెయ్యలేరా?

ఇండియా ప్రమాద పరిస్థితులో వున్నదని, చైనా, పాకిస్తాన్‌లమధ్య కుదిరిన సైనిక ఒప్పందం ఫలితంగా చిత్రమైన మార్పులు రావచ్చునని యీ విలేఖరి రెండు వారాల క్రితమే వ్రాశాడు.

మంత్రులంతా ఏం చేస్తున్నట్లు? మహాసభకు ప్రారంభోత్సవాలు చేయటం, శంకుస్థాపనలు చేయటమేనా వీళ్లపని ఏది ఏమయినా కాంగ్రెసు సంస్థలో అంతఃకలహాలు తగ్గవు అయినప్పటికీ, యీ ప్రమాద పరిస్థితిలో తమ పూర్తి సహకారాన్ని అందచేస్తూ ప్రతిపక్షం ఏకకంఠంతో హామీని ఇచ్చింది కాని సంస్థ వెలుపలవున్న కాంగ్రెసు వారేమో అధికారంకోసం ప్రయత్నం చేస్తున్నారు. సంస్థలోవున్న వారు అధికార నిర్వహణకు అనర్హులు.

—శ్రీ కృష్ణ ★

హైద్రాబాద్‌లో అఖిలభారత రచయిత్రుల సమావేశం

[తెలుగు సాహిత్యరంగంలో ఆదినుంచీ రచయిత్రుల పాత్ర అంత ప్రాధాన్యత వహించలేదని చెప్పవచ్చు నన్నయ్య, తిక్కనాది మహాకవుల కీర్తి ప్రతిష్ఠలు తెలుగునాట దృఢంగా నాటుకుపోయాయి. వారు సృష్టించిన సాహిత్యం ఆతరువాతి వారికి కూడా ఆదర్శప్రాయమయింది వారికి దీటయినవారు రచయిత్రులలో ఎవరూ లేరనే చెప్పవచ్చు చాలాచోట్ల తెలుగు రచయిత్రుల రచనలలోని ముఖ్యపాత్రలు రచయిత్రులుగా ఉండటాన్ని బట్టి చూస్తే వారి భావనాపటిమ తమ మనః ప్రవృత్తులను రచనల్లో ప్రతిబింబింపజేయటం వరకే పరిమితమేమోననిపిస్తుంది తెలుగు తెరకెక్కిన రచయిత్రుల రచనల్ని వ్రేళ్ళమీద లెక్కించవచ్చు తెలుగు రచయిత్రుల కృషి, భావనాపటిమ యింకా మెరుగై వారు సృష్టించిన సాహిత్యం ఆంధ్రేతరులకు కూడా ఆదర్శప్రాయమవాలి అయిక్యతను సాధించటానికి తోడ్పడేట్లు రచయిత్రులు తమరచనలు చేయాలి భారతీయ మహిళ విదేశాలవారికి కూడా ఆదర్శంగా తయారుకావాలనీ, అంతర్జాతీయ ప్రతిపత్తిని పొందటానికి తగిన ఉత్సాహాన్ని రచయిత్రులలో కలిగించి వారిని ప్రోత్సహించాలనీ హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత రచయిత్రుల సమావేశం ముఖ్యోద్దేశం]

దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి పలుభాషల రచయిత్రులు ఏప్రిల్ 25న అఖిలభారత రచయిత్రుల సమావేశం సందర్భాన హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో హాజరయ్యారు ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు శ్రీమతి కాసు రాఘవమ్మ సభాప్రారంభకులైన శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కి, సభాధ్యక్షురాలైన శ్రీమతి లీలావతి మున్షీకి, తమ రాకతో సభను జయప్రదంచేసిన ప్రతినిధులందరికీ స్వాగతం పలికారు.

ఒకదేశంలో జన్మించిన వ్యక్తి సాటివార్ని సానుభూతితో అర్థం చేసుకోవాలనీ, తోటివారి అభిప్రాయాలను సహృదయంతో గౌరవించాలన్నారు. మన దేశం బహు భాషలకూ, విభిన్న సంస్కృతులకూ ఆలవాలమైంది, కనుక మనం సాటివారితో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుకోడం అవసరం. రచయిత్రి తన రచనా వ్యాసంగంతో దీన్ని సులభంగా సాధించగలదు. నేటి భారతీయ మహిళ సాహితీరంగంలో ఉత్సాహంతో పురోగమిస్తున్నది. దీనికి తగిన ప్రోత్సాహం, గౌరవ ప్రతిపత్తులు రచయిత్రికి లభించాలనే ఉద్దేశ్యంతోటే ఈసమావేశాన్నేర్పాటు చేయటం జరిగిందని శ్రీమతి కాసురాఘవమ్మ చెప్పారు.

ఆహ్వానం సంఘం కార్యదర్శి శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ సభాధ్యక్షులకూ, ప్రారంభకులకూ, ప్రతినిధులకూ స్వాగతమిచ్చారు. 'సరస్వతీమూర్తులైన మిమ్ములనందర్నీ ఆహ్వానించటం ఆనందదాయకంగా ఉంది ఎందరు మహాకవులకో జన్మనిచ్చిన తెలుగుదేశానికి మీరు రావటం మాభాగ్యం' అంటూ వివిధ భాషా రచయిత్రుల నుద్దేశించి శ్రీమతి లక్ష్మీకాంతమ్మ అన్నారు గతమూడేళ్ళుగా చేస్తున్న ప్రయత్నం ఈనాటికి ఫలించింది, [illegible]

వారికి ఆమె తమ హృదయపూర్వక వందనాలర్పించారు సభను జయప్రదం చేయటానికి వివిధ రీతులలో సాయపడిన వారందరికీ కృతజ్ఞతలను తెలిపారు


శ్రీమతి పండిట్

శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సభాప్రారంభం చేస్తూ—దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల్ని మానసికంగా ఏకం చేసే బాధ్యత రచయితలు తీసుకోవాలి మనదేశంలో మనం సహజీవనం అనేది నేర్చుకోకపోతే విదేశాలవారికి మనం దాన్ని గురించి చెప్పగలిగే స్థితిలో ఉండం ప్రపంచంలో, దేశంలో వివిధ రంగాల్లో అనేక పరిణామాలు జరుగుతున్నాయి, వీటిని గురించి భావి తరాలవారికి వివరించే బాధ్యత రచయితలదే భారతదేశంలో రచయితలకు గల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యింకెక్కడాలేవు—అందువల్ల వీరు ఐకమత్య సాధనకి కృషి చేయటానికెంతో అవకాశం ఉంది మనదేశంలో స్త్రీ సంఘంలో తన స్థానాన్ని గూర్చి విచారించాల్సిన పనిలేదు అనేకదేశాలలో మహిళలకంటే వీరెంతో మెరుగ్గా ఉన్నారు ఈ విలువను వీరు కాపాడుకుంటే ప్రపంచంలో భారత జాతి అభ్యుదయకరంగా రూపొందగలదు. రచయితల కిప్పుడు ప్రభుత్వం చేస్తున్న సహాయం ఏమీలేకపోయినా శక్తివంతమైన రచనల్నే రూపొందిస్తున్నారు సంఘశ్రేయస్సు కొరకు రచయితలు తీవ్రంగా కృషిచేసి వర్తమాన పరిణామాలను కూడా వివరించడానికి పూనుకోవాలి నవీన భావాలను, ప్రాచీన ఆధ్యాత్మిక విలువల్ని మేళవించినప్పుడే సరైన సంయోగీకరణ సాధ్యమై భవిష్యత్తుకు సరైన బాట నేర్పర్చగలం ఈవిషయంలో భాషా వివాదాలు అడ్డురావు తగిన ప్రయత్నం చేస్తే భారత రచయితలు ప్రపంచానికి ఆదర్శప్రాయమైన విధానాల్ని రూపొందించగలరు ప్రణాళికా విజయానికి తోడ్పడేది దేశంలోని సమైక్యతే! రచనల ద్వారానే యిది సాధ్యపడుతుంది ఒకరాష్ట్రం వారు యింకొక రాష్ట్రంవార్ని అర్థం చేసుకోడానికి రచనలే తోడ్పడుతవి కాలం మారుతుంది. తదనుగుణంగా అభిప్రాయాలు కూడా మారుతున్నాయి. పూర్వకాలపు పిల్లలు రామాయణం చెప్తే మారుమాటాడక భక్తితో వినేవారు కాని యిప్పుడు సవాలక్ష ప్రశ్నలు వేస్తారు ఈ కాలం పిల్లలు భూమిని గురించి ఆలోచించటం మానేసి అంతరిక్ష వింతలను గురించి అడుగుతున్నారు.

మనదేశంలోని స్త్రీలు తక్కిన దేశాలవారికంటే తక్కువవారేమీకారు మన స్వాతంత్ర్య పోరాటంలో పురుషులతోపాటు స్త్రీలు కూడా పాల్గొన్నారు. అందుకు పురుషులేమీ బాధపడక ప్రోత్సహించినందుకు వారి నభినందించాలని అన్నారు శ్రీమతి విజయలక్ష్మి పండిట్

శ్రీమతి మున్షీ

అనంతరం శ్రీమతి లీలావతిమున్షీ తమ అధ్యక్షోపన్యాసాన్నిచ్చారు మతాచారాలను ప్రజాస్వామ్యమనే పేరుతో విడనాడరాదని, కామప్రవృత్తికీ నేరాలకు ప్రాధాన్యతనిచ్చే సాహిత్యం ఇటీవల ఎక్కువైందని, కొన్ని చలనచిత్రాలు కూడా అందుకు దోహదమిస్తున్నాయని సాహిత్య మినాడు సమైక్యతకు దోహదకారిగా లేకపోగా అనైక్యతను [illegible] పరుస్తున్నదనీ, రచయిత్రులు తమ రచనల ద్వారా సమైక్యతను సాధించాలని, చిన్నతనం నుంచి పిల్లల్ని సరైన మార్గంలో నడిపించటానికి ప్రజలూ ప్రభుత్వమూ కృషిచేయాలనీ శ్రీమతి మున్షీ చెప్పారు



శ్రీమతులు భానుమతీ రామకృష్ణ (ఆహ్వానసంఘం ఉపాధ్యక్షురాలు), విజయలక్ష్మీపండిట్ (ప్రారంభకురాలు), కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి (ఆహ్వాన సంఘాధ్యక్షురాలు), లీలావతీ మున్షీ (సమావేశ అధ్యక్షురాలు).

రచయిత్రుల సభ

వివిధ రాష్ట్రాలనుంచి విచ్చేసిన రచయిత్రులను శ్రీమతి భానుమతీరామకృష్ణ శాలువలనిచ్చి సన్మా నించారు. ఈసభకు దేశంలోని వివిధప్రాంతాల నుంచి 40 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆహ్వానసంఘం సంయుక్త కార్యదర్శి శ్రీమతి నాయని కృష్ణకుమారి వందన సమర్పణ చేశారు. అనంతరం శ్రీమతి కె. రామలక్ష్మి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

రెండవనాటి కార్యక్రమం

అఖిలభారత రచయిత్రుల సభ రెండవదినాన 'భారతీయభాషలలో ఆధునికరీతులు' అనే విషయం పై ఆయాభాషల వివిధ రచయిత్రులు వ్యాసాలు చదివారు. ఈ సమావేశం ఏప్రిల్ 26 ఉదయం సారస్వత పరిషత్‌హాలులో శ్రీమతి భానుమతీరామ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఒండొరుల భావాలని అర్థం చేసుకోడానికి ఒక వేదికపై తామందరూ కూడటం తనకు ప్రగాఢానందాన్ని కలిగించిం దన్నారు శ్రీమతి భానుమతీరామకృష్ణ. అనంతరం వివిధభాషలకు చెందిన రచయిత్రులు పలు విష యాలకు సంబంధించిన వ్యాసాల్ని చదివారు.

సాహిత్య అకాడమీలో రచయిత్రులకు స్థానం

ఏప్రిల్ 26 సాయంత్రం ఆంధ్రసారస్వత పరి షత్‌హాలులో సభావ్యవహారాలకు సంబంధించిన సమా వేశం జరిగింది. ప్రాంతీయభాషల కన్నింటికీ కేంద్ర సాహిత్య అకాడమీలో ఒక్కొక్క స్థానం కల్పించాలని ఈ సభలో తీర్మానం చేశారు. దీనికి శ్రీమతి విజయలక్ష్మీపండిట్ అధ్యక్షత వహించారు.

కేంద్రసాహిత్య అకాడమీలో పురుష సభ్యులు అరవైనాలుగు మంది ఉన్నారనీ, అలాగే పధ్నాలుగు ప్రాంతీయభాషలనుంచి పదిహేనుమంది మహి ళలకు ప్రాతినిధ్యాన్ని కల్పించే విషయాన్ని పరి శీలించవలసిందని ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీ బెజవాడగోపాలరెడ్డి చెప్పారు. వేర్వేరు రాష్ట్రా లలో ప్రాంతీయ కార్యాలయాలతో శాశ్వతమైన అఖిలభారత రచయిత్రుల సంస్థ ఏర్పరచాలని వేరొక తీర్మానంలో నిర్ణయించారు. శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ కన్వీనర్‌గా యీ విషయమై తాత్కాలిక సంఘమొకటి ఏర్పడింది. ఈసభలో వ్యాసాలు చదివినవారు సంఘంలో సభ్యు లవుతారు. ఈ తాత్కాలిక సంఘంలో శ్రీమతి విజ యలక్ష్మి పండిట్, శ్రీమతి లీలావతిమున్షి, శ్రీమతి భానుమతీరామకృష్ణ, శ్రీమతి రాఘవమ్మ బ్రహ్మా నందరెడ్డి, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ (కన్వీనర్) ఉన్నారు. ఈ సదస్సుకు ప్రత్యేకత వివిధ రాష్ట్రాల రచయిత్రుల పుస్తకాల ప్రదర్శన. వివిధ భాషలలోని రచయిత్రుల 1000 గ్రంథాలను సదస్సు జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్ ఆడిటో రియంలో అలంకరించారు. మహిళలు రూపొం దించిన పెయింటింగ్స్ కూడా ఈ ప్రదర్శనలో ఉంచబడ్డాయి. శ్రీమతి విజయలక్ష్మీపండిట్ వాటిని చాలా మెచ్చుకొన్నారు.

—మాధవ్ ★



మౌల్వీ నసిరుద్దీన్ మాటలకి తడుముకోడనీ, అన్న మాటని మార్చడనీ మంచి ప్రఖ్యాతివుంది. ఆయన సామర్థ్యాన్నిగురించి చెప్పే టప్పుడు తప్పకుండా ఈకథ చెప్తారు.

ఒకరోజున మౌల్వీ చేతిలో చిల్లి గవ్వ లేదు. ఏదన్నా పనిచేసి ఓ పావలా డబ్బులు పట్టుకెడితేగాని పొయ్యిలో పిల్లి లేచే పరిస్థితి లేదు. పని ఏదన్నా దొరుకుతుందేమోనని దగ్గరలోవున్న పట్టణం బజారులో తిరుగుతున్నాడు.

ఇంతలో ఒక భాగ్యవంతుడు కూలివాడికోసం చూస్తున్నాడు. మౌల్వీని గంప ఎత్తుకోమన్నాడు. గంపనిండా ఏవేవో సీసాలున్నాయి. వాటిని ఆ భాగ్యవంతుని ఇంటికిచేర్చాలి. మౌల్వీ గంప ఎత్తుకున్నాడు. ఇద్దరూ వెళుతున్నారు. దారిపొడుగునా ఆ భాగ్యవంతుడు తెగకబుర్లు చెప్తున్నాడు. ఉన్నట్లుండి మాట మధ్యంలో నీకు కూలి ఏం కావాలన్నాడు.

"డబ్బులు ఇవ్వమంటావా? లేక మూడు మంచి సలహాలు ఇయ్యమంటావా?"

మౌల్వీకి ఆశ్చర్యం కలిగింది. కూలికిబదులు మంచిమాటలు చెప్తానని అనడమే అపూర్వం. మౌల్వీకి తెలివైన మాటలంటే సరదా. ఆ సదవకాశం పోగొట్టుకోదలచలేదు. భోజనం లేకపోతేపోయింది. రోజూ వుండేదేకద అనుకున్నాడు. సరే నన్నాడు. ఇద్దరూ భాగ్యవంతుడి ఇల్లు చేరేరు. మొదటి మెట్టుమీద అడుగుపెడుతూనే ఆ భాగ్యవంతుడు తన మొదటిసలహా వినిపించేడు.

"పాలు పులిస్తే నల్లబడతాయని ఎవరన్నా చెప్తే నమ్మకు." ఆమాటకి మౌల్వీ ఆశ్చర్యపడ్డాడు. భాగ్యవంతునివేపు తేరిచూసేడు. కాని, ఏమీ అనలేదు. మెట్లు కొంతదూరం ఎక్కేక భాగ్యవంతుడు రెండోసలహా వినిపించేరు. "మంచు కాలుతుందని ఎవరు చెప్పినా నమ్మకు."-అన్నారు.

కూలి ఎగకొట్టడానికే భాగ్యవంతుడు ఈ పన్నాగం అల్లేడని మౌల్వీ గ్రహించేడు. సరే నన్నట్లు తల వూపేడు. పైమెట్లు ఎక్కేక ఆ భాగ్యవంతుడు నిలబడి తన మూడోసలహా యిచ్చేసేడు.

"నిప్పు గడ్డ కడుతుందని ఎవరు చెప్పినా నమ్మకు."

మౌల్వీ నిలబడ్డాడు.

"అంటే, నేని గంప మోసుకొచ్చినందుకు కూలి ఏమీ ఇవ్వరన్నమాట."

భాగ్యవంతుడు అమాయకత్వం నటించేడు.

"అదేమిటి మళ్ళీ, మొదటనే బేరం కుదుర్చుకొన్నాంకదా. డబ్బుకు బదులు మూడు మంచి సలహాలు వింటానని నువ్వేగా ఒప్పుకున్నావు?" మౌల్వీ ఏమీ అనలేదు. నెత్తిమీద గంపను ఆ మేడమీదినుంచి వీధిలోకి గిరాటువేసేడు. సీసాలన్నీ తునాతునక లయిపోయేయి. వానిని చూస్తూ మౌల్వీ తన మంచి సలహా కూడా భాగ్యవంతుని సలహాలకు జతపరిచేడు.

"ఈ గంపలో పగిలిపోని సీసా ఒక్కటన్నా వుంటుందని ఎవరేనా చెప్తే ఏ మాత్రం నమ్మకు." ★


విజేతలు!
శ్రీ హరి పిళ్లై, బెంగుళూరు
కోలినోస్ చిరునవ్వుల రాజా
రు. 2,500 పొందును
కుమారి యశోధర దేశ్‌పాండే, బొంబాయి
కోలినోస్ చిరునవ్వుల రాణి
రు. 2,500 పొందును
'కోలినోస్ చిరునవ్వుల'
శ్రీ హర్మిష్ సింగ్ రాణా,
హోషియార్పూర్, తూర్పు పంజాబు
కోలినోస్ చిరునవ్వుల యువరాజా
రు. 1,000 పొందును
కుమారి గీతా ఎల్. సిన్హా,
బరోడా, గుజరాతు
కోలినోస్ చిరునవ్వుల యువరాణి
రు. 1,000 పొందును
రు. 250 లు చొ||న పొందిన 26 కోలినోస్ చిరునవ్వుల రాకుమారులు:
శ్రీ కేదార్‌నాథ్, న్యూఢిల్లీ; శ్రీ ఎస్. వి. ఆర్. స్వామి, మద్రాసు; శ్రీ ఎర్ల్ మానింగ్ కమిన్స్, బొంబాయి; శ్రీ నిఖిల్ మల్హోత్రా, లూధియానా; శ్రీ పావర్ అశోక్ నాథూరాం, పూనా; శ్రీ భూపేంద్ర కె. రస్తోగి, బొంబాయి; శ్రీ దత్తారే గోవింద్ చవన్, బొంబాయి; శ్రీ పుష్కర్ రాజారావ్ కులకర్ణి, కొల్హాపూర్; శ్రీ శ్రీ క్షితికుమార్ బాసు, ధన్‌బాద్; శ్రీ నారాయణ్ ఎస్. అయ్యర్, బొంబాయి; శ్రీ నంది భాటియా, లూధియానా; శ్రీ మన్‌మోహన్ ఎమ్. తెంగివకాయి, బిజాపూర్; శ్రీ అశోక్ ఆహూజా, రాయపూర్; శ్రీ అనిల్ సక్సేనా, అలహాబాదు; శ్రీ లాలుభాయ్ పాసన్‌జి లాడ్, జోగేశ్వరి, బొంబాయి; శ్రీ జయన్ మార్ష్, మద్రాసు; శ్రీ భగత్‌సింగ్, కపుర్తల; శ్రీ రాజేంద్ర అధిక్ శిరోద్కర్, బొంబాయి; మాస్టర్ శోహన్ టన్ ఎస్. మావేవాలా, బొంబాయి; శ్రీ మహాదేవ్ ఎమ్. లక్ష్మణ్, కూర్గ్; శ్రీ సమర్‌నహా, మిర్జాపూరు; శ్రీ ఎ.ఎమ్.ఎమ్. మారిముత్తు, తూత్తుకోరిన్; శ్రీ హర్‌గోవింద్ సింగ్ బేడి, డెహరాడూన్; శ్రీ మైకేల్ అర్విన్, మైసూరు; శ్రీ ఎడ్డి పి. గార్డినర్, పూనా; శ్రీ నిరన్‌జన్ కె. కోష్నూర్, అహ్మదాబాదు.
రు. 250 లు చొ||న పొందిన 26 కోలినోస్ చిరునవ్వుల రాకుమార్తెలు:
కుమారి ఎస్. పద్మిని, విజయవాడ; కుమారి షెరిల్ కోటిని, బొంబాయి; కుమారి భంటిక్ కౌర్, చండీఘర్; కుమారి తారా శోష్నేకా, బొంబాయి; కుమారి మీనాబాల చంద్రశేఖర్, బొంబాయి; కుమారి పిల వార్నెన్‌కర్, గోవా; కుమారి కాథియాన్ వాక్స్, బొంబాయి; కుమారి గుణశర్మైని, మద్రాసు; కుమారి మంజు భార్గవ, లక్నో; కుమారి ఫిలోమిన ఫిలిప్స్, అజ్మీరు; కుమారి ఎ. సర్కార్, కలకత్తా; కుమారి కల్పనా చౌదురి, బొంబాయి; కుమారి దోషిగీతా ఛోటుభాయ్, బొంబాయి; కుమారి శశియ రాణా, బొంబాయి; కుమారి చందనా బెనర్జి, కలకత్తా; శ్రీమతి వెండి థయాస్, ఖరగ్‌పూర్; కుమారి ఆడ్రి శక్వీరా, బొంబాయి; కుమారి యాష్మిన్ ఎన్. దారి, కాన్పూరు; కుమారి మిలాన్ పతారే, బొంబాయి; కుమారి శీలా సోంధి, మద్రాసు; కుమారి వి. ఎస్. ఛోప్రా, న్యూఢిల్లీ; కుమారి విద్యాకిన్నా, బొంబాయి; కుమారి జరీన్ మినూ బట్టివాలా, బొంబాయి; కుమారి మోహినీ వహోని, కాన్పూరు; శ్రీమతి సుమిత్ర భట్టాచార్య, బొంబాయి; శ్రీమతి లాప్నె డెలోరెస్, కలకత్తా.
అభినందనలు! అందరికీ. "కోలినోస్ చిరునవ్వుల రాజా రాణుల్ని" పోటీలో భారతదేశమంతటినుండీ వేలాది కోలినోస్ వాడకందార్లు పాల్గొన్నారు. అత్యుత్తమ చిరునవ్వులు - ప్రముఖ సినీ నటుడు శ్రీ సునీల్ దత్, బొంబాయి ప్రస్తుత షెరీఫ్ భార్య శ్రీమతి ఇ. ఎస్. హొరెడియ, వెనుకటి బొంబాయి షెరీఫ్, ప్రస్తుతం "యూవ్స్ వీక్లీ" మానేజింగ్ డైరెక్టరు శ్రీ కె. సి. ఖైన్, "అన్‌లుకర్" డైరెక్టరు శ్రీమతి వెరోనా కంగా, ఎర్త్వర్ సైటింగ్ & సేల్స్ ప్రొమోషన్ కంపెని, బొంబాయి వారి ఆర్ట్ డైరెక్టరు శ్రీమతి మార్గి వింటో - గల స్వతంత్ర న్యాయమూర్తుల కమిటీచే ఎన్నుకోబడినవి. దీనిని ఉత్తేజంతో ఆనందంగా జయప్రదం చేసిన ప్రతివారికి మా కృతజ్ఞతలు. కోలినోస్ మిమ్మల్ని మంచి చిరునవ్వులతో వుంచుగాక!
మధురమైన చిరునవ్వులు... కోలినోస్ చిరునవ్వులు
ఆహా... కోలినోస్
Kolynos

నమ్మిచెడనివారు

వి. వి. యస్. రామదాసు



"ఈడొచ్చిన వరాల పిల్లని ఇంట్లో ఉంచుకోటం మంచిదికాదు" అన్నాడు పాపారావు భుక్తాయాసం తీర్చుకోటానికి వాలు కుర్చీలో కూర్చుంటూ

"ఒకనాటి [illegible] పెదండీ ఇంతకీ వసంత వరాలపిల్ల ఎలా అవుతుంది? అది అయిదేళ్ల పిల్లగా ఉన్నప్పటినుంచి మన ఇంటిలోనే మసులుతున్నదికదా" అంటూ నాంచారమ్మ వాలు కుర్చీ ప్రక్క నేలమీద చతికిలబడుతూ

"అయినా [illegible] ఎప్పుడూ ఇలాంటి పనులే చేస్తావు" అని విసుక్కున్నాడు పాపారావు

"ఆడపిల్లని వ్యవధి లేకపోయిందండీ గంగమ్మగారు తిరుపతి వెళ్తూ [illegible] మీరు ఇంట్లో లేరు, అంగట్లో ఉన్నారు" అన్నది నాంచారమ్మ నచ్చచెబుతున్న ధోరణిలో

అతనికి తెలుసు తన భార్యమాట తాను కాదని [illegible] ఇంట్లో అద్దెకున్న మూడు కుటుంబాల వారికి మాత్రమేకాక, వీధిలో ఉన్నవారికీ తన బట్టల కొట్టు వరుసలో ఉన్న మిగతా వర్తకులు అందరికీ తెలుసునని అతనికి తెలుసు

"అంతగా తిరుపతివెళ్లే భక్తురాలు కూతుర్ని, కూడా తీసుకు వెళ్ళవచ్చుకదా?"

"ఏమో, నాకు గంగమ్మగారి దగ్గర అంత చెప్పలేదు ఆవిడ వంట చేస్తున్నవాళ్లు ఆరు నెలలు అక్కడే రమ్మన్నారు"

"అయితే ఇంతమంది ఉండగా మనమే దొరికామా పిల్లను అప్పచెప్పడానికి?"

"మనమంటే గంగమ్మగారికి చాల భరోసా ఎదిగిన పిల్లను ఇంకొకరి ఇంట్లో విడిచి పెట్టాలంటే ఎంతో నమ్మకం ఉండాలి"

"నా మనసు ఎలాంటిది అనవసరంగా ఎప్పుడైనా ఒకసారి ఆలోచించావా?"

"ఎందుకు ఎప్పుడు? వసంత మన కూతురు లాంటిది మరిచిపోయారా అయిదేళ్ల ప్రాయం వరకూ వసంత మీ వళ్ళో కూర్చుని ఆడుకొనేది."

"అప్పటి సంగతివేరు అప్పుడు వసంత చిన్నపిల్ల. ఇంకా వ్యక్తురాలు కాలేదు ఈడొచ్చిన పిల్ల వారం రోజులు మన ఇంట్లో పడుకుంటే నలుగురూ ఏమంటారు?"

"ఏమీ అనరు అయినా ఏం భయపడుతున్నారండీ మీరు?"

పాపారావుకి కొన్ని అంశాలమీద మాట పడటం ఎవరైనా అతణ్ని భయపడ్డాడంటే అవమానించినట్లు బాధ పడతాడు ఇంతవరకు కోపంగా మాట్లాడిన వాడల్లా పిల్లిలా అయిపోయి, "భయపడడంకాదు నాంచారీ ఎదిగిన పిల్ల ముందుగదిలో ఒక్కర్తే పడుకుంటుందా మనం గాఢ నిద్రలో ఉండగా ఎక్కడికైనాపోతే ఏం చేయగలం?" అన్నాడు

"మీ కా భయం అక్కరలేదు ముందు గదిలో నేను మంచం వేసుకుని నా మంచం పక్కనే మరో మంచంవేసి వసంతను పడుకోమంటాను"

"అయినా నువ్వీ మధ్య మొద్దులా నిద్ర పోతున్నావు"

"అయితే ఒక పని చేస్తాను ముందు గదిలో ఒకటే మంచంవేసి, దానిమీద నేనూ వసంతా పడుకుంటాం"

"ఏమో ఏమి చేస్తావో లేనిపోని తద్దినం నెత్తిమీద పెట్టుకున్నావు" అన్నాడు పాపారావు విసుక్కుంటూ

"తద్దినం గిద్దినం అనకండి వసంత సినిమా నుంచి వచ్చే వేళయింది వింటే బాగుండదు"

"చూశావా మరి తలి వూళ్లో లేదుకదా అప్పుడే సినిమాలకు తిరుగుతోంది ఒక్కర్తినీ ఎందుకు పంపించావు?"

"ఒక్కర్తినీ పంపలేదండి పొరుగింటి రాధమ్మగారితో పంపించాను"

"ఏమి రాధమ్మగారో, ఏమిటో వాళ్లిద్దరూ ఎక్కడికి వెళతారో" అన్నాడు పాపారావు

"అర్థంలేని మాటలాడకండి ఏదో నమ్మకస్తులమని మనమీద భరోసావుంచి పిల్లను మన ఇంట్లో ఉంచినంతమాత్రాన చులకనగా మాట్లాడడం బాగులేదు మీ అక్కయ్య కొడుకుని దగ్గర పెట్టుకున్నప్పుడు కూడా మీరు వాడిని మీ దగ్గరకు రానిచ్చేవారుకాదు వాడు తల్లికోసం బెంగ పెట్టుకున్నాడనే వంకతో అక్కయ్య దగ్గరకు దిగబెట్టేశారు మీరింత జాలి కనికారంలేనివాళ్లు కనుకనే మీకు పిల్లలు పుట్టడంలేదు" అన్నది నాంచారమ్మ కోపంగా

పాపారావు మనస్సు చివుక్కుమంది నెమ్మదిగా కుర్చీలోంచి లేచి బయటకుపోయాడు వీధి అరుగుమీద కూర్చున్నాడు వీధి అరుగు తటస్థ స్థానం లాంటిది అక్కడికి నాంచారమ్మ దాడి చేయదు రాధమ్మ పేరు చెబితే పాపారావు ఆవిధంగా అనడానికి తగినంత కారణం ఉంది

* * *

పాపారావు విశాఖపట్నంలో ఒక బట్టల వ్యాపారస్తుని కొడుకు అతనికి మహారాణిపేటలో నాలుగు వాటాల ఇల్లుంది అతనికి ఇరవయ్యోఏట మేనత్త కూతురైన నాంచారమ్మతో పెళ్లయింది మేనత్త కొడుకులేనందువల్ల [illegible] బొత్తిగా మొత్తన యాడు. అప్పటికి నాంచారమ్మకు పదిహేనేళ్లు.

నాంచారమ్మ కాపురానికి వచ్చిన రెండేళ్లకే పాపారావు తండ్రి చనిపోయాడు. అప్పులులేని బట్టల వ్యాపారం, నెలకు నూటయాభై రూపాయలు అద్దె ఇచ్చే ఇంటినీ తన ఏకైక పుత్రునికి వదిలి పెట్టిపోయాడు. మరో రెండేళ్లకు అతని తల్లి కూడా మరణించింది. అప్పటికి నాంచారమ్మకి పందొమ్మిదేళ్ళు, పాపారావుకి ఇరవైనాలుగు. నాంచారమ్మకి ఒక అక్కయ్యా, ఒక తమ్ముడూ ఉన్నారు. నాంచారమ్మ అక్కయ్య కాపురానికి వెళ్లిన మరునటి సంవత్సరంనుంచీ పిల్లల్ని కనడం మొదలు పెట్టింది, తనకు కూడా పిల్లలు పుడితే బాగుండు ననిపించింది నాంచారమ్మకు. ఎన్నో నోములు నోపించింది పాపారావు అత్తగారు. సంవత్సరంలో శ్రావణమాసం వచ్చేసరికి నాంచారమ్మ పుట్టిల్లున్న అనకాపల్లి పోయేది. అనకాపల్లిలో పాపారావు మామగారికి బట్టల వ్యాపారం ఉంది.

పాపారావు ఇరవై అయిదవ జన్మ దినోత్సవం జరుపుకొన్న సంవత్సరంలోనే నాంచారమ్మను శ్రావణమాసపు నోములకని అనకాపల్లి తీసుకుపోయారు ఆమెను కన్నవారు.

పాపారావు ఒక నెలరోజులు ఒంటరిగా ఉండవలసి వచ్చింది. పాపారావు ఇంట్లో తానుకాక మూడు వాటాల వాళ్లున్నారు. పెద్ద వాటా ఆయన ట్రావెలింగ్ కమీషన్ ఏజెంటు. ఆయన భార్యపేరు రాధమ్మ. చిన్న వాటాలో గంగమ్మ అనే వితంతువు తన కూతురు వసంతతో ఉంది. మూడోవాటాలో ఒక స్టూడెంటు ఉండేవాడు.

ఒకనాటి ఉదయం పాపారావు మామూలుగా స్నానంచేసి బట్టలు వేసుకుని అంగడికి పోదామని ఉద్యమిస్తూఉండగా రాధమ్మగారు ఒక కార్డు చేతో పట్టుకుని గదిలో ప్రవేశించారు. అప్పట్లో ఆమె వయస్సు ముప్ఫయిఅయిదు సంవత్సరాలు. "ఈ ఉత్తరం మా అమ్మాయి వ్రాసిందో లేక ఆయన వ్రాశారో కొంచెం చదువుదురూ. నాంచారమ్మఉంటే ఆమె చదివిపెట్టేది. ఆయన వ్యాపారం పనిమీద వూరికెళ్లారు. ఒకవారం రోజులవరకు రారు" అంటూ ఆ కార్డు పాపారావు చేతికిచ్చింది. అది రాధమ్మ కూతురు లలిత వ్రాసిన ఉత్తరం. శ్రావణ మాసానికి నోములకి తాను రానని, అక్కడ అత్తవారే నోపించుతారనీ వ్రాసింది. చదివి వినిపించాడు.

"పోనీలెండి. ఏంచేస్తాం. అది సరేగాని మీకు హొటలు భోజనం ఎట్లా పడుతుందండీ? మీకభ్యంతరం లేకపోతే నేనే మీ ఇంట్లో వండి పెడతానండి" అన్నది రాధమ్మ.

"ఎందుకండీ అంత శ్రమ? గంగమ్మగారు కూడా ఆమాటే అన్నారు. అయినా ఆవిడకి తీరిక ఎక్కడిది? ప్రొద్దున్నే ఆ ఆఫీసరుగారెవరో ఉన్నారే వారి ఇంట్లో వంట చేయడానికి వెళ్లాలి కదా. అందుచేత నేను వద్దని హొటలుకి పోతున్నాను." అన్నాడు పాపారావు, తాళం గుత్తి తీసుకుంటూ.

"శ్రమ ఏముందండి? ఒకరి కొకరం సాయం చేసుకోకపోతే ఎట్లాగండి ఇరుగు పొరుగువాళ్లం అయిఉండి వంట చేయించుకోడానికి అభ్యంతరం అయితే కనీసం ఉదయంవేళ కాఫీ అయినా ఇవ్వనివ్వండి."

"అది మాత్రం ఎందుకండీ, అంగడికి పోయి కుర్రాడిచేత తెప్పించుకుంటానుకదా" అన్నాడు పాపారావ్ లేచి నిలబడుతూ.

"కూర్చోండి పాపారావుగారు. ఇప్పుడే కాఫీ తెస్తాను. ఇవ్వాళికైనా త్రాగండి" అంటూ రాధమ్మ బలవంతం చేసింది.

రెండు నిముషాల్లో రాధమ్మ ఫ్లాస్కుతో తయారైంది. కప్పులో కాఫీపోసి పాపారావుకి అందించే నెపంతో పాపారావు దగ్గరగా నిలుచుంది.

కాఫీ అందించడంలో పాపారావు చేతికి వ్రేళ్ళు తాకించింది. పాపారావుకి ఒళ్లు పులకరించింది. కప్పు అందుకుంటూ ఆమె వైపు చూచాడు. ఆమె అతనివైపు చూసి చిరునవ్వు నవ్వింది.

"కాఫీ చల్లారకముందే రుచి చూడండి" అంది రాధమ్మ నవ్వుతూనే.

పాపారావు నివ్వెరపోతూ కాఫీ త్రాగడం పూర్తి చేశాడు.

"కాఫీ చాలా బాగుందండీ" అన్నాడు పాపారావు.

"కాఫీ మాత్రమేనా?" అంది రాధమ్మ ప్రోత్సహించే కంఠంతో.

"కాదు. మీరు మరీ బాగున్నారు" అన్నాడు పాపారావు తన ధైర్యానికి తానే ఆశ్చర్యపోతూ.

"నిజంగా?" అంది రాధమ్మ.

"నిజం. మీకు అత్తవారింట్లో కాపురం చేస్తున్నంత పెద్ద కూతురుందంటే మిమ్మల్ని చూసిన వారెవరూ నమ్మరు" అని ఆమెలో వచ్చిన మార్పును గమనించాడు.

"నిజానికి లలిత పుట్టినప్పటికి నాకు పధ్నాలుగేళ్లు మాత్రమే."

"అలాగా? ఇప్పటికీ మీకు ఇరవైకంటె ఎక్కువ ఉన్నట్లు కనబడదు" అని కుర్చీలోంచి లేచాడు పాపారావు.

"ఏమండీ. అంత తొందరగా అంగడి తెరవాలా?" అంది రాధమ్మ అతనికి చాల దగ్గరగా జరిగి.

"తెరవకపోతే వ్యాపారం ఎలా నడుస్తుంది?" అన్నాడు.

రాధమ్మ వళ్లు పులకరింతలను అనుభవిస్తూ, "సాయంత్రం అయినా త్వరగా రండి. ఒక్కర్తినీ ఉండాలి." అన్నది.

"రాత్రి ఎనిమిది గంటలవరకు అంగడి మూయను కదా"

"నాకోసం ఒకరోజు అంగడి మూస్తేనేం" అన్నది రాధమ్మ గుసగుసలాడే గొంతుకతో.

"సాటి వర్తకు లేమనుకుంటారు? ఇక్కడ ఇరుగు పొరుగువారేమనుకుంటారు?"

"వాళ్ల మొగంలెండి. రాత్రి అంగడి మూసిన వెంటనే రండి. మీకోసం బాగా భోజనం సిద్ధం చేసి ఉంచుతాను" అన్నది రాధమ్మ పాపారావు షర్టుకాలరు పట్టుకుని.

"మరీ భార్యకుమల్లే భోజనం గొడవ పెట్టుకోకండి. అంత రాత్రప్పుడు మీ ఇంట్లో భోజనం చేస్తే పొరుగువాళ్లేమనుకుంటారో ఆలోచించారా?" అన్నాడు పాపారావు.

"ఎంత భయస్తులండీ మీరు!" అన్నది రాధమ్మ పాపారావు చెంపలమీద మెమ్మదిగా కొడుతూ.

"నే నింక అంగడికి పోవాలి" అన్నాడు పాపారావు.

రాధమ్మ ఖాళీ కప్పు, ఫ్లాస్కు తీసుకుని పోయింది.

ఆరోజు పాపారావు మానసికంగా చాలా హైరానపడ్డాడు. ఏమిటీ రాధమ్మగారు! ఎంత ధైర్యస్థురాలు! భర్త వూర్లు తిరిగేవాడయినంతమాత్రం చేత 'చిరుతిళ్ళు' తినాలా? తనకోసం ఎన్నాళ్లనుంచి గాలం వేస్తున్నదో? ఇదివరకు శ్రావణ మాసాలలో తన తల్లి, తండ్రి తనతో ఉండేవారు. ఇప్పుడు వాళ్లు పరమ పదించడంతో తాను సులువుగా దొరికిపోయాడు. ఈ మహాతల్లి ఎంతమందిని ఉద్ధరించిందో? తనకు ఎన్ని వరాలు ప్రసాదిస్తుందో. ఆ వూహ మనస్సులోకి రాగానే గడగడలాడిపోయాడు. ఆ రాత్రి హొటలు భోజనం చేసి మళ్లీ అంగడికే వచ్చి పడుకున్నాడు క్రొత్త జంబుఖానామీద క్రొత్త తలగడా వేసుకుని.

ఉదయం మాత్రమే ఇంటికి వెళ్లాడు.

రాధమ్మ కిటికీలోంచి ఖాండ్రించి ఉమ్మింది.

అక్కడనుంచి పాపారావు రోజూ రాత్రిళ్ళు అంగడిలోనే పడుకుని శ్రావణ మాసాలు గడిపేవాడు.

* * *

అదీ కథ, రాధమ్మంటే పాపారావుకిగల ద్వేషానికి కారణం. అందుచేతనే పదకొండేళ్లు గడచినప్పటికీ రాధమ్మ పేరు చెబితే పాపారావు మండిపడ్డాడు.

"అరుగుమీద ఒక్కడివే కూర్చున్నావేం మామయ్యా" అంటూ అప్పుడే సినిమానుంచి వచ్చిన వసంత పలకరించింది.

దానితో పాపారావు గతజల సేతుబంధనంమాని వర్తమానంలోకి వచ్చాడు.

అబ్బ! వెన్నెట్లో పదహారు వసంతాలు చూచిన వసంత ఎంత సొగసుగా కనిపిస్తోంది! ఈ వసంతేనా అయిదు సంవత్సరాల క్రితంవరకూ తన ఒళ్లో కూర్చునేది!

వసంత మెరుపులాగ ఇంట్లోకి పోయింది.

"అత్తయ్య లోపలికి రమ్మంటోంది మామయ్యా" అని వసంత పిలిచింది.

నాంచారమ్మ దగ్గర ఎవరు చిన్నపిల్లలున్నా తనతో నేరుగా సంభాషణ మానేస్తుంది. రెండు నెలల క్రితంవరకు నాంచారమ్మ అక్కకొడుకు ఆరేళ్లవాడు శంకర్ పాపారావు ఇంట్లో ఉండేవాడు. "మీ చిన్నాన్నని భోజనానికి రమ్మను" "మీ చిన్నాన్నని స్నానం చేయమను", "మీ చిన్నాన్నని అది తెమ్మను, ఇది తెమ్మను" అని కబురంపిస్తూ ఉంటుంది. ఒక్కొక్కప్పుడు "చిన్నాన్నని" అనడం మానేసి "మీ నాన్నని భోజనానికి పిలువు" అని చెబితే వాడు తెల్లమొహంవేసేవాడు, మరి వాళ్ల నాన్న అక్కడలేడుకదా అని.

పాపారావు కోపం కొంతవరకు చల్లారింది. "వస్తున్నాననిచెప్పు వసంతా" అని బయలుదేరాడు పాపారావు.

* * *

వంటింట్లో నాంచారమ్మా వసంతా భోజనం చేస్తున్నారు.







నమ్మి చెడనివారు

సాహిరావు పడకటింట్లో పందిరిమంచంమీద పడుకుని ఆలోచిస్తున్నాడు

తనకు అన్నీ ఉన్నాయి సంతానం మాత్రం లేదు అందుచేతనే నాంచారమ్మకీ తనకీ తరచు వాగ్వాదం వస్తుంది. ఏ విషయంమీద వివాదం వచ్చినా అది నాంచారమ్మకు పిల్లలు పుట్టకపోవడానికిగల కారణంమీద చర్చకు దారి తీస్తుంది

"మా వంశంలో గొడ్రాళ్ళు ఎవరూ లేరు. మా అక్కకు కాపురానికి వెళ్ళిన ఏడాదికే కొడుకు పుట్టాడు" అంటుంది నాంచారమ్మ

"మా వంశంలోనూ గొడ్రాళ్లు లేరు మా అమ్మా నాన్నా గొడ్రాళ్ళు కారుకదా వారి తలిదండ్రులు కూడా గొడ్రాళ్ళు కారు" అని సాహిరావు అంటూ ఉంటే నాంచారమ్మ పక్కున నవ్వింది.

కాస్సేపు ఆగి, "ఏడ్చినట్టే ఉంది మన తెలివి. మన పూర్వులు గొడ్రాళ్ళు అయితే మనం ఎట్లా పుట్టేవాళ్ళం" అంటాడు సాహిరావు.

ఇద్దరూ నవ్వుకుంటారు

కొన్నాళ్ళు నవ్వుకున్నారు కాని అది సమస్యగానే మిగిలిపోయింది సాహిరావుకి తనకు సంతానం లేకపోతే తద్దినాలు ఎవరు పెడతారు? తద్దినాలు పెట్టడానికి దత్తత చేసుకోవచ్చును అరడజను పిల్లలున్న తన వదినగారు ఒక పిల్లవానిని దత్తత ఇవ్వడానికి రెడీగా ఉన్నారు కాని దత్తపుత్రుణ్ణి సొంత పుత్రుడుగా నాంచారమ్మ స్వీకరించగలదోలేదో గాని, తనకు తృప్తిలేదు

ఇంతకీ నాంచారమ్మకు ఎందుకు సంతానం కలుగకూడదు? కారణం తనలోపమా? ఆమెలోపమా? డాక్టరుచేత పరీక్ష చేయించుకోడానికి అతనికి ఇష్టం లేదు ఆమె లోపం లేదని డాక్టరు చెబితే తన లోపం అని తేలిపోతుంది. అది నలుగురికీ తెలిస్తే ఎంత అవమానం! డాక్టరు సహాయం లేకుండా తన లోపం ఉందా అనే విషయం తేల్చుకోవాలి. అది ఎట్లా సాధ్యం రాధమ్మలాంటివారితో తేల్చుకోవడం అసాధ్యం

"ముందుగదిలో మనమంచం వేయనా అత్తయ్యా" అని అప్పుడే వంటింట్లో పని ముగించుకుంటున్న నాంచారమ్మతో వసంత అంటున్నది

తన సమస్యకు పరిష్కారం మెరుపులా తోచింది సాహిరావుకి

ఛా! ఎటువంటి ఆలోచనలు! తనమీద భరోసా ఉంచి ఎదిగిన పిల్లను తన ఇంట్లో అప్పచెప్పిన గంగమ్మకు ద్రోహం చేయడమా?

"ముందు గదిలో మంచం, పక్కా వేశాను అత్తయ్యా" అన్నది వసంత మధ్యగదిలోకి అడుగు పెడుతూ

సాహిరావు పందిరిమంచంమీద గోడవైపు తిరిగి పడుకున్న సంగతి గమనించిన వసంత, "పాపం, మామయ్య పడుకున్నట్టున్నారు" అంది

ఇప్పుడు ద్రోహపు టాలోచనలు చేస్తున్న తాను అమాయకురాలైన వసంత మొగం ఎట్లా చూడగలడు? అందుచేత నిద్రపోతున్నట్లు నటించడమే తనకు శరణ్యం అనుకున్నాడు సాహిరావు

నాంచారమ్మ వడమటింటి పని ముగించుకుని

ర చెంబుతో నీళ్లు పట్టుకునివచ్చి మంచం క్రింద డుతూ, "ఏమండీ! నిద్రేనా ఏమిటి?" అంది

"ఆఁ" అన్నాడు పాపారావు నిద్రమత్తు టిస్తూ

"ఏమీలేదు మంచినీళ్లు పందిరిమంచం క్రింద డుతున్నాను. ముందుగదికీ ఈ గదికీ మధ్య న్న తలుపు గడియ వేస్తున్నాను ఏమైనా కావ స్తే పిలవండి తీస్తాను" అన్నది నాంచారమ్మ ముందు గదిలోకిపోతూ.

రెండు గదులకీ మధ్యఉన్న తలుపు గడియ సింది నాంచారమ్మ ఎందుకేనా మంచిదని ఒక ళం కప్ప కూడా వొక్కి తాళంచెవిని తన రవికలో చుకుంది

"రక్షించావు భగవంతుడా! రక్షించావు నాంచారీ" ని మనస్సులో అనుకున్నాడు పాపారావు

పాపారావుకి తనమీద తనకే అసహ్యం వేసింది మాత్రం భరోసా కాపాడగలిగే మనస్సు తనకు నందుకు సిగ్గుపడ్డాడు రేపే తాను డాక్టరు గ్గరకు వెళ్లి పరీక్ష చేయించుకోవాలని నిర్ణ యించుకున్నాడు.

ముందు గదిలో వాళ్లు ఇంకా నిద్రపోలేదు దో మాట్లాడుకుంటున్నారు పాపారావు శ్రద్ధగా ంటున్నాడు

"పాపం మామయ్యా అప్పుడే నిద్రపోయారేం త్తయ్యా" అని వసంత అడుగుతున్నది

"పగలల్లా అంగట్లో కూర్చుంటారుకదమ్మా ందుచేత ఇక నువ్వు పడుకో అమ్మా నాకు నిద్ర యించుకొస్తున్నది" అన్నది నాంచారమ్మ

"పడుకుంటానుగాని అత్తయ్యా మధ్యాహ్నం లేడీ డాక్టరమ్మ దగ్గరకు వెళ్ళివచ్చాముకదా డాక్టరమ్మ గారు చెప్పిన సంగతి మామయ్యకు చెప్పావా?" అన్నది వసంత

"చెప్పడానికి ఆయన వీలు చిక్కనిస్తేకదా ప్పుడం ఇంటికి వచ్చిన దగ్గరనుంచీ ఏదో ఒక ని గురించి వాదించుకోవడంతోనే సరిపోయింది కటి రెండుసార్లు చెప్పడానికి సందర్భం వచ్చినప్ప కీ పాపిషి దాన్ని వెర్రికోపంలో చెప్పకుండా చాను" అన్నది నాంచారమ్మ

"పోనీ అత్తయ్యా, ఇప్పుడు నిద్రలేపి చెప్పేయ కూడదూ" అన్నది వసంత

"ఆయన అలసి ఉంటారు నిద్రపోనిద్దాం ప్రొద్దున్న చెబుతానులే" అన్నది నాంచారమ్మ

"భలేదానివే అత్తయ్యా ఇంత మంచి కబురు చెప్పకుండా దేనిగురించి మాట్లాడుకున్నారో నాకు ఆశ్చర్యంగా ఉంది నీ వరసచూస్తే పురిటి సమయం వచ్చేవరకూ ఆయనకు తెలియనిచ్చేటట్లు లేవు" అంది వసంత కొంటెగా

పాపారావు బ్రహ్మానంద భరితుడయ్యాడు భగ వంతునికి కృతజ్ఞతలు తెలుపుకొన్నాడు

"పడుకోవే, కొంటెదానా చిన్ననోటికి పెద్ద కబుర్లా నువ్వూనూ" అని నిద్రమత్తుతో మంద లిస్తున్న నాంచారమ్మ కంఠస్వరంలో పాపారావు పదిహేనేళ్ళక్రితం పెళ్ళికూతురుగాఉన్న నాంచా రమ్మని చూశాడు. ★

ఒకచోట సభ్యత-
మరొకచోట...?



బ్రిటన్‌లో కూడా, అన్ని దేశాలలోవలె, పెద్ద తరం అంటూ ఒకటి ఉంది ఈ తరానికి చెందిన ఎవరిని పలుకరించినా మంచి అలవాట్లన్నీ మూల పడి పోయాయని అంటారు పైగా, ప్రతి దేశం లోను మంచి అలవాట్లకు స్థానమే లేకుండా పోతున్నదని వారంటారు.

హంగేరియన్ ప్రభుత్వం ఆమధ్య కోడ్ ఆఫ్ గుడ్ మేనర్స్ (మంచి అలవాట్ల నియమావళి) నొకదానిని ప్రకటించింది. ఈ పుస్తకంలో ఉన్న కొన్ని వాక్యాలు :

"ఎవరి భుజంమీద గాని, టోపీమీద గాని మీ మోచేయి వెయ్యకండి ఒక సాయంకాలం మీ స్నేహితునితో గడిపిన అనంతరం, ఒక్కమారుగా అతన్ని వదిలివెయ్యకండి ఎవరితో నయినా మాట్లాడే సమయంలో ఎదుటి వ్యక్తి కోట్ గుండీలతో ఆడుకోకండి."

మిగతా దేశాల్లో వేరే అలవాట్లు ఉంటాయి ఒక దేశంలో ఉండే నిర్దిష్టమైన అలవాట్లు మరొక దేశం వారికి సంభ్రమాన్ని కలిగిస్తాయి ఒక్కోమారు చికాకు కలిగించినా ఆశ్చర్యంలేదు ప్రపంచం సంక్షిప్తం అవుతున్నా, జాతీయ స్థాయిన ఉండే సద్గుణా లనబడే అంశాలలో ఎంతో వైవిధ్యం ఉన్నది


ఉదాహరణకు జపాన్ ప్రజల అలవాట్లు చూడండి—మరొకరికి దగ్గర శ్వాస పీల్చటం వారి దృష్టిలో తప్పు. అందువల్లనే జపాన్ ప్రజల సంభాషణలోను, ఉచ్చారణలోను 'హిస్' అనే ధ్వని వినిపిస్తూంటుంది అంటే వారు ఉచ్ఛ్వాస నిశ్వాసాలను సంభాషణలో ఒక భాగంగానే, వినయంగా మెల్లగా కొనసాగిస్తారన్నమాట

ఎదేపదే చేతు లూపటం కొన్ని దేశాలలో తప్పు గాని, కొన్నిచోట్ల చేతు లూపనిదే మాట్లాడేవారుండరు. ఇటలీలో మాట్లాడినంతసేపూ అక్కడి వారు చేతులూపుకుంటూ, రకరకాల సంజ్ఞలు చేస్తూ ఉంటారు అంటే వీరు మాట్లాడటానికి కేవలం నోటినే ఉపయోగించరన్నమాట 'అంగ్లో—సాక్సన్' జాతివా రున్నారంటే, ఏం మాట్లాడినా, ఎలాటి సందర్భమయినా పెదవులు తప్ప మరేమీ కదల్చరు ఇంగ్లీషు హాస్య రచయిత ఒకరు ఒక సందర్భంలో వ్రాస్తూ, "చేతులూపటాన్ని" "ఏ విదేశీయుడైనా తరచు చేసే ఒక ప్రక్రియ" గా అభివర్ణించారు ఈ వర్ణన పెద్దగా తప్పు కాదు బ్రిటన్ వారికి ఇలా చేతులూపటం అంటే అదేదో అలంకార ప్రాయమనీ, రంగస్థలంమీద జరపవలసిన ఒక ప్రక్రియ అని నమ్మకం అందులో వారిలో చాలా మంది ఎప్పుడూ మాట్లాడినా నిశ్చలంగా ఉంటారు.

ప్రపంచంలోకెల్లా తామే పరిశుభ్రకరమైన వారమని బ్రిటన్‌వారు అనుకొంటూ ఉంటారు. ఖండాంతరాల్లో కొన్నిచోట్ల 'బాత్‌రూమ్'లకు కూడా డబ్బు వసూలు చేయటం వీరిని ఆశ్చర్య పరుస్తుంది ఖండాంతరాల్లో ఉండేవారి నడిగితే బ్రిటిష్‌వారి అలవాట్లను గురించి చిత్రంగా వ్యాఖ్యానిస్తారు 'షవర్‌బాత్' ఎంతో ఆరోగ్యకరకరమయినదని అందరికీ తెలిసిన యీ స్థితిలో, రంగునీటితో స్నానం చేయవలసిన అవసరం బ్రిటిష్‌వారికి ఏమిటా?—అని తతిమావారి సందేహం.

టేబిల్ దగ్గర గట్టిగా శ్వాస వదలటం పశ్చిమ యూరప్‌లో సహించరానిది చైనాలో ఎవరైనా మరణించినపుడు నల్లని దుస్తులు ధరించటం పెద్ద తప్పు ఇలాంటి సందర్భాలలో తెల్లని దుస్తులనే ధరించటం రివాజు దూర ప్రాచ్య దేశాలలో బహిరంగంగా ముద్దెట్టుకోవటం నిషేధం ఇంకా చెప్పాలంటే, పోలినీషియాలాంటి దేశాలలో ముద్దెట్టుకోవటం మర్యాదకు లక్షణం కాదట అక్కడి ప్రేయసీ ప్రియులు ఒకరి ముక్కును మరొకరు తాకటం సంప్రదాయం

ఫ్రెంచి దేశంలో చేతులు కలిపే పద్ధతులు, స్పానిష్‌వారు మర్యాదకోసం కొద్దిగా ముందుకు వంగే విధానం, జర్మన్‌లు మడిమలను దగ్గర చేర్చి మాట్లాడటం మొదలయిన అలవాట్లను బ్రిటన్‌లో లెక్కచేయరు, వాటిని పట్టించుకొనేవారే తక్కువ బ్రిటిష్‌వారి యీనాటి అలవాట్లు ఒకప్పటి అలవాట్ల కంటె తేలికగానే ఉంటాయి ఆచరణలో. విశేషం అదికాదు ఎంత తేలికవైనా, ఉన్న అలవాట్లన్నింటినీ తూ చ తప్పకుండా ఆచరించటం బ్రిటిష్ తత్వం అమెరికన్ ఉన్నాడంటే తన పేరు, వూరు, చదువు, ఉద్యోగం, జీతం—మొదలయిన వివరాలన్నీ ఎవరితోనైనా చెప్పటానికి వెనుకాడడు మిగతా దేశాలవారు చాలామంది ఇందుకు ఇష్టపడరు.



ఏమయినా, ప్రపంచంలోని అధిక సంఖ్యాకమయిన దేశాల్లో సర్వత్రా అంగీకరింపబడిన అలవాట్లు చాలా ఉన్నాయి. అయినప్పటికీ, అక్కడి పరిస్థితులు, వాతావరణానికి అనుగు

జారిగా అలవాట్లు కూడా మెలచబడుతూ ఉంటాయి సోవియెట్ గైడ్ ఒకటి యీ విషయన్నై వ్రాస్తూ "మీ యింటికి వచ్చిన అతిథిని వరుసమీద కూర్చోమని అడగకండి ఆతిథ్యం యిచ్చే వారు కూడాతమంతట తాము ఆపరువు మీద కూర్చోరాదు "అని వ్రాసింది

క్లబ్బులకు, ఉపన్యాసాలకు పైజామాలతోను, డ్రెసింగ్ గౌనుతోను వెళ్లకూడదని కూడా యీ పుస్తకం వ్రాసింది "ఆడవారితోగాని, పెద్దవారితోగాని, మాట్లాడే సమయంలో ముందుగ ఖసంటట ఏసం చేయి చాచకూడదు వినయంగా కొంచెం ముందుకు వంగాలి" అని కూడా ఆ పుస్తకం వ్రాసింది

ఎక్కడ బడితే అక్కడ సిగరెట్లు కాల్చటం, నేలమీదనో లేక టేబిల్ మీదనో సిగరెట్ల నుసి రాల్చటం కూడా కొందరి దృష్టిలో మర్యాదకరం కాదు. వేడివేడి 'సూప్' తినే సమయంలో కూడా 'స్పూన్' సాయంతో మెల్లిగా తినాలి ఎలా పడితే అలా తిని 'టేబిల్ క్లాత్' వెడగొట్టడం మంచి అలవాటు కాదు—అంటారు కొందరు వేడిగా ఉన్న 'సూప్' ను చల్లార్చేందుకు వూదకూడదు

నాకు తెలిసిన ఒకామె 'టీ' పుచ్చుకొనే సమయాన వాళ్లింటికి ఎవరో వచ్చారట అతనికి కూడా టీ కలిపి యిచ్చింది "అయ్యో! ఆయన పెద్దమనిషే కాబోలు ననుకొన్నా తన 'టీ' ని సాసర్‌లో పోసుకొన్న తరువాత ఆయన వూద లేదు తన టోపీతో విసురుకొని చల్లార్చు కొన్నాడు" అన్న దామె నాతో

ఆహారపదార్థాలు వేడిగా ఉంటే వూదుకొని తినటమనే పద్ధతి పోయి చాలారోజు లయింది

ఈనాడు మనం గమనించే అలవాట్లు చాలా వరకు లౌకికంగా ప్రయోజనకరమయినవే – అంటే —యీ అలవాట్లు లేని రోజుల్లో కలిగే నష్టాలకు సవరణగా—ఇవి రూపొంది ఉండటానికి ఆస్కారం ఉన్నది ఎవరయినా ఒక స్త్రీతో వెళ్లే పురుషుడు పేవ్‌మెంట్ మీద గాక, దాని ప్రక్కన నడిచే అలవాటు యీనాటిది కాదు 'పేవ్‌మెంట్' అనేది ఏర్పడకముందు నుంచే వున్నది స్నేహితులైనవారి ఎదుట 'హాట్' తీయటానికి, పూర్వ కాలంలో యుద్ధ యోధులు సురక్షితంగా ఉన్న స్థితిలో, శ్రేయోభిలాషుల సమక్షాన తన తలమీద ఉండే ఇనుపటోపీని తొలగించటానికి సంబంధం ఉన్నది అంటే—యిప్పుడు ఆ వ్యక్తి ఆందోళన లేకుండా సురక్షితంగా ఉన్నట్లని అర్థం

చేతులు కలిపి 'షేక్‌హాండ్' అనే పద్ధతి మొదట ఆచరణలోకి వచ్చింది కూడా కొన్ని శతాబ్దాల క్రితమే కత్తిని వదిలి అవతల పెట్టి, 'సురక్షితం' గా ఉన్నామన్న ధోరణిని వ్యక్తీకరిస్తూ చేతులు కలపటం జరుగుతుంది

ఏమయినా, సభ్యతా సంస్కారాలు ఎప్పటి కప్పుడు మారుతూ ఉంటాయి ఒక దశలో కార్మిక వర్గానికి చెందినవారు మాత్రమే బహిరంగంగా సిగరెట్లు కాల్చేవారు ఆడవాళ్లు ఏ దేశంలోనూ సిగరెట్లు కాల్చని రోజులు కూడా లేక పోలేదు యుద్ధానంతరమే యిలాంటి అలవాట్లన్నీ ఆవిర్భవించాయి

సభ్యతకు సంబంధించిన పత్రిక ఒకటి యీ క్రింది సలహా నిస్తోంది ఈ సలహా కొన్ని సంవత్సరాల క్రితంవారిని తప్పకుండా ఆశ్చర్యపరచి ఉండేది

చేతులు కడుక్కో నవసరంలేదు యుద్ధానికి పూర్వం చేతులు కడుక్కోలేదు ఆ తరువాత కడుక్కోవటం మొదలెట్టారు ఇప్పుడు మానేయండి!

మాంసాహారం సారాంశాన్ని గాని, సంబారపదార్థాలను గాని 'బ్రెడ్' తోనే పుచ్చుకోండి

ప్రతి ఒక్కరికీ ఒక 'యాష్‌ట్రే' ఇవ్వండి భోజనం మధ్యలో పొగ త్రాగటానికి అవకాశం ఉంటుంది

ఎర్నెస్ట్ జాన్సన్ ★

వనితా వాణి

మగవారి ఇష్టాలు...

"మగవారి ఇష్టాలు మగువల కష్టాలు" రత్నా మహీధర్‌గారి వ్యాసం కేవలం ఏదో వ్రాయాలన్న ఉద్దేశ్యంతోను మగవారిమీద కసి తీర్చుకునే ఉద్దేశ్యంతోనే వ్రాసినట్లు అన్పిస్తుంది "కాలు కదిపి బయట పెట్టాలంటే భర్త అనుమతి ఉండాలి" అన్నారు భర్త అనుమతి తీసుకోవటం ఏవిధంగాను అవమానకరం కాదు అది ఇద్దరికీ క్షేమదాయకం కూడాను భార్య ఎక్కడికైనా వెళతానంటే వద్దని అడ్డంకులు చెప్పేవారు ఈ కాలంలో ఎవరూ లేరు (ఏ నూటికో, కోటికో ఒక రుండవచ్చు)

కాకపోతే వారు వ్రాసిన ప్రోత్సాహం ఇవ్వటాన్ని గురించి నేను ఒప్పుకుంటాను—

కరుణప్రియ (హిల్‌కాలనీ)

* * *

"మగవారి యిష్టాలు . మగువల కష్టాలు" రత్నామహీధర్‌గారు వ్రాసిన విధానాన్నిబట్టి చూస్తే—ఈ వ్యాసం, ముందు తరాలవారికే ఉపయోగపడేలా లనిపిస్తుంది మన సంఘం వారు వ్రాసిన విధంగా మారటానికి ఇంకా చాలా రోజులు పడుతుంది బాలురతోపాటు బాలికలకు కూడా స్వేచ్ఛగా వదిలిపేయడ మన్నది కేవలం వ్యాసానికి మాత్రమే పరిమితం—ఏ తల్లిదండ్రులూ కూడా తమ ఆడపిల్లలను స్వేచ్ఛగా వదులుటకు, ఈ రోజుల్లో ఎంతమాత్రం అంగీకరించరు

శ్రీమతి బత్తుల అన్నపూర్ణమ్మ, ధర్బంగా, (బీహార్)

* * *

నేను మీకు వనితాలోకం ద్వారా చిరపరిచితురాలినే 15—4—65 సంచికలో రత్నా మహీధర్ గారు వ్రాసిన వ్యాసము చాలా బాగుగా యున్నది నేటి సమాజములో స్త్రీలకు జరుగు యిక్కట్లు చక్కగా విమర్శించారు

వారు వ్రాసినట్లు కాలేజీకి వెళుతున్నప్పుడు వెడుతున్నానని చెప్పి వెళ్ళాలి సరిగ్గా టైమ్‌కి ఇంటికి రావాలి ఒకవేళ ఏ స్నేహితురాలైనా కనపడి ఆలస్యమవుతే 'ఎక్స్‌ప్లనేషన్' యిచ్చుకోవాలి ఇలా కుమార్తెలనే గాక భార్యలను గూడా 'ఎక్స్‌ప్లనేషన్' అడిగే పురుష పుంగవులు కూడా ఉన్నారు. భార్యకు కూడా స్నేహితులు కావాలని మనిషై పుట్టాక వ్యక్తిగతంగా కొన్ని కోరిక లుంటాయని సంఘంలో వ్యక్తిగా ఆమెకూ స్థానం ఉండాలని వారికి తట్టదు

తన దుస్తులు, డ్రస్సుల విషయంలో ఒక విధమైన అభిరుచి ఉన్నట్లే తన భార్యా పిల్లలకు కూడా ఉంటుందని ఏ భర్తా, ఏ తండ్రీ అనుకోరు!

రత్నా మహీధర్‌గారు పై విషయములన్నీ చక్కగా విమర్శించినందుకు వారికి నా హృదయపూర్వక అభివందనములు మగవారి యిష్టాలు మగువల కష్టాలుగా గావడంలో అతిశయోక్తి ఏమీ లేదనుకుంటాను అలాంటి వాతావరణంలో నున్న గృహిణిలో ఎప్పుడూ నిస్పృహ, నిరాశ తాండవిస్తుందని వేరే చెప్పనక్కరలేదు కనుక మగవారి ఇష్టాలు మగువలకన్నీ విధాల యనుగుణ్యముగానున్నప్పుడే ఆ సంసారం స్వర్గతుల్య మవుతుంది

దేవరాజు కళావతి (గుంటూరు)

* * *

రచయిత్రి మగవారిని దుమ్మెత్తిపొయ్యటమే లక్ష్యంగా పెట్టుకున్నట్లనిపిస్తుంది. లేకుంటే ఈ తరం వారిలో గూడా, అందులోనూ చదరు మగవారూ, స్నేహితురాలి దగ్గరకు గూడా పోనియ్యనంతటి సంకుచిత స్వభావులే అనటం సాహసమే!

యస్ అరుణాదేవి (తెనాలి)

స్త్రీ

విశాఖగారి 'స్త్రీ' వ్యాసం పసందుగానే యున్నది. కాని అన్ని 'కో—ఎడ్యుకేషన్' కాలేజీల్లోను విశాఖ గారు వ్రాసినట్లు స్త్రీలపై దోషారోపణ జరగదు.

'మన ప్రవర్తన ఎలా ఉంటే ఎదుటివారి ప్రవర్తన అలా ఉంటుంది' అన్న సంగతి జ్ఞప్తిలో ఉండాలి తల వంచుకొని రోడ్డుమీద పోయే ప్రతి కాలేజీగర్ల్ స్టూడెంటును అందరికీ ఏడిపించ బుద్ధిపుట్టదు వారిని సాధ్యమయినంత మటుకు అందరూ గౌరవించ ప్రయత్నిస్తారు

రాయసం మహాలక్ష్మి (భీమవరం)

* * *


సామాన్యంగా స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను దాపరికం లేకుండా చెప్పారు నిజమే కాని "అతి జాగ్రత్తగా మసలితేనే లేడీ స్టూడెంట్సుని బతకనివ్వరుకదా!" అన్నది ప్రస్తుతం కొంచెం ఆలోచించవలసిన విషయం ఈమధ్య మా వూర్లో లేడీ స్టూడెంట్స్ వి[ర]వీగినంత విచ్చల విడిగా ఎవరూ విర్రవీగి ఉండరేమో ఒక గ్రూపు కలిసి నల్గురు మొగవాళ్ళను చేసిన గలభా ఇంతా అంతా కాదు దీన్ని గూర్చి రచయిత్రి కొంచెం ఆలోచించి న్యాయం చేకూర్చి ఉంటే—వ్యాసం ఇంకా రాణించేదేమో!

వి వాసుకమల్ (సామర్లకోట) ★


ఖ్యాతిగాంచిన

మధుర మీనాక్షి గుడి

ఫొటోలు, వ్యాసం :
ఎస్. రామకృష్ణ



ఉన్న నాలుగు గోపురాలలో పెద్దది దక్షిణ దిశన వున్నది. దీని ఎత్తు 160 అడుగులు. దీన్నే 'టూరిస్ట్ గోపురం' అని కూడా అంటారు.



ఎడమ కాలిని కదిలిస్తూ, అభినయం చేస్తున్న నటరాజు.

వైగయ్‌నదీ తీరం మీద ఉన్న మధురానగరాన్ని ఒకప్పుడు పాండ్య రాజులు పాలించేవారు. మధుర తమిళ సాహిత్యానికి కేంద్రంగా ఉండేది 'సంగకాలమ్' ఈ నగర చరిత్రలో సువర్ణయుగం అనవచ్చు. అయితే, మధుర ఇప్పుడూ సుప్రసిద్ధమయిన నగరమే! దక్షిణదేశం పర్యటించే ఏయాత్రికుడూ మధురని చూడకుండా వెళ్లడు.

ఒకప్పుడు టోలెమీ 'మెడిటరేనియన్ ఎంపోరియం' అని వర్ణించిన మధుర ఈ నాడు కూడా ఒక పెద్ద వాణిజ్య కేంద్రం. ఇప్పుడు పెద్ద పారిశ్రామిక కేంద్రంగా కూడా పేరు పొందుతూ ఉంది.

మధుర మీనాక్షి-సుందరేశ్వరుల దేవాలయం చాలా పాతది. ఇది సరిగ్గా ఎప్పుడూ కట్టారో ఎవరికీ తెలియదుట. 1310 లో మాలిక్ కాఫర్ అసలు గుడిని ధ్వంసం చేశాడుట. ఆ తర్వాత ఎందరో దేవాలయాన్ని పునరుద్ధరించారు. కాని 17 వ శతాబ్దానికి చెందిన తిరుమలనాయకుడే నేడు మనం చూస్తున్న నిర్మాణానికి బాధ్యుడంటారు.


దక్షిణ గోపురం అన్నిటిలోనూ

మహిమని తెలుపుతుంది.......

సహస్ర స్తంభ మంటపం చాలా అద్భుతమయిన నిర్మాణం. ఇందులోని స్తంభాలు ఎక్కడ నుంచి చూసినా ఒక వరసలో కనిపిస్తాయి. వీటి మీద ఎన్నో రకరకాల చిత్రాలు కనిపిస్తాయి..... ...

మకరధ్వజ పాండ్యుడు పుత్రకామేష్టి యాగం చెయ్యగా అగ్నిలో నుంచి మూడేళ్ల శిశువుగా మీనాక్షి ఉద్భవించిందిట. ఈ శిశువుకి మూడు చూచుకాలు ఉన్నాయట కాని ఒక ఆకాశవాణి తన కాబోయే భర్తని చూడగానే ఒకటి మాయం అవుతుందని హామీ ఇచ్చిందిట. మీనాక్షి పెరిగి, మధుర రాణిగా దిగ్విజయం చేసి చివరికి శివుడిని కలుసుకుందిట అప్పుడు ఆకాశవాణి చెప్పిన విషయం నిజం అయిందిట. ఆ పైన వారి వివాహం జరగడమే కాక మధురని ఇద్దరూ ఒకరి తర్వాత ఒకరు— మీనాక్షి 'చిత్ర' నుంచి 'ఆవణి'దాకా సుం

55 వ పేజీ చూడండి




సహజంగా ఎడమ కాలితో అభినయం చేసే నటరాజు, ఈ చిత్రంలో కుడి కాలితో అభినయం చేయటం ఇక్కడి వింత.

ఎత్తయినది—160 అ. పైన ఉంది. దీన్నే 'టూరిస్టు గోపురం' అని కూడా పిలుస్తారు! లోపల కొలను (బంగారు తామర కొలను) చాలా ప్రసిద్ధమయినది దానిచుట్టూ ఉన్న మంటపాలలో మీనాక్షి-సుందరేశ్వరుల కథలు చెక్కి ఉన్నాయి ..

మీనాక్షి దేవాలయం కన్నా సుందరేశ్వరుడి ఆలయం పెద్దది ఇక్కడ ఒక మూలలో 'తమిళ సంగం' గుడి ఒకటి ఉంది.... ...

తిరునావక్కరసు, మాణిక్యవాచగిర్ మొదలయిన నయనార్లు ఈ దేవుడిని స్తుతించారు.... ....'తిరువిలయాడల్ పురాణం' సుందరేశ్వరుడి



శివమహిమను సూచించే కొన్ని చెక్కడాలు అక్కడి గోడమీద నేటికీ వున్నాయి.

సాఫల్యం-2

భూపతి



నా శరీరం వణికింది వణికే చేతులతో ఉత్తరం మడిచి అందులో పెట్టేశాను ఏం చెయ్యాలో తోచలేదు కుర్చీలో కూర్చుని, ముఖానికి పట్టిన చమట తుడుచుకున్నాను ఇంతలో ఆఫీసు ప్యూను వచ్చి "అయ్యగారు, అమ్మగారు వస్తున్నారు" అన్నాడు గమ్మున లేచాను కంపెనీ యజమాని భార్యతో ఎందుకు వస్తున్నాడు ? ఆయన అసలు ఎప్పుడూ మా యింటికి రాలేదు అసలు మద్రాసు లోనే ఉండడు నెలకి నాలుగు రోజు లుంటాడు అలాటిది .

"రండి రండి" అన్నాను ఆయన నవ్వుతూ లోపలకు వచ్చాడు వాళ్ళావిడకు నన్ను పరిచయం చేశాడు ఆవిడ నమస్కారం చేసింది ఇంతలో సుశీల వచ్చింది

"మా అమ్మాయి సుశీల" అన్నాను నేను.

సుశీల నమస్కారం చేసింది.

"ఏం చదువుతున్నావమ్మా" అందావిడ

"బియ్యే అండి" అంది సుశీల విషయ పరిగ్రహణ జ్ఞానం ఉన్న ప్యూను పరుగున వెళ్ళి కాఫీ ఫలహారాలు పట్టుకువచ్చాడు ఆ తతంగం అయ్యాక, "రేపు మా పాప పుట్టినరోజు పార్టీకి, భోజనానికి మీరు యిద్దరూ తప్పక రావాలి" అందావిడ

"అవును" అన్నాడాయన

"అంతకన్నానా !" అన్నాను నేను వాళ్ళిద్దరూ లేచారు "మేమిక వెళ్తాము రేపు మర్చిపోకండి" అనేసి, వెళ్ళిపోయారు

"బాబయ్యగారూ, ఆవిడ ఏం చదువుకుంది ?" అంది సుశీల ఆ ప్రశ్న ఎందుకు వెయ్యాల్సి వచ్చిందో నాకు అర్థంగాక, "ఏం" అన్నాను "అబ్బే, ఏంలేదు బాగా చదువుకున్నావిడలా ఉంటేను" అంది

"యమ్ ఏ. సంస్కృతంతో బెనారస్ యూనివర్సిటీలో ఫస్ట్ వచ్చిందమ్మా ఆవిడ. రిసర్చ్ చేసింది కూడాను" అన్నాను.

"సుశీల కళ్ళు ఆనందంతో మెరిశాయి "నేనూ యమ్ ఏ చదవద్దూ" అంది "వో యస్ నువ్వు చదవకపోతే ఎవరు చదువుతారు" అన్నాను

*　　　*　　　*

రాత్రి మళ్ళీ నా ఆలోచనలు ప్రారంభమయ్యాయి

సుశీలని అతి గారాబంతో పెంచడంవల్ల యిలా అయ్యిందా ! ఇప్పుడేం చేయాలి ? ఎలా చెప్పాలి? తెలియనట్టు వూరుకోవాలా ? తెలిసినట్టు నచ్చ చెప్పాలా ! నాకు బోధపడలేదు

సుశీలకు తల్లిపోలిక రాకూడదని వెయ్యి దేముళ్లకు మొక్కుకున్నాను వస్తుందేమోనని భయపడ్డాను

భయపడినంతా జరిగింది.

కర్తవ్యం తోచలేదు

సుశీల తల్లి నా కళ్లల్లో మెదిలింది

"—అవి నేను మధురలో ఉద్యోగం చేస్తున్న రోజులు మనస్సు రాయి చేసుకుని, జీవనోపాధికి సంపాదన ప్రారంభించాను ఆ రోజుల్లో ఒక కంపెనీలో వంద రూపాయలు యిచ్చేవారు ఉద్యోగంలో చేరిన నాలుగు నెలలకు శేషగిరి అనే అతనితో స్నేహం అయ్యింది అరవదేశంలో తెలుగు స్నేహితుడు దొరికేసరికి నా ప్రాణం లేచి వచ్చింది అతను గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటులో పని చేసేవాడు

ఒకరోజున నేను మీనాక్షి దేవాలయానికి వెళ్ళాను గుళ్ళోంచి బయటకు వస్తుండగా ఒళ్ళు ఒకమ్మాయిని చూశాయి కాళ్ళు ఆగిపోయాయి

ఆపిల్ల చక్కగా తలంటుకుని, జుట్టు చివర ముడి వేసింది నా కిష్టమైన ఆకుపచ్చని చీర కట్టింది నే నామెకేసి చూసేసరికి ఆమె నాకేసి చూసింది నేను యాంత్రికంగా అక్కడే నిలబడిపోయాను ఆమె తన తల్లితో వచ్చినట్టుంది ఆ యిద్దరూ దర్శనం చేసుకుని, బయటకు వచ్చే వరకు అలాగే నిలబడ్డాను ఆమె వెళ్ళిపోయింది నేను నిట్టూర్చి, రూముకి చేరి మంచంమీద వాలిపోయాను

ఆపిల్ల నన్ను ఆకర్షించింది

పెళ్లి చేసుకుంటేనో అంది నా మనస్సు

అసలామె అరవపిల్లో, తెలుగు పిల్లో ! నేను అనామకుణ్ణి తలిదండ్రులు ఉన్నా—లేనివాణ్ణి నాకు పిల్లని ఎవరిస్తారు ? నాకు అమ్మా, నాన్నగారు గుర్తుకు వచ్చారు

నా మనస్సు మథనపడింది

ఎలాగయినా సరే వూరు వెళ్ళి తలిదండ్రులతో రాజీపడి తీరాలని నిర్ణయించుకున్నాను వెంటనే శలవు చీటీ రాసి, ఎక్కౌంటెంటు యింటికి పట్టుకెళ్ళి యిచ్చి, రైలు ఎక్కాను

ఇంటికి చేరేసరికి మంచంమీద పడుకుని చుట్ట కాల్చుకుంటున్న నాన్నగారు నన్ను చూసి ఆశ్చర్యపోయారు కోపంలో ఆయన కళ్ళు ఎర్రబడ్డాయి నేను ఎంత ప్రాధేయపడినా వినలేదు. అసలు నన్ను నోరు మెదపనివ్వలేదు

"సంవత్సరంన్నరయ్యాక మేము బ్రతికి ఉన్నామో, చచ్చిపోయామో నీకు కావాల్సి వచ్చిందా!

పైగా తాతల్ని అన్నవాడిలా వచ్చావా ? [illegible]
మా ఆస్తిమీదే గాని, మామీద ఆపేక్ష ఉందా! ఉందనగలవా ? నీకోసం సంవత్సరం కన్నీరు మున్నీరుగా ఏడ్చి, తిండి మాని, ఉపవాసాలు చేసి చేసి చచ్చిపోయింది మీ అమ్మ. ఇక నేనంటావా . . ఇవాళో రేపో . .

నా నెత్తిమీద కొండ విరిగిపడినట్టయింది.

నా బ్రతుకు ఎంత చెడ్డదో!

తల్లిని పోగొట్టుకున్నాను.

నాన్నగారు తిట్టిన ప్రతి తిట్టూ నాకు ఒక ప్రాయశ్చిత్తం అనిపించింది. నాన్నగారు కన్నీరు తుడుచుకున్నాడు. ఆయన కంటతడి నేనెప్పుడూ చూడలేదు.

"వెన్నా . వెళ్ళిపో. నీతో నాకు ఎప్పుడూ సంబంధంలేదు. మళ్ళీ నీ ముఖం చూపకు వెళ్ళు" అన్నారు. ఆ రోజంతా వీధి అరుగుమీద కూర్చున్నాను. కరణంగారు వచ్చి "అబ్బాయ్! నువ్వు క్షమించరాని తప్పు చేశావు. మీ తల్లిదండ్రుల మనస్సు గాయపరిచావు. మీ అమ్మగారి మరణానికి నువ్వే కారణం. మీ నాన్నగారి పద్ధతి నీకు తెలియనిది కాదు. ఆయన మనస్సు మార్చడం అనేది చేయలేని పని" అని నచ్చచెప్పారు. నన్ను వెళ్ళిపొమ్మని ఆయన చెప్పిందాని తాత్పర్యం.

తిన్నగా మళ్ళీ మధుర చేరాను. తాళం తీసి, మామూలుకి ప్రవేశించి మంచంమీద వాలిపోయాను. కాస్సేపటికి శేషగిరి వచ్చాడు. వస్తూనే "చెప్పా పెయ్యక ఎక్కడికండీ మీరు హఠాత్తుగా వెళ్ళిపోయ్యారు ? మొన్న నేను యిల్లు మారాను. ఆ సాయంత్రం వచ్చాను మీ రూముకి" అన్నాడు. ఆహా అన్నాను నేను పొడిగా. అతను బలవంతంగా నన్ను తన యింటికి తీసుకు వెళ్ళాడు. వాళ్ళమ్మగారు నన్ను చూస్తూనే "అదేవిటోయ్! యీమధ్యన రావడం మానేశావ్" అంది. నేను నవ్వి వూరుకున్నాను. ఇల్లంతా శేషగిరి చూపించాడు. బాగానే ఉంది ఇల్లంతా చూశాక యిద్దరం బయట వరండాలో కూర్చున్నాం. శేషగిరి "ఉండు ఇప్పుడే వస్తా" అని లోపలకు వెళ్ళాడు. నేను గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నాను. ఇంతలో పక్క వాటా తలుపు తెరుచుకుంది. తలెత్తి అటు చూసి ఉలిక్కిపడ్డాను.

సాఫల్యం

మీనాక్షి దేవాలయంలో చూసినమ్మాయి.

నన్ను చూసి ఆమె కూడా ఉలిక్కిపడ్డట్టయింది. గమ్మున లోపలకు వెళ్ళి, తలుపు వేసుకుంది. ఓ రెండు నిముషా లయ్యాక మళ్ళీ తలుపు తెరుచుకుంది. తల వంచుకుని ఆమె వీధి గుమ్మంవైపు వెళ్ళి నిలబడింది. ఇంతలో శేషగిరి రెండు గ్లాసుల కాఫీతో వచ్చాడు.

ఆ రాత్రి నాకు పిచ్చిపట్టినట్టయింది. ఎందుకీ ఏకాకి బ్రతుకు ? అనిపించింది. ఆత్మహత్య చేసుకుందా మనిపించింది. కానీ అంత అదృష్టం నాకు లేదు. నా అన్నవాళ్ళెవరూ లేరు. అందరికీ తల్లీ తండ్రీ, అన్నా తమ్ముళ్ళూ, అక్కా చెల్లెళ్ళూ, బంధువులూ ఉంటారు. నాకు ఎవ్వరూ లేరు. ఇంత విశాల ప్రపంచంలో 'నా' అన్నదానికి నేను నోచుకోలేదు. రాత్రంతా బాధ పడ్డాను. ఏడ్చాను.

తెల్లవారింది.

హోటలుకుపోయి కాస్త ఎంగిలిపడి, ఆఫీసుకు చేరాను. ఎకౌంటెంటు నన్ను చూస్తూనే మండి పడ్డాడు. "ఇన్నాళ్ళయితే ఎలా ? నీ కంతగా ఉద్యోగం చేయడానికి తీరుబడి లేకపోతే ఉద్యోగం మాని వెయ్ అంతేగాని యిలాటివి కుదరవ్" అన్నాడు. ఆయనకు నచ్చచెప్పాను.

ఆ సాయంత్రం మళ్ళీ శేషగిరి యింటికి వెళ్ళ బుద్ధివేసింది. ఆత్మవిమర్శన చేసుకుంటే శేషగిరిని చూడడం కోసం కాదని, ఆ అమ్మాయిని చూడ్డానికని తెలిసింది. - వెళ్ళకూడదనుకున్నా వెళ్ళకుండా ఉండలేకపోయాను.

కొన్నాళ్ళు గడిచాయి.

ఆమెతో కొంత పరిచయం ఏర్పడింది. ఆమె పేరు 'జయ'. ఆమెకు సినిమాలన్నా, నవలలన్నా, కథలన్నా తగని పిచ్చి. ఎప్పుడూ వాటిని గురించే మాట్లాడేది. శేషగిరి వాళ్ళింటికి వెళ్ళినప్పుడల్లా జయకు నవలలు పట్టుకుని వెళ్ళేవాడిని. ఆ నవలలు చదివి, వాటిమీద దీర్ఘ ఉపన్యాసాలు యిచ్చేది. శేషగిరి ఎప్పుడూ వింటూ కూర్చునేవాడే తప్ప, మాట్లాడేవాడు కాదు. "ఆయనకు తలనొప్పి. వాదించడానికి అసలు చదవాలి. చదవాలంటే వోపిక, యిష్టం ఉండాలి" అనేది జయ అతన్ని ఎత్తిపొడుస్తున్నట్టు. శేషగిరి నవ్వి వూరుకునేవాడు.

కాలగమనంలో నాలుగు నెలలు గడిచాయి. ఒక నాటిరాత్రి మళ్ళీ ఆత్మవిమర్శన చేసుకున్నాను కూర్చుని.

జయను ప్రేమించినట్టు తేలింది.

మళ్ళీ యీ ప్రేమలో పడ్డాను.

అదేం పెద్ద తప్పుకాదు. అయినా నా జాతకం అంత మంచిది కాదనే అనుమానం నాకు ఉంది. అది గాక 'నా' అన్నవాళ్ళు లేనివాణ్ణి. నాకు పిల్లనిచ్చే పిచ్చివాళ్ళెవరుంటారు ?

ఆవేశంతో తల గోడకేసి బాదుకున్నాను. ఏ జన్మలో పాపమో నన్ను యీ జన్మలో పీడిస్తోంది. నాకు 'నా' అన్నవాళ్ళు కావాలి. ఎలా ? కొనుక్కుంటే వస్తారా ? లేక ఎవరినైనా ప్రతి వారినీ నా వాళ్ళుగా ఉంటారా! ఎలా ? ఈ ఏకాకితనాన్ని భరించడం ఎలా ? తప్పించుకునే మార్గం ఏమిటి ?

ఆరాత్రంతా నిద్రపోకుండా గడిచింది. తెల్లారి ఆఫీసులో కళ్ళు తిరిగి పడ్డాను. ఎకౌంటెంటు వెంటనే చేపడి, "ఒరే! ఇంత జ్వరంగావుంటే ఆఫీసుకు ఎందుకు వచ్చావురా ?" అన్నాడు. ఇంటికి వెళ్ళమన్నాడు. అతని భ్రమ గాకపోతే నాకు ఇల్లేది ? రూముకే వెళ్ళాను.

పడుకున్నాను. శరీరమంతా సూదులు గుచ్చినట్టయింది. తల పగిలిపోతుందనుకున్నాను. కానీ అంత అదృష్టం చూసి చూసి నన్నెలా వరిస్తుంది. రాత్రికి రెండు వాంతులయ్యాయి. నీరసం పట్టుకుంది. చచ్చిపోవాలని దేముణ్ణి ప్రార్థించినా చస్తానేమో అని భయం వేసింది. అది మానవత్వం కాబోలు. "తండ్రీ, ఈ జ్వరం తగ్గేలా చూడు" అని దేముడికి దండం పెట్టుకున్నాను. దేముడు నవ్వుకుని ఉంటాడు. నాది మొండి ప్రాణం. తెల్లారుతూ కొంచెం నయమయ్యింది. ఎకౌంటెంటు నా రూముకివచ్చి, "ఈ రెండ్రోజులూ విశ్రాంతి తీసుకో. ఆదివారం కలిసివస్తుంది. సోమవారానికి కాస్త తేరుకుంటావు" అన్నాడు. ఆయనలో మంచితనం నా నీరసాన్ని కొంతమటుకు పోగొట్టింది. ఆయన వెళ్ళాక శేషగిరి వచ్చాడు. బలవంతంమీద వాళ్ళింటికి అతనితో వెళ్ళాను. వాళ్ళమ్మగారు కాఫీచేసి ఇచ్చారు. పన్నెండింటికి వాళ్ళింట్లోనే కాస్త ఎంగిలి పడ్డాను.

మళ్ళీ రాయిలా అయ్యాను.

[illegible]



ప్రయత్నిస్తే అంత సన్నిహితంగా రావడం మొదలు పెట్టాను. ఆమెను ప్రేమించితే వివాహం చేసు కోవడం అనేది జరగనిపని. ఏకాకినైన నాకు పిల్లని ఇస్తారు. అపాటిదానికి మళ్ళీ తెలిసి తెలిసి ఆ తెలివి తక్కువ పని చేయడం ఎందుకు!

కానీ మనస్సు చెప్తే వినేదికాదు. అదో వియంత. ఎందుకివ్వరు! మహరాజులా ఇస్తారు. అంది నన్ను ఉత్సాహపరుస్తూ. ఉద్యోగంచేసే మగపిల్లాడు కట్నం లేకుండా పెళ్ళి చేసుకుంటానంటే కాదనే వారు? అని ధైర్యం చెప్పింది. ఒకనాడు నేనూ జయ మాట్లాడుతూ కూర్చున్నాం. శేషగిరి ప్రసక్తి వచ్చింది.

"నిజంగా నాకు ఆయన్ని చూస్తే భక్తి, గౌరవం చాలా మంచి నియమాలున్న మనిషి" అంది జయ. నా మనస్సు ఏదో అసంతృప్తి పడింది.

రాత్రి ఇంటికి వచ్చేక, తర్కించుకున్నాను. జయ నన్ను ప్రేమించిందో లేక శేషగిరిని ప్రేమిం చిందో అనే సమస్య వచ్చింది. జయ అతనితో కన్నా నాతోనే ఎక్కువ మాట్లాడేది. అందుకని నన్నే ప్రేమించి ఉంటుందని నిశ్చయించుకున్నాను.

"ఆశయా బధ్యతే లోకం" అన్నారు. మనిషి ఆశావాది. రేపటికి ఏం జరుగుతుంది, ఏదో జరుగుతుంది అనే ఆశతో జీవిస్తాడు. నాకు మళ్ళీ ఉత్సాహం పుట్టింది. రోజూ సాయంత్రం శేషగిరి ఇంటికి వెళ్ళడం అనేది నిత్యకృత్యం అయ్యింది.

ఇలా కొన్ని నెలలు గడిచి, వేసంగులు వచ్చాయి. జయ బియ్యే ప్యాసయింది. ఆనాడు మా ఇద్దరికీ పార్టీ ఇచ్చింది. నేను ఒక పెన్ను కొని ఆమెకు ఇచ్చాను. నే నిచ్చిన ఆకుపచ్చటి పెన్నుని చూసి చాలా ముచ్చటపడి, "ఈరంగంటే నాకెంత ప్రాణమో! మీకెలా తెలుసు నా కీ రంగంటే ఇష్టమని" అంది. నేను నవ్వేసి పూరుకున్నాను. శేషగిరి ఏమీ ప్రజంటు ఇవ్వలేదు. నే నిచ్చినందుకన్నా, శేషగిరి ఏమీ ఇవ్వనందుకు నాకు భలే ఆనందం కలిగింది. జయ నన్నే ప్రేమించిందని స్థిరపరుచు కున్నాను.

*　　*　　*

ఒకనాటి సాయంత్రం వాళ్ళింటికి వెళ్ళాను జయ కనపడలేదు. శేషగిరి కూడా లేడు. శేషగిరి వాళ్ళమ్మగారు ఉంది. "కూర్చో నాయనా. వస్తాడు అంది." కూర్చున్నాను. జయ వాళ్లిల్లు తాళం వేసిఉంది. ఎక్కడికి వెళ్ళారో అనుకున్నాను. శేషగిరి తల్లి కాఫీ పట్టుకొచ్చి ఇచ్చి, "బాబూ! నువ్వు ఒక సహాయం చెయ్యాలి" అంది.

"ఏమిటండి" అన్నాను నేను.

ఆవిడ కన్నీరు పెట్టుకుంది. నాకు విషయం ఏమిటో అర్థం కాలేదు. "ఏం జరిగింది" అన్నాను.

"ఏం చెప్పమంటావు నాయనా" అంటూ ప్రారంభించింది.

"అతి గారాబం చెయ్యడమే ఒక తప్పనుకుంటాను. వాడి చిన్నతనంలోనే వాళ్ళ నాన్నగారు పోయారు. వాడిని అల్లారు ముద్దుగా పెంచాను. కన్నతల్లి ననన్నా నా మాట మన్నించాలా!" అంది.

"ఏం? ఏమయ్యింది?" అన్నాను.

కోపంతో ఆవిడ కళ్ళు ఎర్రబడ్డాయి.

"ఏముంది! వెధవ! ప్రేమించాడట. సిగ్గు లేకపోతే సరి. ఆ జయను ప్రేమించాడట. దాన్నే పెళ్ళి చేసుకుంటాడట" అంది.

నా బుర్రమీద సుత్తితో కొట్టినట్లయ్యింది. ఆవిడ చెప్పుకు పోతోంది.

"రత్నంలాంటి మేనమామ కూతురుంది నాయనా చిన్నప్పుడే— అది పుట్టినపుడే అనుకున్నాము. ఆయన బ్రతికేఉంటే వీడి వీపు చీరి మరీ కూర్చో పెట్టును. మొన్న వాళ్ళ మామయ్య రాశాడు. ఆ ఉత్తరం చూపించి "ఏరా" అంటే బయట పెట్టాడు, ఆపిల్లని ప్రేమించాడట. సిగ్గులేని గాడిద—తల్లితో చెప్పడానికి నోరెలా వచ్చింది? అక్కడా పిల్లని వీడి పెళ్ళాం పెళ్ళాం అని అనడం వల్ల ఆ పిల్లవూహలు పెంచుకోదయ్యా! దానినోట్లో మట్టి పోస్తాడనమాట వీడు. నేను ఒప్పుకోను అన్నాను. ఒప్పుకోకపోయినా అంతే అన్నాడు." అందావిడ కళ్ళు తుడుచుకుంటూ.

"గట్టిగా చెప్పి చూడకపోయారా" అన్నాను.

"అన్నీ అయ్యాయి నాయనా. నిన్నంతా ఇంట్లో ఆరని అగ్నిహోత్రం. రోజంతా నేను భోజనం కూడా చేయలేదు. అయితేఏం? వాడికేంపోయింది. వాడిపట్టు వాడిది— ఆఖరి ప్రయత్నం నువ్వోసారి చెప్పిచూడు. వింటాడనే నమ్మకం లేదనుకో— అయినాసరే— ఒక్కసారి నాకోసం చెప్పి చూడు" అంది ఆవిడ. "అలాగేనండి" అన్నాను నేను.

రాత్రి ఏడింటికి జయ, శేషగిరి, జయవాళ్ళమ్మ ముగ్గురూ కలిసి వచ్చారు. ఆపూట శేషగిరీ వాళ్ళింట్లోనే భోజనం చేశాను. భోజనాలయ్యాక, "శేషగిరీ! నా రూముకు వస్తావా? చిన్న పనుంది" అన్నాను. "ఓ యస్! నీతో కూడా వో శుభవార్త చెప్పాలి" అన్నాడు. ఇద్దరం రూముకి చేరాము. నేను చెప్పేలోగా అతనే జయ, తను పెళ్ళి చేసుకోబోతున్న విషయం చెప్పి, "మా అమ్మ ఒప్పుకోటంలేదు. నువ్వు కూడా కొంచెం చెప్పిచూడు. ఆవిడ ఒప్పుకోకపోయినా ఫరవాలేదనుకో" అన్నాడు.

నేను నిట్టూర్చాను.

"ఇదేపనికి మీ అమ్మగారు నన్ను బ్రతిమాలారు. శేషగిరీ— నా మాట విను. మన మంచి చెడ్డలు మనకి తెలీవు. అవి పెద్దవాళ్ళకు వదలడం మంచిది. నేను అనుభవంమీద చెప్తున్నాను. నా విషయంలో అలాగే అయ్యింది. మా మేనమామ కూతుర్ని చేసుకోమన్నారు. నేనో పిల్లను ప్రేమించాను. ఆ పిల్లనే చేసుకుంటా నన్నాను. తల్లిదండ్రులతో వేరుపడి వెళ్ళిపోయాను. తీరా ఆ పిల్ల మరొకతన్ని ప్రేమించిందట. నాతో అంత చనువుగా ఉండేది. అది ప్రేమ కాదట. అంతే— అటు నేను తలిదండ్రులకు, ఇటు ఆమె ప్రేమకు, వివాహానికి కూడా దూరమయిపోయాను. మళ్ళీ మా వూరు వెళితే మా నాన్నగారు నా ముఖం చూడ్డానికి నిరాకరించారు. కనుక మనం ఇలాటి విషయాలు పెద్దవాళ్ళకు వదిలేస్తే మంచిది" అన్నాను.

శేషగిరి నవ్వాడు.

"ఒరేయ్! శవాన్ని, ఓ రోగిని, ఒక వృద్ధుణ్ణి చూసేసరికి సిద్ధార్థుడికి జీవితంమీద విరక్తి కలిగిందట. కానీ అవి చూస్తే ప్రతీవాడికి విరక్తి కలుగుతుందంటావా? సిద్ధార్థుడు అవి చూడకపోయినా విరాగి అయ్యేవాడు. మన ప్రవర్తనలు, చేష్టలు మన ముదుట గీతనుబట్టి నడుస్తాయి.

దీనికి మనం ఏమీ చెయ్యలేము, అంతే—"
అన్నాడు
శేషగిరి చెప్పింది నిజమే!!
మరి కాస్సేపు కూర్చుని, శేషగిరి వెళ్ళిపోయాడు
ఇదంతా కేవలం నా శనే నేమో అనిపించింది జీవితంలో ఇంకెన్నడూ ఈ ప్రేమ జోలికి పోకూడదనుకున్నాను నా బ్రతుకు బండబారిపోయింది జీవితం మోడై పోయింది

ముప్ఫయ్యేళ్ళయినా నిండా లేని నా బ్రతుకు ఎందుకిలా అయ్యిందో అని ఏడ్చాను వెర్రి ఆవేశంతో గోడనున్న వెంకటరమణుని పటంతీసి నేలకేసి కొట్టాను పక్కమీదపడి, వెక్కి వెక్కి ఏడ్చాను

"భగవంతుడా! చీమని దోమని పుట్టించినట్టు నన్ను కూడా పుట్టించావా? నాకు సుఖ దుఃఖాలు, భాగ్య భోగాలు, కర్తవ్యాలు, అవి లేవా? సంసార జీవితంరాదా? నాకు నా జీవితం సాఫల్యమయ్యిందని ఆనందించే అదృష్టం లేదా అనిఏడ్చాను

ఇలా యాంత్రిక జీవితం నే నెందుకు గడపాలి? న అన్నవాళ్ళు లేని జీవితం దుర్భరం దుర్భరమేకాదు అనవసరం అటువంటి బ్రతుకు బ్రతికేకన్నా చచ్చిపోడం మేలు అవును అదే మేలు
కానీ చావెలా వస్తుంది?
చస్తేసరి
కాని అదెలా సాధ్యం
చావడానికి ధైర్యం కావాలి ఆమాటకువస్తే చావడానికి ధైర్యంలేని పిరికిసందలే ఈ లోకంలో బ్రతికే వాళ్ళందరూ ధైర్యం ఉన్నవాళ్ళు చావుకి ఎదురు వెళ్ళారు వెళ్తారు నే నో పిరికిసందని చావడానికి నాలో సాహసంలేదు

ఆ రాత్రంతా పక్కమీద దొర్లుతూనే గడిపాను పిచ్చెక్కినా బాగుణ్ణనుకున్నాను కానీ ఎక్కడు అది మరీ అదృష్టవంతులకుగానీ ఎక్కదు అవును- ఈ లోకంలో చచ్చిపోయిన వాళ్ళ తరువాత పిచ్చివాళ్ళే అదృష్టవంతులు
మళ్ళీ నా యాంత్రిక జీవితం ప్రారంభమయ్యింది

*   *   *

జయా శేషగిరుల వివాహం నిర్విఘ్నంగా జరిగిపోయింది శేషగిరి నిజంగా అదృష్టవంతుడేగాక విధిని శాశించినవాడనిపించింది నాకు అలాటి శక్తి కొంతమందికే ఉంటుంది నాకు లేని శక్తి అది వెంకటరమణుని పటం ఒకటి వాళ్ళకి బహుమతి ఇచ్చాను

పెళ్ళికి వాళ్ళ మేనమామ వచ్చాడు వచ్చి, విస్ఫారంగా మాట్లాడి వెళ్ళిపోయాడు అయితేనేం శేషగిరి తను చేయిదల్చుకున్నది చేశాడు పొందదల్చుకున్నది పొందాడు శేషగిరి తల్లి తన అన్నగారి కూతుర్ని నాకు ఇచ్చి పెళ్ళి చేద్దామనుకుంది "మన పిల్లకి అన్ని విధాలా తగినవాడు చక్కగా చదువుకున్నాడు మనవాడి స్నేహితుడు" అంది ఆయన తాచుపాములా లేచాడు "ఛ తల్లీతండ్రి తోడూ నీడా లేని ఏకాకి కిచ్చి పెళ్ళిచేస్తే రేప్పొద్దున్నవాడు ఎవరికీ తెలీకుండా పారిపోతే—అసలతను ఎవరో, వ్యవహారం ఏమిటో కూడా తెలీదు" అన్నాడు అతని మాటలు నాకు శూలాల్లా గుచ్చుకున్నా సత్యదూరాలు కావనిపించింది

సాఫల్యం

మనోవ్యాధితో శేషగిరి తల్లి నాలుగు నెలలు తీసుకుని చనిపోయింది మరో రెండు నెలలయ్యే సరికి జయ తల్లి కూడా చనిపోయింది ఆ రాత్రి నాకు పీడకల వచ్చింది నాన్నగారిని చూడాలనిపించింది ఈపాటికయినా మనస్సు మారదా అనే ఆశ కలిగింది ఒకవారం శలవుపెట్టి విశాఖపట్టణం వెళ్ళాను అవధాన్లుగారు నన్నుచూసి చాలా ఆనందించారు "నీ జీవితం ఇంతలో ఇలా అవుతుందనుకోలేదు మీ నాన్నగారి మనస్సు మార్చడం కోసం శత విధాల ప్రయత్నించాను కానీ లాభం లేకపోయింది మొన్ననే వచ్చి వెళ్ళారు ఒకవారం ఇక్కడున్నారు నిన్ను గురించి అసలు ఒక్క ప్రశ్న కూడా వెయ్యలేదు" అన్నారు నాకు ముఖం పగలకొట్టుకున వద్దామనిపించింది

అవధాన్లుగారు నా వివాహ విషయం ప్రసక్తి తెచ్చారు "పెళ్ళి చేసుకోరాదుటయ్యా నువ్వు నీ మామయ్యకూతుర్ని చేసుకుంటానన్నావుకదా" అన్నారు నేను నిర్లిప్తంగా నవ్వి, "అదొక్కటే తక్కువ. నా జీవితానికి" అన్నాను ఆయన ఆపైన మాట్లాడలేదు ఆరోజు అక్కడఉండి మర్నాడు బయల్దేరి వచ్చేశాను

*   *   *


నాకు శేషగిరి, జయ, బంధువులు, ఆప్తులు అయ్యారు రోజూ వాళ్ళింటికి వెళ్ళేవాడిని వాళ్ళతో కబుర్లు చెప్పేవాడిని కాల గమనంలో కొంత ఉత్సాహం వచ్చింది వాళ్ళిద్దరూ అప్పుడప్పుడు "రాజా! పెళ్ళి చేసుకోకూడదు నువ్వు" అనేవారు కానీ నేను ఆ విషయాన్ని జీవితంలో ఎప్పుడూ ఆలోచించకూడదనుకున్నాను
ఓ సంవత్సరం గడిచింది
జయకి కూతురు పుట్టింది ఆనాడు శేషగిరి నాకు పెద్ద పెటున పార్టీ ఇచ్చాడు "మి మేనగోడలు ఇదిగో పేరూ అవి మీరే పెట్టాలి" అంది జయ ఉయ్యాలలో పాపని చూశాను. అచ్చు జయ పోలికేననిపించింది "పేరు మనం పెట్టేకన్నా వాళ్ళకే వదిలేస్తే మంచి 'పాప' అని మనం పిలిస్తే వాళ్ళు ఎదిగి పెద్దవాళ్ళయ్యాక వాళ్ళ పేరు వాళ్ళే పెట్టుకుంటారు" అన్నాను శేషగిరి కూడా నా మాటని బలపరిచాడు

గుడ్డిలో మెల్ల అన్నట్లు నాకు నా ఉద్యోగంలో కొంత ప్రమోషను వచ్చింది ఎందుకంటే ఆ డబ్బు ఎవరు తినను? ఆఫీసులో అయిదవగంట తోనే లేచి రూముకు వెళ్ళాలి అనే ఆత్రం ఉండేగా కాదు నాకోసం కాచుకునే వాళ్ళెవరు? అందరికీ అయితే తల్లీ తండ్రో, భార్యా, పిల్లలో, [illegible] ఎదురుచూసే వాళ్ళుంటారు [illegible] అందుకే [illegible] ఆఫీసులోనే గడిపే వాణ్ణి దానివల్ల [illegible] చక్కగా [illegible] చేస్తాననే నమ్మకం కుదిరి, [illegible] ఉద్యోగానికి నన్ను మార్చారు శేషగిరి, [illegible] అభినందించారు [illegible] ఎన్నాళ్ళంగానో [illegible]

కాలచక్రం [illegible] కొన్ని నెలలు తిరిగేసరికి శేషగిరిలో మార్పు కనిపించింది [illegible] ఎంత ఆలోచించినా [illegible] తెలియలేదు [illegible] ఆలోచిస్తూ కూర్చునేవాణ్ణి [illegible] ముసాబయి, ఏవేవో [illegible] అన్నీ [illegible] కుని తిరిగేది ఒక్కొక్కప్పుడు [illegible] నాలుగయిదు [illegible] కాదు

[illegible] పెళ్ళికాకముందు [illegible] సాగా [illegible] అందరి [illegible] పోయిందా, పక్క [illegible] [illegible] అన్నాడనుకున్నాను

[illegible] అనే [illegible] "[illegible] మీ [illegible]" అన్నాడు [illegible] తెలేదు నెను (సశేషం)



"నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉంది? నేటి తెలుగు సాంఘిక చిత్రాలలో అంతే తెలుగుతనం ఉంది."

ఇది అభిరుచిగల ప్రేక్షకుల ఆరోపణ!

ఈ లోపానికి కావాలి సవరణ!

మా చిత్రం దానికి వివరణ!



"కష్టాలలో స్త్రీ వాళ్ళని కాపాడకపోతే పదిమందిని పోషించే యూనియన్ లెందుకు? ఆదుకుని సహాయం చేస్తాను." అంటాడు హీరో ప్రకాశం మోహన్.

"సహాయం చేయడమంటే మనకున్నది ఇవ్వడం కాదు. ఎదుటివారికి కావలసినదేమిటో తెలుసుకొని చేసేదే ఉపకారం" అంటుంది అనుభవశాలి అన్నపూర్ణ.

"తీర్చగలిగిన శక్తి వున్నప్పుడు పొందేదే సహాయం. లేనినాడు అది సిగ్గులేని యత్నమే భిక్షమే" అంటాడు అభిమాన నటుడు రామశేషయ్య.

"అవసరాలలో వున్నప్పుడు ఆదుకోకుండా అనవసరపు ప్రచారం కోసం దానాలు చేయడం [illegible]" [illegible]


"తలవ్రాత తప్పించలేని మానవులం. విధిచేతిలోని కీలుబొమ్మలం. అందుకే తలవంచుకొని అనుభవించాలి" అంటుంది తెలుగుతల్లి తులశమ్మ
హైదరాబాద్ మూవీస్
కీలుబొమ్మలు
దర్శకత్వం: సి.యస్. రావు
నిర్మాత: పి. గంగాధరరావు
REVATHI



ఇంటిలోని బోరు

'రంగధామ్'

కృష్ణారావుగారికేమీ తోచటంలేదు, ఈ పరిస్థితులలో ఎలా ప్రవర్తించాలో తనకు తగిన సలహా ఇవ్వడానికైనా భార్యామణి దగ్గరలో లేదు హఠాత్తుగా, చైనాదాడిలా, ఈ క్లిష్ట సమస్య ఎదురైంది తనకైతే వయస్సు ఏభై ఆరుందిగాని ఇంతవరకూ తను ఇలాంటి సందిగ్ధ పరిస్థితిలో పడలేదు ఎవర్నీ ఏమీ అనడానికి వీలులేదు. అటు, మేడ మీద గదిలో అద్దెకుంటున్న రమణరావులో పెద్ద చెప్పుకోదగ్గ లోపాలేంలేవు, అంటే మనిషిలో కాదుగాని అతని ప్రవర్తనలో ఇటు సుశీలా, భారతీ, చేస్తున్న ఫిర్యాదుల్నీ తోసివెయ్యడానికి వీలులేదు వీళ్లూ పాపం చాలా ఇబ్బందులు పడుతున్నారు సుమారు మూడునెలల క్రిందటే భారతి మొదలెట్టింది, రమణారావుకి అద్దెకివ్వడం తాము పొరపాటు చేశామని తను ఏదో విధంగా తన కూతుళ్లిద్దరికీ సర్ది చెప్పుకు వస్తున్నాడు చివరకు అక్కచెల్లెళ్లిద్దరూ ఒక్కసారి గొడవ పెట్టడం ప్రారంభించారు, ఏమైనా సరే వెంటనే రమణరావు తమ గది ఖాళీ చెయ్యాల్సిందేనని కాని రమణరావు ససేమిరా తను ఖాళీ చెయ్యనంటున్నాడు గట్టిగా అతనికి చెప్పడానికి కృష్ణారావుగారు, అతను తిరగబడి మొండిగా కదల్నని దెబ్బలాడుతాడేమోనని భయం.

ఇన్ని సంవత్సరాలనుండి కాలేజీ విద్యార్థులకు తమ మేడ మీద గది అద్దెకిస్తున్నారుగాని, రమణరావు లాంటి విద్యార్థులెవరూ తమకు తటస్థపడలేదు అందరితోనూ చాలా సాఫీగా గడిచిపోయింది కాని రమణరావుతో అన్నీ సమస్యలే!

అప్పుడే ఆఫీసునుంచి తిరిగివచ్చిన భారతి, బాత్‌రూమ్‌లో, కాళ్లు కడుక్కోవాలని ప్రవేశించి అక్కడ ఖాళీగావున్న డ్రమ్మునీ, ప్రక్కన చెంబు లేకపోవడమూ చూసి, వళ్లుమండినదై 'చూశారా నాన్నగారూ, అతని పని నీళ్లన్నీ ఖాళీ చేశేసాడు పైగా మన చెంబు తీసికెళ్లి తనగదిలో పెట్టుకున్నాడు అసలితన్ని ఖాళీ చేయించమని వందసార్లు మీకు చెప్పాను మీరు నామాట అసలు వినరు నేనీబాధ పడలేను ప్రొద్దున్నకు ప్రొద్దున్నా మనం పట్టుకున్ననీళ్లన్నీ ఖాళీ చేసేస్తాడు మనచెంబు వాడుకుంటాడు పేద్ద జమిందార్లమని చెప్పుకుంటాడు, రూపాయి పావలా చెంబు కొనుక్కోడు ఇదంతా మనల్ని అల్లరి పెట్టడం కాకపోతే ఏమిటి చెప్పండి? మీరు వెంటనే అతన్ని గది ఖాళీ చెయ్యమని చెప్పకపోతే లాభంలేదు" అంది తండ్రితో చాలాకోపంగా అసలు భారతికి కోపం ఎక్కువ సన్నగా, ఎర్రగా, అందంగావుండే ఇరవై ఏళ్ల భారతి, 'ఆశాపరేఖ్'లా వుంటుందని కొందరి యువకుల విలువైన అభిప్రాయం ఆమె పి యు సి పాసయి అక్కడే ఒక ఆఫీసులో గుమస్తాగా పని చేస్తోంది

"అలాగేనమ్మా ఇవాళే తప్పకుండా అతనితో చెప్పి, త్వరలోనే ఖాళీ చేయించేస్తాను" అన్నారు కృష్ణారావుగారు ఆయన చాలా అమాయకులు ఎవరిమాటనూ కాదనలేని మనస్తత్వం ఆయనది భార్యగాని కూతుళ్ళుగాని ఆయన ఎడల ఎక్కువ లక్ష్యం చూపించరు ఆయనకు గట్టిగా కోపంవస్తే ఆయన పెద్దగా అరుస్తూ మాట్లాడుతారు అలాంటప్పుడు వాళ్లు ఆయనకన్నా గట్టిగా మాట్లాడుతారు దాంతో ఆయన నోరు కట్టుబడిపోతుంది ప్రస్తుతంలో ఆయన భార్య పుట్టింటికి వెళ్లడం వలనా, ఆయన పుత్రుడు ఉద్యోగరీత్యా పరాయి వూళ్లో ఉండటంవలన ఈ కష్టకార్య నిర్వహణాభారం ఆయనమీద పడింది

బ్రిటిష్ వాళ్లను మనదేశంనుండి వెళ్లిపొమ్మని, అంటే మన దేశం ఖాళీ చెయ్యమని చెప్పడానికి ఎంత ధైర్య సాహసాలు కావలసి వచ్చాయో, అందులో కొంతైనా రమణరావుని తమ రూము కాళీ చెయ్యమని అడగడానికి అవసరమయ్యాయి ఎందుకంటే రమణరావు సామాన్య విద్యార్థి కాదు మొదటి విషయం బాగా శ్రీమంతుల బిడ్డ! (అంటే చిన్నవాడేం కాదులెండి పాతికేళ్ల దరిదాపుల్లో బి ఏ పరిక్షకు కడుతున్నాడు—బిడ్డ తండ్రే కాదగిన వయసుంది) ఇహ కాలేజీ యూనియను సెక్రటరీ అవడంవల్లా, అతని వద్దకు అనవరతమూ వచ్చిపోయే విద్యార్థులతో అతని రూము నిండి ఉండడంవలనా, ఒంటరిగా సాధారణంగా దొరకడు అథవా తెగించి ఏదైనా చెప్తే, ఆ రూముకు తను వచ్చిన తరువాత అల్మారు తలుపులూ, కిటికీ తలుపులూ కొత్తవి వేయించడం, ఒక నెల అద్దె అడ్వాన్సుగా ఇచ్చిందికాక, మళ్ళీ కృష్ణారావుగారు తనవద్ద (భార్యా బిడ్డలకు తెలియకుండా) తీసుకున్న ఇరవై రూపాయల చేబదులూ, వగైరా విషయాలు మాట్లాడుతాడు

అసలు రమణారావు చాలా పట్టుదల మనిషి జీవితంలో బి ఏ పాసయి తీరుతానని పట్టుబట్టాడు అందుకు నాలుగేండ్లనుండీ కృషి చేస్తున్నాడు కాని అతని టెన్నిస్ ఆటలోవున్న ప్రజ్ఞలో పదోవంతైనా చదువులో లేకపోవడంవలన పరీక్ష పాసు కాలేక పోతున్నాడు ఏమయితేనేం, అతను పాసవడంవలన అతనికి వచ్చే కట్నం సంఖ్య పెరుగుతుంది కాబట్టి, తండ్రి కూడా అతనిని నిరుత్సాహపరచలేదు

కాలేజీలో రమణారావుఅంటే లెక్చరర్లకు గిట్టదు ప్రిన్సిపాలుగారు ఇతనిని కాలేజీలోనుండి బయటకు వెళ్లగొట్టట మెలాగా? అని ఆలోచిస్తూనే ఉన్నాడు ఎందుకంటే ఒకసారి, మాటా మాటా వచ్చి, 'ఇక్కడ మీరు ప్రిన్సిపాలుగాని, బయటికి వస్తే మీరూ రమణారావే, నేనూ రమణారావే మీ గొప్పేముంది?" అనడిగాడు— ప్రిన్సిపాలుగారి పేరు కూడా రమణారావే!

డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చు పెడ్తాడుగాబట్టి విద్యార్థులకతని రూము ఒక యాత్రాస్థలమైపోయింది రమణారావుకి ముఖ్య స్నేహితుడు వర్మ అతని వయస్సు పద్దెనిమిది సంవత్సరాలు అతను ఇంగ్లీషులో కవిత్వం చెబుతాడు ఉపన్యాసం చేస్తాడు అతనూ సంపన్నుల ముద్దుబిడ్డే అతను, కాలేజీ బ్యూటీ అయిన మంజూరాణిమీద ఇంగ్లీషులో పద్యాలు రాశాడు అతనిని చూసి రమణరావు పొంగిపోతాడు కాలేజీ తెరిచి ఆరు నెలలయిందో లేదోగాని ఇప్పటికి, మూడు సార్లు స్ట్రైకు చేశారు విద్యార్థులు, రమణరావు అధ్వర్యంలో, వర్మ సారధ్యంలో. అసలు గట్టిగా మాట్లాడితే తను కృష్ణారావుగారింట్లో ఉండడం వలన కృష్ణారావుగారికే గౌరవమంటాడు రమణరావు 'ఆ గౌరవం మాకొద్దుబాబోయ్, నువ్వు దయ చెయ్యి!' అని చెప్పడం, కృష్ణారావుగారికి చేతకాదు కారణమేమంటే ఆయన భార్య కాపురానికి వచ్చింది మొదలు, ఆయన మాటలో 'ధాటీ' అనేది లేకుండా పోయింది చాలాకాలం క్రిందట ఆయన యవ్వనంలో అడుగిడిన తొలి రోజుల్లో ఆయనలో కొంత దూకుడూ, పంతం, డబాయింపూ వగైరావి ఉండేవిట అవన్నీ పెళ్లయిన కొద్ది రోజుల్లోనే హుష్ కాకి అయిపోయి, 'మీకేం తెలియదు, మీరూరుకోండి, అసలు నేనన్నమాట కాదనడానికి మీరెవరు?" అంటూ రెచ్చిపోయే భార్యామణి ముందర, 'సరేలేవే, నీ ఇష్టం వచ్చినట్లేకానీ' అని బ్రతిమాలుకోవడంగానే ఆయన జీవితమంతా గడుస్తోంది అలాటి కృష్ణారావుగారిని, రమణరావులాంటి కాలేజీ విద్యార్థిని, రూము ఖాళీ చెయ్యమని చెప్పే గొప్ప క్లిష్ట కార్య నిర్వహణకి నియోగించడం ఎంత దారుణం!

దెయ్యమూ, దారుణ సముద్రమూ మధ్య చిక్కుకున్న మానవుడిలా, అటు రమణరావూ, ఇటు సుశీలా భారతులూ కృష్ణారావుగారికి భయంకర శక్తుల్లా దాపురించారు మొదట్లో కొన్ని నెలలు ఎంతో మర్యాదగా ప్రవర్తించిన రమణరావు, ఈమధ్యనే కొద్దిగా వీళ్లను తిప్పలు పెట్టడం ప్రారంభించాడు అది కూడా చాలా చిన్న విషయాలలో మాత్రమే అతను మేడమీద రూములో ఉంటున్నాడు మేడమెట్లవద్దనే బాత్‌రూముంది. అది వాడుకునే హక్కు లతనికి మొదటినుంచీ ఇచ్చారు పెరట్లోవున్న బాత్‌రూమ్ తాము వాడుకుంటామనే ఉద్దేశంతో కృష్ణారావుగారు కాని కారణాంతరాలవల్ల పెరటివైపు వాటా మరొకరికి అద్దెకివ్వటంవలన, తాము కూడా వీధివైపు, మేడమెట్లవద్ద బాత్‌రూము వాడుకోవలసివచ్చింది. అందువల్ల ఇరుపక్షాలవారికీ కొన్ని ఇబ్బందులు ప్రారంభమయ్యాయి

టౌనులోవున్న కొళాయిలు, ఏ కాస్సేపో నీళ్ళిచ్చి, తరువాత గప్‌చుప్‌గా వూరుకుంటాయి కాబట్టి, ఆ కాస్సేపూ శ్రద్ధ వహించి డ్రమ్మునిండా పట్టుకున్న నీళ్లని, అద్దెకున్న వ్యక్తి అరగంటసేపు స్నానంచేసి ఖాళీ చేసేస్తే ఇంటివాళ్లకు వళ్లు మండడం సహజమే రమణరావు అలా చేస్తాడనే సుశీలా, భారతులకు కోపం అంతేకాక రమణరావు రూము అనవరతమూ విద్యార్థులతోనూ, వాళ్లు కాల్చే సిగరెట్లు పొగతోనూ నిండిఉండి, వాళ్ల అల్లర్లకు అంతం లేకపోవడమూ, మొదలైన కారణాలున్నాయి పైగా వీళ్ళు తనని ఖాళీ చెయ్యమనే ఉద్దేశంతో ఉన్నారని తెలిసిన దగ్గర్నుంచి రమణరావు పంతంగా వాళ్లకు వళ్లుమండేట్లు ప్రవర్తించసాగాడు

ఎలాగయితేనేం కృష్ణారావుగారు చివరికి తెగించి రమణరావుతో రూము ఖాళీ చెయ్యమని చెప్పారు. సూయజుకాలువ జాతీయం చేసినప్పుడు ఈడెన్‌కి, నాజర్‌మీద ఎంత కోపం వచ్చిందో, రూము ఖాళీ చెయ్యమంటే కృష్ణారావుగారిమీద రమణరావుకి అంతకోపం వచ్చింది దానికి జవాబుగా 'నాకు మరొక రూము దొరికినప్పుడు ఖాళీ చేస్తాను లెండి!' అన్నాడు నిర్లక్ష్యంగా, కోపంగా ఆ క్షణం నుండి వీళ్లని ఏడిపించాలని మరీ పంతంపట్టాడు రమణరావు ప్రొద్దున్న ఆరున్నరకల్లా బాత్‌రూమ్‌లో

వీళ్ళు ఖాళీ చేసేసేవాడు. పైగా మేడమీద, ఇంకా తలి వరండాలో నుల్చుంటే, సుశీలా, భారతులు ఇంట్లో ఎక్కడున్నా కన్పిస్తారు పూర్వం అసలటు వచ్చేవాడేకాదు ఇప్పుడు ఇతని స్నేహితు లరడజను మంది అక్కడే ఇరవై నాలుగు గంటలూ మకాం వెయ్య నారంభించారు మరో విశేషమేమంటే రమణరావుకి ఈమధ్య ఇద్దరు అతిథులు (అక్టోబరు పరీక్షకు వచ్చిన వాళ్ళు) కూడాను వాళ్ళ వీళ్ళు తెగవాడతారు రాత్రి రెండింటిదాకా లైట్లు వేసి చదువుతారు ఆ లైట్లూ, ఆ గొడవతో సుశీలా, భారతులకు మతి పోయినంత పనైంది ఆ అతిథుల్ని ఏమైనాఅంటే, రమణరావు ఇంటి వాళ్ళమీద విరుచుకు పడ్డాడు

ఒకనాడైతే భారతి ప్రొద్దున్న బాత్‌రూమ్‌లో ఖాళీ డబ్బుని చూసి,కండ్లవెంట నీళ్ళు కార్చేసింది ఆ క్షణంలో అతనిని రూము ఖాళీ చేయించమని తండ్రితో చెప్పింది అంతేకాక అతను రూము ఖాళీ చేసేదాకా ఇంట్లో వంట చెయ్యననీ, తను భోజనం చెయ్యననీ పంతం పట్టింది కృష్ణారావు గారు గాభరాగా వెళ్ళి, మళ్ళీ రమణరావుని అడిగాడు రూము ఖాళీ చెయ్యమని తను రూము ఖాళీ చెయ్యడానికి మరొక రెణ్నెల్లయినా టైమ్ కావాలని నిర్లక్ష్యంగా జవాబు చెప్పాడు పైగా, మాటి మాటికి తన వద్దకువచ్చి ఇలా చెప్పడం బాగులేదనీ, మళ్ళీ ఆయన ఆ విషయం చెప్పడానికి వస్తే మర్యాద దక్కదనీ గట్టిగా చెప్పాడు దానికి ఆయనకు కోపం వచ్చింది గట్టిగా మాట్లాడసాగారు అతనంతకన్నా గట్టిగా మాట్లాడాడు పెద్ద గొడవయింది ఒకవైపు రమణరావూ అతని స్నేహితులూ, మరొకవైపు క్రిష్ణారావుగారూ గట్టిగా కేక లేసుకొని వాదించుకోవడం ఆ వీధిలో వాళ్ళంతా చూశారు అరచి, అరచి, చివరకు చేసేదేమీలేక కృష్ణారావుగారు ఇంట్లోకి వెళ్ళిపోయారు రమణరావూ, అతని స్నేహితులూ, అసలు ఆ రూము ఖాళీ చెయ్యనే వద్దనుకున్నారు

ఇంటిలోని బోరు

భారతి ఆరోజు భోంచెయ్యలేదుగాని వంటచేసింది ఆ వీధిలోవున్న వాళ్ళందరకూ చక్కటి చర్చనీయాంశం దొరికింది! కొందరు రమణరావుకి రూము ఖాళీ చెయ్యద్దని సలహా ఇచ్చారు. మరి కొందరు కృష్ణారావుగారితో, అతనిమీద పోలీసు రిపోర్టిమ్మన్నారు కాని దానివలన అంత లాభం ఉండదేమోనని కూడా అన్నారు

వీళ్ళిద్దరిలో ఎవరి దగ్గర వాళ్ళ మాటలు వలికారు వీధిలోని వాళ్ళంతా వాళ్ళ కోరిక ఒక్కటే ఈ మంట ఇంతతో చల్లారి పోకూడదు చల్లారితే వాళ్ళకానందం ఏదీ?

కృష్ణారావుగారు, రమణరావు నిర్లక్ష్యానికీ, పొగరుబోతు తనానికి తనలో మండిపడ్డారు తనే గనక, తల్చుకుంటే ఏమైనా చెయ్యగలననుకున్నారు- ఒంటరిగా కూర్చుని, తనలో! అసలు దగ్గరికివెళ్ళి ఈ దవడా, ఆ దవడా వాయగొట్టే ఏడ్చుకుంటూ పోడూ! అంతదాకా ఎందుకూ తనని రూము బయటికి వెళ్ళమని రమణరావు అన్నప్పుడు, 'ఫో! ఇది నా ఇల్లు', అని మెడబట్టి రూము బయటికి గెంటి, అక్కడనుంచి, మెట్ల దగ్గర అతను నిల్చున్నప్పుడు మెట్లమీదనుండి క్రిందికి తోసేస్తే అతను మెట్లమీదనుండి దొర్లుకుంటూ ప్రాణం వదిలెయ్యడూ? అయినా, అసలంత పనెందుకు? అని వూరుకోవడంగానీ, అతన్ని తను చావగొట్టడం చాలా సులభం! వచ్చిన చిక్కల్లా మనది గాంధీ దేశం అయిపోయి, అహింసంటే పెద్దవాళ్ళకి (కృష్ణారావుగారిలాంటి వాళ్ళకు) బ్రహ్మాండమైన గురి ఏర్పడ్డంవలన ఇలాంటి పని చెయ్య బుద్ధి వెయ్యదు కాని అంతమాత్రాన కృష్ణారావుగారిలాంటి వాళ్ళను రమణరావులాంటివాళ్ళు నిరసనగా చూడడం ఎంతమాత్రం తగదు కాలం మారిపోయి పెద్దవాళ్ళంటే భయ భక్తులు బొత్తిగా నశించినప్పుడు, ఈ కుర్రాళ్ళతో తగువు తెచ్చుకోవడంకంటే వూరుకోవడం ఉత్తమం అనే నిర్ణయానికి వచ్చారు కృష్ణారావుగారు


రమణరావుని ఖాళీ చేయించడం, తమ తండ్రికి అలవికాని పని అని సుశీలా భారతులు గ్రహించారు వాళ్ళకి దిగులూ, నీరసం, విచారం అన్నీ ఒక్కసారిగా పట్టుకున్నాయి. ఈ పీడ వదిలిస్తే ఒకటి—ఒకటేమిటి అయిదు—కొబ్బరికాయలు కొట్టుకుంటామని ఆ ఏడుకొండలవాడికి మొక్కుకున్నారు

దేముడు దయతల్చి పంపించినట్లు, కృష్ణారావుగారి చెల్లెలు కొడుకు, సుబ్బారావు (బావ!) కలకత్తానుంచి వైజాగ్‌వెళ్తూ, ఒకపూట వీళ్ళింట్లో ఉండిపోదామని వచ్చాడు అతను వైజాగ్‌లో ఇంజినీరింగు చదువుతున్నాడు భారతి అంటే అతనికి చాలా ఇది! (ప్రేమన్నమాట) అతను హడావుడిగా రైలు దిగివచ్చిన కొద్దిసేపట్లోనే, రమణరావు గొడవంతా తెలిసిపోయింది ఆ పూటే వెళ్ళిపోదామనుకున్నవాడు, వీళ్ళను, అంటే ముఖ్యంగా భారతిని, ఈ స్థితిలో వదిలి వెళ్ళడానికి మనసురాక రమణరావుతో చెప్పి ఖాళీ చేయించేసి మరీ వెళ్ళిపోతానని ఆగిపోయాడు మరదళ్ళు చాలా సంతోషించారు

ఇంజనీర్లు 'డాములు కట్టటం, ఫ్యాక్టరీలు కట్టించి మెషీన్లు నడపటంలాంటి పనులు సులభంగా చెయ్యగలరుకాని, రమణరావులాంటి యువకుల్ని రూము ఖాళీ చేయించాలంటే, చాలి కష్టపడాలి ఆ విషయం రమణరావుతో మాట్లాడిన కొద్ది సేపటిలోనే తెలుసుకున్నాడు సుబ్బారావు అసలు రమణరావుకి సుబ్బారావుని చూడగానే కోపం వచ్చింది ఇతను రూము విషయం ఎత్తగానే లసలు ఈ రూము నేను ఖాళీ చెయ్యనే చెయ్యను' అని గట్టిగా చెప్పాడు రమణరావు

బలా బలాలు పరీక్షిస్తే, రమణరావులాంటి టెన్నిస్ ఛాంపియన్‌తో తను కుస్తీపట్టి కూడా నెగ్గలేనని గ్రహించాడు సుబ్బారావు అందువల్ల ఇతర ఉపాయాలని అన్వేషించవలసి వచ్చింది. ఆ రాత్రంతా సుబ్బారావు హృదయం, కుత కుత ఉడికిపోయింది ఛ! ఎంత 'ఇన్సల్టు!' భారతి ముందు తను ఎలా తలెత్తుకు తిరగగలడు! రమణరావుని రూము ఖాళీ చేయిస్తానని ఆమెకు వాగ్దానం ఇచ్చినవాడు అది సాధించుకోకుండా ఎలా వెళ్ళగలడు? కాని అది సాధించే సాధన మేమీకన్పించటంలేదు అలా రాత్రంతా ఆలోచించగా, ఆలోచించగా అతనికి విషయ మొకటి హఠాత్తుగా జ్ఞాపక మొచ్చింది అదేమిటంటే, రమణరావు రూములో ఒక ఫోటో ఉంది అది శ్రీ సత్యసాయి బాబా గారిది అంటే రమణరావు సత్యసాయిబాబా గారి భక్తుడన్నమాట! అప్పుడు సుబ్బారావుకి మధ్యాహ్నం కృష్ణారావుగారు చెప్పిన మాటలు జ్ఞాపక మొచ్చాయి కొన్ని నెలల్రితం రమణరావు శ్రీ సత్యసాయిబాబాగారి జన్మ దినోత్సవం రెండు రోజులు గొప్పగా జరిపాడట అంటే రమణరావు నిశ్చయంగా బాబాగారి భక్తుడన్నమాట

ప్రక్కింట్లో సూర్యారావుగారని ఒక స్కూలు మాష్టరుగారు కాపురం ఉంటున్నారు ఆయన తల్లి రాధమ్మగారు బాబాగారి భక్తురాలు రమణ



"వశీకరణశక్తి ఉంగరం బ్రహ్మాండంగా పనిచేస్తుందన్నావుగా మరి మా ఆవిడ మీద పని చేయలేదేం ?"

బావుక్కు నాళ్ళకి బాగా పరిచయం ఉంది. వాళ్ళతో వం(పదించి రమణరావుచేత ఖాళీ చెయ్యించాలని నిర్ణయించుకున్నాడు సుబ్బారావు. ఆ విషయం కృష్ణారావుగారివద్ద కదిపితే ఆయన "అన్నే! ఈ కాలపు కుర్రాళ్లకు బొత్తిగా భయ భక్తులు లేవుగా. పెద్దలంటే గౌరవంలేదు దేవుడంటే భక్తిలేదు. లేకపోతే నన్నన్ని మాటలంటాడా? బాబాగారి పూజలని హడావుడి చేసాడుగాని ఇతనేం భక్తుడు?" అని కొట్టి పారేశారు.

అయినా సుబ్బారావు వూరుకుందామనుకోలేదు. ఏదోవిధంగా రమణరావుని బయటికి పంపాలనుకున్నాడు. మెల్లిగా సూర్యారావుగారింటికి వెళ్ళి, పూర్వ పరిచయం ఉండడంవలన వాళ్ళింట్లో అందర్నీ పలకరించాడు. రాధమ్మగారికి ఏభై అయిదేళ్ళుంటాయి. పచ్చని శరీరచ్ఛాయా, గుండ్రని మొహం, చిరునవ్వుతో మంచితనం ఉట్టిపడే వ్యక్తి ఆమె. సుబ్బారావుని ఆప్యాయంగా పలకరించింది. కొద్దిసేపు ఇవీ ఇవీ మాట్లాడాక రమణరావు గొడవంతా ఆమెతో చెప్పాడు. "అవునవును మేమూ కొంత విన్నాం" అన్నా రావిడ.

"రెండు రోజులనుండి మా మరదళ్ళు ఫోం చెయ్యటం లేదండి. అతను ఎరుమ కౌడిలాగ ప్రవర్తిస్తున్నాడు."

"రమణరావు తిక్కమనిషే. అయినా పాపం ఈ ఆడపిల్లలెందుకు వస్తుంటారు. అతనలాటి వాడు కాదో" అందామె.

"కాదనుకోండి. అయినా అతను పెట్టున్న తిప్పలు నాలు" అని సుబ్బారావు, రమణరావు, అతని స్నేహితులూ చేస్కున్న గోలంతా చెప్పాడు. సూర్యారావూ, రాధమ్మగారూ చాలా సానుభూతి చూపించారు.

తరువాత సుబ్బారావు, పార్కులోకి వెళ్ళి కాసేపు పచార్లు చేసాడు. నేటి కాలపు యువకుల మొండితనం గురించి తెగ విచారించాడు. తమ యువకుడౌ అయినప్పటికీ, తనలోవున్న అణకువ, విధేయత ఎంతో ప్రశంసనీయమని అంతా మెచ్చుకుంటున్నారు. తను ఏనాడైనా ఏ విషయానికైనా పెద్దవాళ్ళ కెదురు చెప్పలేదే. ఇంతకీ తనలోని మంచితనాన్ని అన్ని విధాలా మెచ్చుకుంటున్న భారతి తను గనక రమణరావుని రూము ఖాళీ చేయించలేకపోతే, చాతకాని వాణ్ణనుకుంటుందేమో నన్న భయం కూడా సుబ్బారావుకి ఎక్కువయింది.

మెల్లిగా అడుగు లేసుకుంటూ ఇంటికి దిగులుగా వచ్చిన సుబ్బారావుకి, భారతి ఎదురుగావచ్చి, "ఎక్కడికి వెళ్ళావ్ బావా? ఎంత సేపటికీ కాఫీకి వచ్చావుకావు" అని ఆప్యాయంగా పలకరించేసరికి హృదయం తేలికైపోయింది.

"అబ్బే అలా పార్కులో కెళ్ళాను. ఈ విషయమే ఆలోచిస్తున్నాను ఈ రమణరావుని ..." అని మెల్లిగా అంటూంటే, సుశీలా, భారతులిద్దరూ ఒక్కసారి, "ఆ విషయం ఇంక ఆలోచించద్దు బావా. అతన్ని ఉంచే ఉండనీ, అందువల్ల మన కేమీ నష్టంలేదు" అన్నారు. సుబ్బారావు ఆశ్చర్యపోయి, తన చెవుల్ని తనే నమ్మలేకపోయాడు. వీళ్ళేనా ఈమాట అంటూంది! ఏమిటీ విపరీతం?

"ఏమిటి మీరనేది? రమణరావు ఖాళీ చెయ్యక పోయినా ఫరవాలేదా? మరి ఇంతవరకూ ..."

"ఆఁ పోనిద్దూ. ఎవరి గొడవ వాళ్ళది. అతని అలవాట్లు తనివి. లేది సరేగాని మేమిద్దరం మా స్నేహితురాలింటికి పేరంటం వెళ్తోన్నాం, కొంచెం సేపు ఉండు, నాన్నగారు కూడా బజారునుంచి వస్తారు" అని సుశీలా, భారతు లిద్దరూ సరదాగ బయిటికి వెళ్ళారు.

సుబ్బారావుకి మతిపోయినట్లైంది. ఎంత ఆలోచించినా కథ అలా అడ్డం తిరగడానికి కారణ మేమిటో బోధపడలేదు. 'క్షణ క్షణముల్ జవరాండ్ర చిత్తముల్' అని వ్రాసిన కవి వాక్యం అమోఘమూ, అనుభవ పూరితమూ అనుకున్నాడు. అయినా వాతావరణం ఇలా మారిపోవడానికి తగిన కారణం ఉండి ఉంటుందని కూడా అనుకున్నాడు.

మరికొద్ది సేపటిలోనే ఆ కారణం సుబ్బారావుకి బోధపడింది. బజారునుంచి వచ్చిన కృష్ణారావు గారితోపాటు మరొక వ్యక్తి కూడా వచ్చాడు. ఆయనకు అరవైయ్యేళ్లుంటాయి. గ్లాస్కో పంచెమీద, సిల్కుచొక్కాపైన నల్ల ఉలెన్‌కోటు వేసుకున్న తెల్లని సన్నని వ్యక్తి, చేతిలో నాజూకైన చేతికర్ర ఉంది. ఆయన వస్తూనే సుబ్బారావుని వంద ప్రశ్నలు వేశాడు. ఆయన వాగ్ధోరణీ అమోఘం. కృష్ణారావుగారిని 'బావగారూ' అని పిలుస్తూండడంవలన, తనకు తెలియకపోయినా దగ్గర చుట్టం అయిఉంటాడని సుబ్బారావు ఆయనతో బాగానే మాట్లాడాడు.

"ఏం చదువుతున్నావు నాయనా?"

ఒకడు: మీ గేదె ఎందుకు ఆయన్ని చూసి పరిగెడుతుంది?

రెండవ వాడు: ఆయన పశువుల డాక్టరు?

రవిజవ (విశాఖ)

"ఇంజనీరింగు"

"ఇతనేం ఇంజనీరుగాని బావగారూ, మా రెండో అమ్మాయి కొడుకు శశి, ఎంత గొప్ప ఇంజనీరవుతాడో చెప్పలేం. ఇంట్లోవున్న వస్తువులన్నీ పాడు చేసేస్తాడు. ఏమన్నా అంటే 'మరామ్మత్తు' చేస్తున్నానంటాడు. వాడివయస్సు ఆరేళ్ళు కాని ఇంట్లో రేడియో, పలక్కపోయినా, ఫాన్ తిరక్కపోయినా, ఒక స్క్రూడ్రైవరు పుచ్చుకు బయల్దేరుతాడు. వాడి మొహంలో హెన్రీఫోర్డు పోలికలున్నాయి. అటు గొప్ప ఇంజనీరూ, ఇటు ధనికుడూ కాగలడని నా నమ్మకం. అసలు మా మనవలంతా ఇంజినీర్లే. మా అమ్మాయిలు ఎటువంటి తెలివిగల వాళ్ళు! మా పెద్దమ్మాయి తెలివి తేటలు బ్రహ్మాండం. పెళ్లయి పదేళ్ళయినా, ఇంకా మా అల్లుడికి ఇంట్లో ఏ వస్తువు ఎక్కడుందో తెలియదు. అలా సర్దేస్తుంది. ఇంటిని మా పెద్దమ్మాయి ఏదేనా వస్తువు కావాలంటే 'మాజిక్కు' చేసినట్లు తీస్తుంది ఏ కుర్చీక్రిందనుండో. ఇదీ ఇంజినీరింగంటే. అసలు మా పెద్దమ్మాయి మొహంలో గ్రెటాగార్బో కళ ఉంది ..."

సుబ్బారావు చెవులు గింగురెత్తాయి. ఎంత సేపువిన్నా ఆయన మనవలూ, కూతుళ్ళూ, అల్లుళ్ళూ వీళ్లగురించి గొప్పలు దంచేస్తూ బోరు కొట్టేస్తున్నాడు. కృష్ణారావుగారివేపు చూశాడు, ఆయన లోలోపల భరించరాని బాధ ననుభవిస్తున్నట్లు మొహంపెట్టారు. కాని ఏం లాభం? ఈ చుట్టం వదిలేట్టు లేడు. మూలనున్న పెట్టే బెడ్డింగూ చూడగానే, కొద్ది రోజులు తిష్ఠ వెయ్యడానికి వచ్చినట్లు తెలుస్తోంది. ప్రసంగాన్ని మార్చాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా, ఆయన మళ్ళీ మళ్ళీ తన కూతుళ్ళూ మనవలవద్దకే ప్రసంగ ధోరణి తిప్పుతున్నాడు. వాళ్లల్లో ఇంజనీర్లూ, డాక్టర్లూ కాదగిన లక్షణాలున్నాయి. రూజ్వెల్ట్లూ, చర్చిల్లూ, గేరీకూపరూ మొదలైన వాళ్ల పోలికలు వాళ్లలో ఉన్నాయి. ఒక గంట వాళ్ళ వర్ణన అయ్యాక ఆయన "మా నెహ్రూని మీ రెరగరుగాని, మీ భారతికీ వాడికీ తడూ జోడూ సరిపోతుంది."

షాక్ తిన్నట్లు అయ్యాడు సుబ్బారావు. ఎవరీ నెహ్రూ!

"వాడికి వంట్లో బాగుండక బి యస్ సీ పోయిందిగాని, అసలు నెహ్రూగారిపేరు పెట్టినందుకు ఆయన తెలివి తేటలన్నీ వాడికి వచ్చాయి. నేను వాడి పేరు పెట్టినప్పుడు, ఎందుకైనా మంచిదని ఇద్దరు నాయకుల పేర్లు జోడించి 'జయప్రకాష్‌నెహ్రూ' అని పేరు పెట్టాను. బయట వాళ్ళు నెహ్రూ అని పిలుస్తారు. ఇంట్లోవాళ్లు జయప్రకాష్ అంటారు. అన్నట్లు, బావగారూ, ఆ మేడమీద రూములో కుర్రాణ్ణి ఖాళీ చెయ్యమని చెప్పారా. రేపే మావాడు వస్తున్నాడు. ఈ రెండు నెలలూ, నేనూ మా అబ్బాయీ, మీ కిబ్బంది లేకుండా ఆ రూములో ఉంటాము ..."

శ్రీరామచంద్రా! ఇదా ఈయన రాక కర్థం— అనుకున్నాడు సుబ్బారావు. ఆ ... ఇపుడయితే వేగ 'హుం' అక్కరలేదు! అందుకన్నమాట, భారతి అలా మాట్లాడింది! ఈ 'నరుడు ... గొప్ప ...రుడైనా' బంధువుకన్న, ఆ రమణరావే నయమనుకుంది.

దీక్షితులుగారి మాటకు (ఆయనపేరు) కృష్ణారావుగారు, "ఎంత చెప్పినా అతను ఖాళీ చెయ్యటం లేదు. చేస్తే మీ కివ్వడానికి నాకేం అభ్యంతరం లేదుగాని ..." అన్నారు మెల్లిగా. ఆయనా సుబ్బారావూ కూడా మనస్సుల్లో 'రమణరావు ఇప్పట్లో ఖాళీ చెయ్యకుండా ఉండుగాక!' అని కోరుకుంటున్నాడు. ఎందుకంటే రమణరావు ఖాళీ చేస్తే ఆ రూము సెప్టెంబరు వరకూ వస్తున్న దీక్షితులుగారి అబ్బాయికి, బంధుత్వ మొహమాటం వల్ల ఇచ్చి తీరాలి. దానివల్ల అద్దె నష్టం మాట అటుంచి, దీక్షితులుగారి బోరు నెవరు భరించగలరు? ఇంటిలోని 'బోరు' కన్నా, మేడమీదనోనే నయం ... దీక్షితులుగారు కోతలు కొయ్యసాగారు—తను ... నిముషంలో రమణరావుని ఖాళీ చేయిస్తానని.

ఆయన కాదుకదా, ఆయన తలలోని జేజెమ్మ దిగివచ్చినా రమణరావుని ఖాళీ చేయించలేరనే ధైర్యంతో, కృష్ణారావుగారూ ఆయన కూతుళ్ళూ కూడా రూము ఖాళీ అయితే తప్పక దీక్షితులుగారి కిస్తామని అన్నారు. ఆరాత్రి సుబ్బారావు, భారతి సుశీలలతో సరదాగా మాట్లాడి, తను మర్నాడు హాయిగా రైలెక్కేస్తానన్నాడు.


మర్నాడు ప్రొద్దున్న వాళ్ళ నాశ్చర్యపరిచే దృశ్య మొకటి ఎదురైంది. బాత్‌రూములో డ్రమ్ము, నీళ్లతో నిండుగా ఉండడమేగాక, రమణరావు రూము ఖాళీ చేసేస్తున్నాడు. ఇంటిల్లిపాదీ తెల్లబోయారు. ప్రక్కవీధిలోనే

రూము దొరికిందనీ, వెళ్ళిపోతున్నానని అతను చెప్పడానికి వస్తే, వాళ్ళకు పిడుగుపడ్డట్లయింది. రమణరావు ఖాళీ చెయ్యడానికి కారణం కూడా చెప్పేశాడు 'రాధమ్మగారి కోరికమీద, ఆమె ఎడల గల గౌరవంకొద్దీ నేను మీ రూము ఖాళీ చేసేస్తున్నాను'' అన్నాడు, వెళ్ళిపోతూ ఈ విషయంలో రాధమ్మగారి సహకారం అర్థించినందుకు, సుబ్బారావు తనను ఎంతో తిట్టుకున్నాడు.

ఇంటిపోని బోరు

ఇంట్లోని యావన్మందీ మౌనంగా వూరుకున్నా, దీక్షితులుగారు మాత్రం తనకు తోచిన మాటలనేశారు, "ఈరోజుల్లో కుర్రాళ్లకు భయ భక్తులు లేవనుకుంటాంగాని నిజంగా వాళ్ళకున్న భక్తి శ్రద్ధ లెవరికీ ఉండవు ఆమె చెప్పడం, ఈ యువకుడు ఖాళీ చెయ్యడం, ఛాలా ప్రశంసనీయం. అందుకే నేను మా పిల్లలకు దేశ నాయకుల పేర్లు పెట్టాను. మా నెహ్రూ వింత బుద్ధిమంతుడో చెప్పలేం వాడిలో సుభాష్‌బోసు పోలికలున్నాయని అనుకునే వాళ్ళం '' అని ఆయన చెప్తూంటే భారతీ, సుశీలల మొహం లోని దీనత్వం చూసిన సుబ్బారావు బాధతో కృంగిపోయాడు భవిష్యత్తు నూహించుకుంటూ కృష్ణారావుగారు భార్యామణికి టెలిగ్రాం మివ్వడానికి నిశ్చయించారు. ★

కొత్త పళ్ళు



మొక్కల మాంత్రికుడు

వైజ్ఞానిక గాథాశతి

—18—

డాక్టర్

బర్‌బాంకు తోటలో చెర్రీ పండ్లు— అయిస్ క్రీములో వేసే ఎర్రని గంగరేగుపళ్లు— కాచే చెట్టు ఉంది దాని కొమ్మలకు 500 రకాల పండ్లు ఒకేమారు కాచాయట అయితే, అతని యత్నం రకరకాల ఛెర్రీలు కాపించడము కాదు తనకు కావలసిన రంగూ రుచీ సైజూ కలిగిన ఛెర్రీలు కాపించడము అందుకని ఏం చేశాడూ ? ఒక్క మాటలో చెప్పాలంటే "ఎంచాడు" వివరించాలంటే అతడు చేసిన దిది


చప్పని ఛెర్రీలు కాచేచెట్టు బాగా పూచినప్పుడు తియ్యని రకాలు కాచే చెట్టు పూల పుప్పొడి తెచ్చి ఆ మొదటి చెట్టు పూలతో సంపర్కము చేశాడు. ఈ పనిలో పుప్పొడి సేకరించే నేర్పూ, భూతద్దముతో మొదటి చెట్టు పూల కీలాగ్రముల మీద ఆ పుప్పొడిని నేర్చే నేర్పూ కావాలి అవసరము ఇలాగ పరాగ సంపర్కము చేసిన రెమ్మలకి రెండో చెట్టును గురించి తలిశెళ్ళ వ్రాసిన చీటీ కట్టారు తర్వాత మొదటి చెట్టు పూల రెమ్మకి ఇంకోదానిని, ముదురు ఎరుపురంగు చెర్రీలు కాచే చెట్టు పూల పొడి సంసర్కము చేశాడు దానికీ సంపర్కము చేసిన చెట్టు తలిశెళ్ళ వ్రాసిన చీటీ కట్టాడు మొదటి చెట్టు పూల రెమ్మ ఇంకోదానికి మూడోరకపు ఛెర్రీ పూల సంపర్కము చేశాడు ఇలాగ తోటల్లో అడవుల్లో రకరకాల ఛెర్రీలు కాచే చెట్ల పూల పుప్పొడి తెచ్చి మొదటి చెట్టు పూల రెమ్మలకి— ఒక్కొక్కదానికి ఒక్కొక్క రకము పుప్పొడితో సంపర్కము చేశాడూ చీటీలు కట్టాడు

ప్రకృతిలో సహజంగా జరిగేది యిదే అయితే బర్‌బాంకు, లేదా మీరో నేనో— ఎంచి తెచ్చిన పుప్పొడి మొదటి చెట్టు పూల రెమ్మలకి అందడానికి శతాబ్దాలు పట్టుతుంది తుమ్మెదలు ఒక చెట్టు పూల తేనె సేకరించడము మొదలుపెట్టాయంటే ఆ పూలన్నిటినీ చూసిన తరవాత గాని రెండో రకము పూలకు వెళ్లవు అంటే ఏమన్న మాటా ? ప్రకృతిలో సహజ మార్గాలతో జరిగె పుష్పపరాగ సంపర్కమువల్ల ఒక రకము పూలకి ఆరకం పూలతోనే సంపర్కము ఏర్పడి ఒక జాతి సహజంగానే పరిరక్షింపబడుతుందన్నమాట. "అయితే, ఇన్ని జంతువుల రకాలూ ఇన్ని రకాల చెట్లూ ఎలాగ వచ్చాయీ" అని అడిగితే జవాబు : 'హఠాత్తుగా అనుకోని పరపరాగ సంపర్కము జరగడము వల్ల' నని జవాబు ఈ హఠాత్సంపర్కము గాలి వల్ల జరగవచ్చును కాని, అలా జరిగి, ఆ రెండు రకాలూ మేళవించి, ఆ విత్తనము నాటుకుని, మొక్క మొలిచి, కాయ కాచి, పళ్లు పండి, ఆ పళ్ళ సుగుణాలు గుర్తించబడాలంటే చిరకాలము పట్టుతుంది బర్‌బాంకు తాను పరిశోధనచేసి మంచి రకాలు ఎంచుకోడానికి చేసిన పరాగ మిశ్రమము సృష్టిలో ఎప్పటికో జరుగవలసిన పనిని ఆరంభంలోనే యోగ్యంగా జరిగేటట్టు చెయ్యడమే


మళ్లీ మొదటి చెట్టుకి వద్దాము అనేక రకాల చెట్ల గుణాల మొదటి చెట్టు యొక్క అనేక గుణాలతో కలిసి విత్తనాలు ఏర్పడ్డాయి ఈ విత్తనాలు ఒక చిన్న కర్ర పెట్టెలో మట్టిలో మొలవవేసి మొక్కలు ఆరంగుళాల ఎత్తు ఎదిగినప్పుడు— అవన్నీ పెద్దవై కాయలు కాచేసరికి ఆరేడు సంవత్సరాలు పడుతుంది గనక, ఆ వ్యవధిని తగ్గించడానికి— కాసిని, ఎదిగిన పెద్ద చెట్టు కొమ్మలకి అంటు కట్టాడు ఈ విత్తు మొక్కల కొమ్మలు త్వరగానే పూచి కాపు పట్టాయి రెమ్మకి ఒక రకం చొప్పున లెక్కకి 500 రకాలు కాచినవి (మూడు నాలుగేళ్ళ వ్యవధిలో) కాటిని జాగ్రత్తగా పరిశీలించి తాను కోరిన గుణాలు కనపరిచిన ఆ రెమ్మ మళ్లీ పూచినప్పుడు తనకు కావలసిన సుగుణము కనపర్చే చెట్టు పూలతో రెండో మారు పరాగసంపర్కము చేశాడు ఇలాగ చెయ్యగా చెయ్యగా తనకు కావలసిన రకము కాచే చెట్టు విత్తనాలు తయారైనాయి ఇది కొత్త పళ్ళు కాపించడము కాదా ?

ఈ కొత్తపళ్ళు కృత్రిమ మార్గాలవల్ల తయారైనవి కానే కావు పరాగ సంపర్కము తేనెటీగలూ గాలీ చేసేటిదే తాను చేశాడు, అంటు గట్టి, ఎప్పుడో కాసే కొమ్మలచేత నేడే— తన జీవితకాలంలోనే — పళ్ళు కాపించాడు కాలానికి కళ్లెం వేశా నంటాడు బర్‌బాంకు కాలం కాలి నడకలో చేరే గమ్యాన్ని తాను రాకెట్ వేగంతో చేరేడు

ఈ పద్ధతివల్ల పూలరంగులూ వాసనా, రేకుల సైజూ, సంఖ్యా మార్చాడు పళ్ళ రుచీ, రంగూ, సైజూ, రసమూ, పిక్కల సైజూ, సంఖ్యా మార్చాడు బర్‌బాంకు మన అరటీ, మామిడీ, నారింజా రకాలు శుద్ధి చేసుకోవచ్చును ఈ పద్ధతిలో సంపరమాసి పండుకి కమలాల రుచీ, దబ్బపండుక నారింజ రుచీ అలవరిస్తే వయము కాదూ ? ★



సొమ్ము వస్తూవుంటుంది
...పోతూవుంటుంది



కాని స్టేట్ బ్యాంక్‌వల్ల
సొమ్ము వస్తూవుంటుంది
...పెరుగుతూ వుంటుంది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యందలి మీ ఆదాయం మీకోసం మీ భవిష్యత్తును కాపాడుతుంది. మీరు విద్యాభ్యాసమందున్నా లేక పనిచేయుచున్నా మీ ఆదాయము సంపాదించును. చెక్కు పుస్తకము సౌకర్యముతో ఒక సేవింగ్స్ ఎక్కౌంటును ప్రారంభించండి తక్కువ పన్నులతో మీకు చేతిలో ఎక్కువ సొమ్ము వుండును. కనుక మీరు ఎక్కువగా ఆదాచేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చే ఇంతకు ముందెన్నడూ ఇచ్చియుండని అత్యధిక రేట్ల ప్రకారం వడ్డీని తీసుకోండి.

ఫిక్సెడ్ డిపోజిట్లువల్ల రెండవ రాబడిని సంపాదించండి

మీరు ఫిక్సెడ్ డిపోజిట్లయందు మీ ఆదాయమును వుంచుకొనే పక్షంలో రెండవ రాబడిని సంపాదించుటకు మీకు మేము తోడ్పడగలము. అత్యధిక వడ్డీ 7% స్వీకరించండి. మా వద్దకు రండి . . . మీ సొమ్ము మీకు ఎక్కువగా సంపాదించునట్లు చేయుదుము

ఫిబ్రవరి 18, 1965 నుండి అమలులోనున్న క్రొత్త వడ్డీ రేట్లు:

సేవింగ్స్ బ్యాంక్ ఎక్కౌంట్లు 4%
సేవింగ్స్ బ్యాంక్ డిపోజిట్లు 5%
ఫిక్సెడ్ డిపోజిట్లు
91రోజులు అంతకు మించి
కాని, 6 మాసములకు తక్కువ ... 5%
12 మాసములు, అంతకు మించి
కాని, 24 మాసములకు తక్కువ 6%
60 మాసములు, అంతకు మించి 7%
వడ్డీ రేట్ల గురించి పూర్తి వివరములకోసం, వ్రాయండి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారతదేశమందలి చాలా పెద్ద బ్యాంక్

Aiyars SB.2051-TL

14-5-1965 శుక్రవారం మొదలు 20-5-1965 గురువారం వరకు.

మేషం : వారం ప్రారంభంలో అన్ని వ్యవహారాలు అనుకూలంగానే ఉన్నా వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడతాయి ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి రావలసిన డబ్బు సమయానికి అందుతుంది నూతన వ్యవహారాలు అనుకొన్నంత ప్రయోజనకరంగా ఉండవు ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది స్థిరాస్తి వ్యవహారాల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది సాంఘిక కార్యక్రమాల్లో, మొగమాటాలకు లొంగిపోవడంవలన కొంచెం శ్రమ కలుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది పాటివారిలో గౌరవం బాగా ఉంటుంది పుణ్యకార్యాలు చేస్తారు

వృషభం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది కొన్ని వ్యవహారాలు సులువుగా నెరవేరినా, మరికొన్ని వ్యవహారాలో ఇబ్బంది కలగడంవలన ఈవారం సంతృప్తికరంగా ఉండదు ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది వృత్తిలో మీతాలూకు వస్తువులు పోయే ప్రమాదముంది ఉద్యోగంలో ఎవరితోను వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు ఆరోగ్యం బాగానే ఉన్నా మానసికాందోళన కలుగుతుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాల్లో అధిక వ్యయం జరుగుతుంది బంధువులతో మాట పట్టింపులు రావచ్చును సంతోషకరమైన వార్తలను వింటారు

మిథునం : వ్యాపారంలో మీరు ఇదివరకు ప్రారంభించిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు వృత్తిలో వూహించని వ్యయం చేయవలసి వస్తుందికాని తగిన ప్రతిఫలాన్ని కూడా పొందగలరు భారీ ఎత్తునచేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఉద్యోగంలో కొంచెం కార్యభారం పెరుగుతుంది స్థిరాస్తి వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది రాజకీయ వ్యవహారాల్లో మీ పక్షంలోనే భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి కుటుంబానికి సంతోషం లభిస్తుంది

స్త్రీలకు— ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయతగదు నూతన విషయాలను తెల్సుకొంటారు విలాస వస్తువులు కొంటారు

కర్కాటకం : ఈవారం అన్నివిధాలా ప్రోత్సాహకరంగా ఉంటుంది వ్యాపారంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభించడంవలన ఆదాయం పెరుగుతుంది భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగాచేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి వృత్తిలో ముఖ్యమైన వ్యవహారాల్లో మిత్రుల తోడ్పాటుతో అభివృద్ధిని సాధించగలరు సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు అందడంవలన ఒడుదుడుకులు లేకుండా

మీ	మే	వృ	మి
	ర బు	గు శు రా	
శ	వారఫలం		
	మహేష్		కు
	కే	చం	

మీ కార్యక్రమాలు నెరవేరుతాయి ఆరోగ్యం ఇదివరకటికంటే బాగుంటుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

సింహం : మీరు ప్రతి వ్యవహారంలోను ఆదర్శప్రాయంగా ప్రవర్తించడానికి ప్రయత్నించడంవలన వృత్తివ్యాపారాల్లో అనవసరమైన వ్యయ ప్రయాసలకు గురి కాగలరు. వ్యాపారంలో మీకు మున్ముందు లాభించగల ఒప్పందాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు వృత్తిలో పాటివారి పోటీ పెరిగినా అందువల్ల మీ కార్యక్రమాలకు భంగం కలగదు ఉద్యోగంలో పై అధికారులు కూడా మీ అభిప్రాయాల్ని గౌరవిస్తారు రాజకీయ వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి

స్త్రీలకు—ఆరోగ్యం ఇదివరకటికంటే బాగా ఉంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు ప్రయాణాలోచనలు చేస్తారు

కన్య : ఇంతవరకు అనిశ్చితంగా ఉండిపోయిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు రావడం వలన మీకు ఆత్మ విశ్వాసం కలుగుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాలు చురుకుగా సాగుతాయి రావలసిన డబ్బు సమయానికి అందక, వారాంతంలో కొంచెం ఇబ్బంది కలుగుతుంది వృత్తిలో కొంతమంది వ్యక్తులు మీకు ఆశలు కల్పించి తాము వినోదించడానికి ప్రయత్నిస్తారు వారం ప్రారంభంలో చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి సాహిత్య కళారంగాల్లో కృషి చేసేవారికి మంచి సమయం

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరిగినా, మొత్తంమీద సంతృప్తికరంగా ఉంటుంది బంధు మిత్రులను కల్సుకొంటారు.

తుల : ఈవారం గత వారంకంటే కొంచెం బాగా ఉన్నా, విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు. భారీఎత్తున చేసే వ్యాపారాల్లో కొత్త సమస్యలు తల ఎత్తుతాయి ఆర్థిక వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన మున్ముందు చాలా ఇబ్బంది కలుగుతుంది వృత్తిలో అనుకూలమైన వార్తలను వింటారు.

ఈ వారం ధరలు

అపరాల ధరలు నిలకడగా ఉంటాయి. బెల్లంధర వారం ప్రారంభంలో కొంచెం పెరిగి వారాంతానికి మరల తగ్గుతుంది. పసుపుధర పెరుగుతుంది నూనె, నువ్వుల ధరలు కొంచెం పెరిగి నిలకడగా ఉంటాయి.

ఉద్యోగంలో కొంతమంది అసూయాపరులు మీమీద పనిగట్టుకొని దుష్ప్రచారం చేయగలరు సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి

వృశ్చికం : వారం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో కొద్ది చికాకులు కలిగినా, వారాంతానికి అన్ని వ్యవహారాల్లోను అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి మీరు స్వంతంగాచేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి వృత్తిలో మీరు ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసికొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు ప్రయాణాలు లాభిస్తాయి

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి సాంఘిక వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది

ధనుస్సు : మీరు కొన్ని సందేహాలకు గురికావడం వలన సాహసించి ఏ పనీ చేయలేరుకాని ప్రయత్నించిన ప్రతి పనీ నెరవేరగల సూచనలు ఉన్నాయి వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లో ఇబ్బంది కలుగుతుంది ఆర్థిక వ్యవహారాలు వారాంతంలో బాగా ఉంటాయి వృత్తిలో మీరు ఏమాత్రం అశ్రద్ధగాఉన్నా ప్రయాసమీది, ప్రయోజనం మరొకరిది కాగల పరిస్థితి ఏర్పడుతుంది ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడటం మంచిది ప్రయోజనంగల వార్తలను వింటారు

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువులకు సహాయం చేస్తారు దైవకార్యాలు నెరవేరుతాయి

మకరం : వృత్తి వ్యాపారాలు వారం ప్రారంభంలో బాగానేఉన్నా, వారాంతానికి చికాకులు కలుగుతాయి అన్ని వ్యవహారాల్లోను ఆదాయం కంటే హడావుడి ఎక్కువగా ఉంటుంది డబ్బుకు సంబంధించిన ఇబ్బందులవల్ల ఇదివరకు ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా కొంచెం లాభిస్తాయి వృత్తిరీత్యా ప్రయాణంచేసి కార్యసాధన చేయగలరు. స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహ

కరంగా ఉంటాయి. ప్రయోజనంగల పరిచయాలు లభిస్తాయి.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు బాగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

కుంభం : ఈవారం మీరుచేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమై పోయినట్లు కన్పిస్తాయిగాని వాటి ఫలితాన్ని మున్ముందు మీరు తప్పకుండా పొందగలరు అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి వృత్తిలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడే సంఘటనలు జరగడంవలన మీ అభివృద్ధిమార్గం నిష్కంటకం కాగలదు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. అలంకార వస్తువులు కొంటారు

వారఫలం

మీనం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో చికాకులు కలగడంవలన, తరువాత కొంత అభివృద్ధిని సాధించినా ఈవారం సంతృప్తికరంగా ఉండదు ఏ వ్యవహారాన్నీ పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు కాబట్టి వ్యాపారంలో సామాన్యమైన ఫలితంతో సంతృప్తి పొందడం మంచిది ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటే బాగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది కోర్టు వ్యవహారాల్లో శ్రమమీద అనుకూలత లభిస్తుంది విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకు కొద్ది మార్పులు వస్తాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు ★

జన్మదినఫలం

మే-14

వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగానే ఉంటాయి కాని కొంతమంది మిత్రులతోనే భేదాభిప్రాయాలు కలగడంవలన ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా ఉండదు భాగస్వాములతో కలిసి చేసేవ్యాపారల్లో నూతనావకాశాలు లభిస్తాయి వృత్తిలో అనుకూలమైన మార్పులు వస్తాయి ఉద్యోగంలో మీ పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నా విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు స్థిరాస్తి వ్యవహారాలు గృహనిర్మాణప్రయత్నాలు చురుకుగా సాగుతాయి ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో భేదాభిప్రాయాలు రావచ్చును. సంతానానికి అనారోగ్యం చేస్తుంది తీర్థయాత్రలు చేస్తారు విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

మే-15

ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో అప్పుడప్పుడు కొన్ని చికాకులను ఎదుర్కోవలసివస్తుంది కాని మొత్తంమీద ఆదాయంమాత్రం బాగానే ఉంటుంది భారీ యెత్తునచేసే వ్యాపారాల్లో సంవత్సరాంతంలో నష్టం రావచ్చును వృత్తిలో కొత్తవారి పోటీని ఎదుర్కోవలసి వస్తుంది ఉద్యోగంలో అధికారుల అభిమానాన్ని పొందగలరుగాని సాటివారితో భేదాభిప్రాయాలు వస్తాయి. కోర్టు వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయుతగదు శుభ కార్యాల విషయంలో మీ ఆలోచనలు ఫలిస్తాయి. బంధువులతో కలహ ప్రసంగం రావచ్చును. పుణ్యకార్యాలు చేస్తారు విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

మే-16

క్షణం కూడా తీరిక లేకుండా మీరు ఎంతో కృషి చేస్తేనేగాని ఏ వ్యవహారంలోను అనుకూలత లభించదు సంవత్సరం ప్రారంభంలోనే మీరు కొన్ని అనవసరమైన వ్యవహారాల్లో చిక్కుకొనడం వలన ప్రయోజనకరమైన వ్యవహారాల్లో శ్రద్ధ వహించలేని పరిస్థితి ఏర్పడుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో ప్రయోజనంకంటే ప్రయాస అధికంగా ఉంటుంది వృత్తిలో కొంచెం శ్రమమీద యథాతథస్థితిని నిలబెట్టుకొనగలరు ఉద్యోగంలో ఇతరులు చేసిన పొరబాటులవల్ల మీరు శ్రమ పొందవలసి వస్తుంది రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం అధికం కావచ్చును కుటుంబానికి సంతోషం లభిస్తుంది విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు అనుకూలంగా ఉంటాయి

మే-17

అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి వ్యాపారంలో ఇంతవరకు మీ ఎడల ముభావంగా ఉన్నవారు కూడా ఇప్పుడు మీ అభిప్రాయాల్ని గౌరవిస్తారు కొన్ని వ్యవహారాల్లో మధ్యవర్తిత్వంవంటి పాత్రను నిర్వహించవలసి వస్తుంది వృత్తిలో మీకు మున్ముందు లాభించగల వ్యవహారాల్లో అనుకూలతను సాధించగలరు ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది సాంఘిక కార్యక్రమాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు రక్త సంబంధమైన అనారోగ్యం చేయవచ్చును సంవత్సరం మధ్యలో మీ తాలూకు వస్తువులుపోయే ప్రమాదం ఉంది విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కావచ్చును.

మే-18

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా రాను రాను అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది వ్యాపారంలో మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని మోసంచేసే ప్రమాదంఉంది. కాబట్టి ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది సాహసముతో కూడిన వ్యవహారాల కూడా సంవత్సరం మధ్యలో లాభిస్తాయి వృత్తి రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు ఉద్యోగంలో మీరు కోరే మార్పులు రాగల సూచనలు ఉన్నాయి రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన కొన్ని వ్యవహారాలను వదలుకోవలసి వస్తుంది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది విద్యార్థులు కొంచెం శ్రమమీద మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును నటీ నటులకు యోగవంతమైన సమయం

మే-19

ఈ సంవత్సరం అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు వృత్తి వ్యాపారాల్లో ఆదాయం సామాన్యంగా ఉన్నా అప్పుడప్పుడు ఆందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడుతుంటాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో మీకు కొంతమంది మిత్రుల సహాయం లభించడంవలన అనుకూలత లభిస్తుంది భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో నష్టం రావచ్చును వృత్తిలో సాటివారి పోటీని ఎదుర్కొని కొంచెం అభివృద్ధిని సాధించగలరు ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. స్వల్ప అనారోగ్యం చేయవచ్చును కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది విద్యార్థులు మొదటునుంచీ శ్రద్ధగా చదవడం మంచిది

మే-20

మీరు కొన్ని సందేహాలకు గురి కావడంవలన ఏ వ్యవహారంలోను సాహసించి ముందడుగు వేయలేరుకాని తరువాత మీ సందేహాలు సరియైనవే అని రుజువు కావడంవలన ఏమీ చేయకపోవడమే సంతృప్తికరంగా ఉంటుంది వృత్తి వ్యాపారాలు సంవత్సరం మొదటి భాగంలోకంటే రెండవ భాగంలో ప్రోత్సాహకరంగా వుంటాయి. మీరు ఇప్పుడు జరిపే వ్యవహారాలవల్ల కొంత డబ్బు చిక్కుల్లో పడిపోయే ప్రమాదంఉంది ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి శుభకార్యాలకు స్వల్పాటంకాలు రావచ్చును అలంకార వస్తువులు కొంటారు. విద్యార్థులకు ఏప్రిల్ పరీక్షలు బాగా ఉంటాయి. ★


ఎదిగే కురుపులా? కండరముల నొప్పా!
వాపుతో బాధా?

నొప్పినుండి త్వరితమైన ఉపశమనము పొందుటకు

జాన్సన్స్*

బెల్లాడోనా ప్లాస్టరు

వాడండి!



జాన్సన్స్ బెల్లాడోనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది. దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడి చేయనక్కరలేదు లేక గుడ్డమీద పట్టించనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని అర్హతలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు వేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యముగా ఉంటుంది.

ఎల్లప్పుడూ
జాన్సన్స్ బెల్లాడోనా
ప్లాస్టరును అందుబాటులో
పెట్టుకోండి!

* ట్రేడ్‌మార్కు

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫోర్జెట్ స్ట్రీట్, బొంబాయి-26

JWT JJ-3747



సంపెంగలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు

జరిగిన కథ

మంజుల వివాహం అవుతుంది సహృదయుం గల అన్న చెల్లెళ్ళని చదువుకోమని సలహా యిస్తాడు ఆరేళ్ళు గడిచేప్పటికి బి య్యే పట్టాతో బాటు నాలుగేళ్ళ మధురిమను కూడా పొందుతుంది మంజు ఎం. ఏ పరీక్షకు బలవంతంచేసి భర్తని ఒప్పిస్తుంది. కానీ ఆమె పాసవుతుంది, భర్త ఫెయిలవుతాడు తనకు చదువు మీద శ్రద్ధ లేదని చెప్తాడు. మంజు అన్నయ్య సంసారం కుంటువడ్తుంది. భర్తకు తెలీకుండా తన నగను అమ్మి అన్నయ్య అప్పును తీరుస్తుంది భార్యా భర్తల మధ్య మనస్పర్థలు చెలరేగుతాయి ఎం ఏ సెకండ్ క్లాస్‌లో పాసవుతుంది మంజు హరిగోపాల్‌తోచేరిన మంజుల భర్త ప్రవర్తన రోజురోజుకీ విపరీతంగా తయారౌతూ ఉంటుంది అన్నయ్యకు ప్రమాదంగా ఉందని తెలిసి భర్తకి చెప్పకుండా ప్రయాణమవుతుంది మంజు అన్నయ్య ఆరోగ్యం పూర్తిగా పాడైపోతుంది కంటి చూపు కూడా దెబ్బతింటుంది పరిస్థితి తనచేయి దాటిపోయిందంటాడు డాక్టరు అతని సలహామీదనే మరో ప్రసిద్ధిపొందిన డాక్టరు వద్దకు తీసుకు వెడతారు ప్రసాదరావుని

21

ఆరోజు అన్నయ్య ఎందుకో రోజూ కంటె ఉత్సాహంగా ఉన్నాడు. పిల్లల్నందర్నీ మంచి బట్టలు కట్టుకోమన్నాడు చక్కగా తలలు దువ్వుకుని రమ్మన్నాడు పేరుపేరు వరుసన పిలిచి కౌగలించుకుని ముద్దు పెట్టుకున్నాడు

'మంగళా ! జాకెట్టు చిరిగిపోతే చీర చెంగు కప్పుకుని, చీర చిరిగిపోతే ఎక్కగా దోపుకుని గుట్టుగా కాపురం చేసిన గృహలక్ష్మివి నువ్వు. సహనమూ, శాంతమూ, సాదరణమూ, ఈ మూడూ మూడుపేటల గొలుసుగా అలంకరించుకున్న మోహన మూర్తివి నువ్వు ఇలా చూడు అలా ఉన్నావేం ? లేచి నా కిష్టమైన చీర కట్టుకో చక్కగా జుట్టు దువ్వుకో తలనిండా పూలు పెట్టుకో, చందమామ లాంటి బొట్టు పెట్టుకో లే '

కళ్ళనీళ్ళు తుడుచుకుని వదిన మొహం కడుక్కుంది. పెట్లోంచి జరీ అంచు తెల్ల చీర, చిన్న చిన్న పువ్వులున్నది తీసి కట్టుకుంది తెల్ల చామంతి పూలు కోసి తెచ్చుకుని దండ గుచ్చుకుని తలలో పెట్టుకుంది. గుండ్రంగా పెద్ద బొట్టు పెట్టుకుంది ఎర్రని గాజు గాజులు వేసుకుంది అన్నయ్య కాళ్ళ దగ్గర వచ్చి కూచుంది 'అలా కాదు . అక్కడ కాదు, నీ స్థానం యిక్కడ ఇలా హృదయానికి దగ్గరగా రా ....' వదిన ముందుకి జరిగింది

'ఎంత బాగున్నావ్ మంగళా యిప్పుడు నువ్వు! ఎక్కడున్నావ్ చెల్లెమ్మా, యిలా దగ్గరగా, ఇంకా దగ్గరగా వచ్చి కూచోవే మంజూ నువ్వు ! మీలాంటి వాళ్ళనుండి వచ్చిన చల్లదనమే చక్కదనమే జగత్తంతా యిలా వెన్నెల వెల్లువై ప్రవహిస్తోందేమో ! ఈ గాలీ, ఈ వెన్నెలా, ఈ హాయీ ఎంత బాగున్నాయి !'

మాటాడుతూ మాటాడుతూనే ఎటాక్ వచ్చి అన్నయ్య వెనక్కి పడిపోయాడు నిరంజనరావు గారు వచ్చి అంతా అయిపోయిందని చెప్పేశారు అన్నయ్య ప్రాణం తరగలమీద నురుగులోని మెరుగులోకి పరుగుతీసిందో, వెన్నెలలోని వెలుగులోని సొగసులోకి వలస వెళ్ళిందో—ప్రకృతి మరింత అందంగా కనిపించింది నెలల తరబడి సరియైన చూపు నిద్రా ఎరుగక అలసిపోయిన అన్నయ్య కళ్ళు వింత లోకాలు చూడడం కోసం విశ్రాంతిగా మూసుకున్నాయి

* * *

అన్నయ్య పోయిన తరువాత వదిననీ, పిల్లల్నీ బలవంతపెట్టి మా ఇంటికి తీసుకొచ్చేశాను ఆమెకు ఆప్తులన్నవారు ఇంకెవరూ లేరని నాకు తెలుసు దూరపు బంధువులంటూ ఎవరైనాఉంటే వారు శల్యావశిష్టమైన దుస్సాంప్రదయాన్ని పట్టుకు వేళ్ళాడి మరో నాలుగు సూటీ పోటీ మాటలు అని వెళ్ళవలసినవాళ్ళుకాని మరొకరుకాదు ముందుగా మేము నిరంజనరావుగారి ఆసుపత్రికి జీప్‌లో వెళ్ళడంలోనూ, తరువాత అన్నయ్యకు ఎక్కువైనపుడూ ఆయన ఒక రిద్దరు స్నేహితులతో సహా వచ్చి చాలా సహాయం చేశారు ఆహార నిద్రలు విసర్జించి వదినతో పాటు నేనూ దుఃఖ సమయంలో అంతూ దరీ కన పడక బాధ పడుతున్నప్పుడు, నారాయణతోపాటు సరళ కూడా అక్కడికివచ్చి పిల్లలకు ఇంత వండి పెట్టి మరువలేని సహాయం చేసింది అన్నయ్యను ఎరిగున్నవాళ్ళూ, బతికుండగా ఒక్కమారూవచ్చి ఎలా ఉందని చూచిన పాపాన పోనివాళ్ళూ, కాణీ ఖర్చులేని పరామర్శలకుమాత్రం హాజరైపోయారు

వదిన కంట్లో కన్నీరు అంతా ఇగిరిపోయిందా ఇంకేం లేదా అనిపించేది లోకంలోని దుఃఖమంతా గడ్డకట్టినట్టున్న ఆ ముఖం రోజు రోజుకీ గుర్తించలేనంతగా మారిపో జొచ్చింది జరుగవలసినవన్నీ జరిగాక వదిననీ పిల్లల్నీ తీసుకుని ఇంటికి వచ్చేశాను పిలిస్తే పలికేది దెబ్బలాడితే నాలుగు ముద్దలు తినేది అలా గంటలు గంటలు నేలని చెంగు పరుచుకుని శోక దేవతలా ఆ మూలగదిలో పడుకుని ఉండేది

నాకు పొద్దుపోవడం మరీ కష్టంగా ఉండేది గడచిన రెండేళ్ళలోనూ చదువేతప్ప మరో ప్రపంచం నే నెరుగను. ఈ రెండు నెలలై అన్నయ్య జబ్బుతప్ప మరొక ధ్యాస నాకు పట్టలేదు ఇక ఇప్పుడు అంతా తీరికే అంతా విశ్రాంతే ఏ పని చెయ్యాలన్నా మనసు ఉండేదికాదు దృష్టి నిలిచేదికాదు కొద్దిరోజులపాటు బెంగపడినా జరిగినవి తొందరగా మరచిపోగల పిల్లలు ముగ్గురూ ఒకటై ఆడుకుంటూ వాళ్ళ లోకంలో వాళ్ళు ఉండేవాళ్ళు ఏ ఆలోచన నేను మొదలుపెట్టినా అది తిరిగి తిరిగి అన్నయ్యతోనే అంతమయ్యేది.

'అమ్మా, నాన్నా లేరని ఒక్కనాడైనా అనిపించకుండా నాకు ఏ లోటూ రాకుండా, అంత అభిమానంగా, నన్నెందుకు చూశావురా అన్నా ? ఇప్పుడు ఏం చూసుకు నన్ను బతకమన్నావు ? నీకేంచేసి నీ రుణం తీర్చుకోమన్నావు ?' అని ఏడ్చుకునేదాన్ని ఇలా ఎంత రోదించినా ఏమీ కలసి రాదని తెలుసుగాని మందభాగ్యుల మధురస్మృతులు అలాటివి చనిపోకముందు ఏ పది రోజుల క్రిందో తెలివితప్పి ఉంటే ఎలా ఉండేదో ఎన్ని బాధలు ఉన్నా చివరి వరకూ పూర్తి తెలివితో కబుర్లు చెబుతున్న అన్నయ్యతో—చనిపోయినా సరే—యింకా కబుర్లు చెబుతున్నట్టే ఉండేది ఎక్కడికేనా వెళ్ళేడేమో—తెలిసినా సరే—తిరిగి వస్తాడేమో అనిపించేది

వెండిగిన్నెలో పెరుగూ అన్నం కలిపి సరళ వదిన దగ్గిరకి తీసుకెళ్ళేది 'ఎన్నాళ్ళని యిలా అభోజనం పడుకుంటారు చెప్పండి ? ఎంత దుఃఖపడితే మాత్రం కలసి వచ్చేది ఏముంది ? మీకు తెలియంది ఏముంది ? పిల్లలకోసమైనా మీరు ఇంత తినకపోతే ఎలా చెప్పండి ?' అని ఎలాగో నగమైనా తినిపించేది నేను వదినని ఓదార్చడానికి పొరపాటున వెడితే, ఆమె మొఖం చూడగానే చెప్పలేని దుఃఖంతో నేనే కుమిలిపోయి, నేనే ఓదార్చబడవలసిన స్థితిలోకి వచ్చేదాన్ని !

నలుగురం పట్టుపట్టి దెబ్బలాడి ఒకరోజు ఒక పూట తినిపించీ, మరో రోజు రెండవపూట తినిపించీ, నీళ్ళుపోసి మరో చీర కట్టించీ, మరో రోజు తల దువ్వించీ, ముఖం కడిగించీ రేడియో దగ్గిర కూచోబెట్టీ మరో నెల్లాళ్ళకి ఎలాగైతేనేం వదిన్ని మామూలు మనిషిగా చేశాం అనుకోడమే గాని మూడు పదులూ దాటకుండా ముత్తయిదు భాగ్యాన్ని కోల్పోయిన వదినకి ఏమిచ్చి మళ్ళీ మనిషిని చెయ్యగలం ?

ఈలోగా మావారి ప్రవర్తన కూడా చిత్రవిచిత్రంగానే ఉందని చెప్పాలి. ఎంతగా కుమిలిపోయినా కలసివచ్చే దేమీ లేదు గనక ఎంతెంత దుఃఖాల్నయినా ఎక్కడివక్కడ తుడిచిపెట్టెయ్యాలని ఆయన కోరిక మంచిదే, మాటల మేరకు ఏదైనా సాధ్యమే. కన్నీటిని తుడిచినంత సుల

ంగా కడుపులోని కడివెడు దుఃఖాన్ని తుడిచి య్యలేం గదా ! ఇంటికి వచ్చిన రెండోరోజే పింగుకనీ, వారం రోజులకే షికారుకని రమ్మంటే నెక్కడ సిద్ధపడేది ? 'పోనీ ఈ దుఃఖం ఎప్పటికి గ్గుతుందో చెప్పు. అప్పటిదాకా వేచి ఉంటాను' ంటే నే నెక్కడ జవాబు చెప్పేది ? అసలే విక ంగా ఉన్న నా మనసు మరింత శకలాలు చెయ్యడం) యిదేనా నా దుఃఖం తగ్గించే మార్గం ? ఒక ఏదో పండుగ వచ్చిందని పిల్ల లందరికీ ట్టలు కొన్నారు. పోనీ పిల్లలు, వాళ్ళని బాధ ట్టడ మెందుకని కొన్నారంటే బాగానే ఉంది. కొత్తముద్దైన అన్నయ్యను పొట్ట బెట్టుకొని కా రెణ్ణెల్లయినా అవలేదే, నేను ఏ మొహం ట్టుకొని కొత్త బట్టలు కట్టుకొనేది ?

'జరిగినవన్నీ జ్ఞాపకం తెచ్చి నన్ను బాధించడం కపోతే ఈ పరిస్థితుల్లో ఎవరైనా కొత్త బట్టలు స్తారా ? ఇదేనా నన్ను వోదార్చడం ?' ఎంతో త్సాహంతో తెచ్చినట్టున్నారు పాపం ఆయన . నే నెంతో మురిసిపోతా ననుకున్నారేమో. ఆశా ంగాన్ని భరించలేకపోయా రనుకుంటా.

'లోకంతో పనేం లేదని మళ్ళీ పెద్ద కబుర్లు బితావ్. ఎవళ్ళో ఏదో అంటారని కాకపోతే వ్విప్పుడీ చీర కట్టుకోడానికి ఏమిటి అభ్యంతరం ప్పు ?'

'లోకం కోసం కాదు. నా మనసేం బాగులేదు. క్షమించి చీర తిప్పెయ్యండి.'

'ఇలా ఎన్నాళ్ళు దుఃఖంతో నేల గలిసిపోతారు? దుఃఖ మేదైనా వస్తే వెంటనే దులిపేసుకోమనా, యావజ్జీవం ఏడుస్తూ కూచోమనా మీ అన్నయ్య చెప్పింది ? పోనీ, అదైనా చెప్పు.'

'నన్నేం అడగొద్దు. దయచేసి వెళ్ళిపొండి.'

'నిన్ను విడిచి నే నెక్కడకు పోగలను !'

'అయితే నన్ను అర్థంచేసుకోండి. జాలీ సాను భూతీ చూపించండి. కొన్నాళ్ళు నన్ను వంటరిగా వదిలెయ్యండి.'

'ఇలా వదిలేస్తే క్రమంగా మీరు పిచ్చెత్తి పోతారు. అన్నీ కోల్పోయాననీ, యింకేమీ లేదనీ మీ వదినగారు కుమిలిపోతే అర్థం ఉంది. ఆవిడ పక్కనే చీరచెంగు పరచుకుని పడుకోడానికి నీ కేమంత తీరని కష్టం వచ్చింది !'

నా కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి.

'లోకంలోని పరమ పవిత్రమైన సోదర సోదరీబంధం ఎంత ప్రగాఢమైనదో అందరికీ అర్థంకాదు.'

'అయితే ఎన్నాళ్ళని యిలా కృంగి కృశించి పోతావు ? నువ్విలా బాధపడితే నీకోసం బెంగ పెట్టుకునే కూతురొకర్తి ఉండేదని నీకు గుర్తుంటుందా ? నీకోసం అహర్నిశలూ అలమ టించే మొగుడొక డున్నాడని జ్ఞాపకం ఉంటుందా? మంజూ ...... నీకు యిష్టంలేకపోతే కొత్త చీర కట్టుకోడం మానెయ్యి. నేను కాదనను. వీలయి నంత తొందరగా నీ దుఃఖాన్ని తగ్గించుకో. మళ్ళీ మనిషివి అవు. మామూలుగా తయారవు. నీకోసం కాకపోయినా మాకోసమైనా సరే.'

ఆయన గబగబ అక్కణ్ణుంచి వెళ్ళిపోయారు. భరించలేని దుఃఖం ఒకసారి ముంచు కొచ్చింది నాకు. మరెందుకూ కాదు. ఓదార్చే వారెవరూ నాకు మిగ లలేదని, కాని వదిన అందుకు ఒప్పుకున్నట్టు లేదు. వెంటనే ఇవతలికి వచ్చింది.

'మంజూ, అతను చెప్పింది అక్షరాలా నిజం. నువ్విలా యిల్లంతా విషాదాన్ని వెదజల్లడం న్యాయం కాదు. లేచి మొహం కడుక్కో. అతనికి అనుగు ణంగా ప్రవర్తించు. ఇంట్లో కాంతుల్ని మళ్ళీ ప్రసారం చెయ్యి'

నేను ఆశ్చర్యంగా ఆమెకేసి చూశాను.

'ఊదొత్తిలా పరిమళమూ, కొవ్వొత్తిలా ప్రకా శమూ వెదజల్లడానికి పుట్టిన వాళ్ళం, మనం ఏమై పోయినా సరే, లే. ఆ నూనె దువ్వెనా తెచ్చుకో యివాళ నేను నీకు జడ వేస్తాను'

'వదినా, నువ్వేనా ఆమాటలు అంటున్నది?'

'అవును నేనే.. ఏం అలా అడుగుతున్నావ్?'

'నీ కివాళ లేచి కూచోవాలని ఎలా తోచింది?



ళ్ళకు యిలాగా మాట్లాడాలని బుద్ధెలా
ట్టింది?'
ఒక్కసారి ఆమె ముఖాన్ని విషాదరేఖలు కప్పి
ు అనవసరంగా ఆమాట ఎందుకడిగానా
ించింది
'తెగించి ఆయనతో వెళ్లలేక పోయాను గనక
ా ఒక మనిషినని తిరుగుతున్నాను గనక బండ
ులా బతుకుతున్నాను గనక' వదిన కళ్లమ్మట
జలా నీళ్లు కారిపోయాయి.
'ఆయన లేని వెలితి తీరడానికి ఎవరికేనా ఎప్పటి
' అవకాశముంది నాకు?' వీధిలో కారు హారన్
బడింది పిల్లలు పరిగెత్తుకొచ్చారు
'నాన్న ఆఫీసు మేనేజరుగారు కారు పం
దారుట, సినిమాకు రమ్మని అమ్మా వెడదాం
?' నాచెయ్యి పట్టుకులాగింది మధురిమ.
'అమ్మా నువ్వూ రావే' అని వదిన చెరో చెయ్యి
ట్టుకులాగేరు పిల్లలు
'మీరు వెళ్లి కార్లో కూచోండి, మేం వస్తాం'
లు వెళ్లిపోయారు 'లే, వెడదాం పద, వదినా'
'నన్ను బలవంతపెట్టకు మంజూ ఇప్పట్లో
ు రాకూడదు నువ్వువెళ్లు'
'అలాకాదు నువ్వు రాకపోతే నేనూ రాను. అం
ం ఓలాటి మనుషులమేగా!'
'ఆ మాటే అనొద్దని చెబుతున్నాను అందరం
లాంటి వాళ్లం ఎలా అవుతాం? చేసుకున్న
జలు వేరు పట్టిన అదృష్టాలు వేరు'
'పోన్లే ఆమాట అనను గాని వెడదాం పద'
'నేను రావడం మంచిది కాదన్నానా?'
'అయితే నేనూ వెళ్లను'
'నీ పట్టుదలే నీది సరేపద'
పాపం వాళ్ల మేనేజరుగారూ, వారి కుటుం
ుూ, మొదట్నుంచి మామీద ఎంతో అభి
ానంతో ఉండేవారు అన్నయ్య పోయాడని
ిశాక ఆవిడ ఏరెండు మూడుసార్లయినా వచ్చి,
ంత మరపించడానికి ప్రయత్నించి వెళ్లేవారు
ాళ సినిమా హాల్లో కూడా పాపం అలాంటి
ంచి ప్రయత్నమే మరోకసారి చేసిందావిడ
'ఇలాంటి పరిస్థితుల్లో తీసికెళ్లి నాలుగు
'జాలుంచుకోడానికి పాపం మంగళగారికేం
ా, తండ్రా? ఇంకా ఈమంజుల హృదయ
ిన్నది కాబట్టి, ఆవిడ మొగుడు కూడా మంచి
గు కాబట్టి, కొంచెమైనా స్వాంతన చిక్కింది
మెకు లేకపోతే ఏమైపోనో! కష్టమైతే
్పిందిగాని పాపం మంగళ గారికేం పెద్ద వయసు
దనీ! ఏంచేస్తాం తల్లీ, యిలాగే అటూ యిటూ
ిరిగి మరచిపోడానికి ప్రయత్నం చేస్తూండాలి
'టిమాటగా ఏదో చెబుతున్నాం గాని మాకే చెప్ప
ానికి గుండె బ్రద్దలవుతోంది, ఎలా భరిస్తున్నావో
మిటో తల్లీ!'
వదిన ఒక్కముక్క జవాబు చెప్పింది కాదు
మె ఏం చూస్తున్నదో ఏమి ఆలోచిస్తున్నదో
మెకే తెలియాలి నాకు మాత్రం మేమంతా
నదాగా ఆఖరిసారి సినిమాకి వెళ్లినరోజూ, ఆతరు
'ం డాక్టర్ని పిలిపించడమూ 'ఏమే నేను ధృత
ాష్టుడినా, శుక్రాచారినా?' అని అన్నయ్య
డగడమూ యిలాంటివే జ్ఞాపకానికి వస్తున్నాయి.
ఇన్నాళ్లకు నేను సినిమాకు వచ్చానని హోలు

ఆయన బలే హుషారుగా ఉన్నారు అప్పుడప్పుడు నావైపు చూసి నవ్వుతున్నారు ఏదైనా మంచి పాట వచ్చినప్పుడు నాభుజం మీద తాళం వేస్తున్నారు నాకు మహ విసుగ్గా చిరాగ్గా బాధగా ఉన్నాయి యివన్నీ వీలైనంత వరకు వదిన కుర్చీవైపు ఒరిగిపోయి సినిమా ఎప్పుడైపోతుందా అని చూస్తున్నాను ఇంతలో పుసుక్కున అనవలసిన మాట కాస్తా ఎవరో అననే అనేశారు సమయమూ సందర్భమూ లేకుండా ఇంకొకరి హృదయాలను గాయపరచేవారని భగవంతుడెందుకు సృష్టిస్తాడో తెలీదు మా వెనకసీటు వాళ్లెవరో అడిగారు ఆ పక్కవాళ్లని మావదిన్ని చూపించి, ఆవిడ ఎవరని ఈవిడకాస్త గట్టిగానే అంది

'ఏం కాలం వచ్చిందీ, మొగుడు పోయి మూణ్ణెల్లయినా అవలేదూ, సినిమాకి సిద్ధమై పోయిందా?' మావదిన కళ్లలో గిర్రుననీళ్లు తిరిగాయి లేచి నిలబడి పోయింది

'మీరు వచ్చేటప్పుడు పిల్లల్ని తీసుకురండి నాకు తలనొప్పిగా ఉంది' అని వదిన చెయ్యి పట్టుకుని గబగబా సినిమా హాలు బయటకు వచ్చేశాను

టీచర్ : గోపీ! సీతారాములు వనవాసమునకు ఎందుకు పోయారు?

గోపీ. కందమూలాలూ, ఫలాలూ తింటూ చీకుచింతా లేకుండా బ్రతకొచ్చని సార్!

గట్టు యుగపతిరెడ్డి (చింతలపల్లి)

'వదినా నువ్వెందుకు రానన్నావో అర్థమయింది కష్టంలో ఉన్న నీమనసు మరింత కెలికిందాన్ని ఆయాను నన్ను క్షమించు' అన్నాను రిక్షాలో మా వెనక సీటులోనే అవాళ సినిమాకు వచ్చిన నారాయణా సరళ ఉన్నారుట మేం వచ్చేసిన తరువాత జరిగిన కబుర్లు తరువాత సరళ నాకు చెప్పింది వాళ్లే యింకా సంభాషణ పొడిగించారనీ

'మధ్యని ఆవిణ్ణే అంటే ఈవిడ కెందుకో!'

'బాగుంది అదే తమాషా! మొగుడికోసం ఆవిడ కృశించిపోవడం ఎక్కడేనా ఉంది అందుకే అన్నారు ఆడదాన్ని పుట్టింటివారిలో దూరిపోకుండా తగిన కట్టుదిట్టాలు చేసుకోమనీ! మొగాళ్లు ఆడంగిరేకులవాళ్లయితే యిలాగే తగులడతాయి సంసారాలు!'

'అమ్మా మీరు సినిమా చూడ్డానికి వచ్చేరా, లేక?' అని ఎవరో అనేసరికి బలవంతాన వూరుకున్నారుట

ఆరాత్రి ఏ పదకొండు గంటలకో విళ్లు సినిమా నుంచి వచ్చారు మరో అరగంట పోయాక యీయన వచ్చి నెమ్మదిగా తలుపుకొట్టేరు

'నీతో మాటాడాలి ఓసారి యిలా వస్తావా?'

'ఈ వేళప్పుడు నాతో మీమాట లేవో నాకు తెలుసుగాని పడుకుందురూ బాబూ నన్ను చంపక!' ఆయన ఏమనుకున్నారో వెంటనే వెళ్లి పోయారు. జరిగిన సంఘటనల కర్కశత్వాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ యిటు తిరిగి వదినకు శాలువా పూర్తిగా కప్పి నేనుకూడా కప్పుకుని పడుకున్నాను నిద్రాదేవి చల్లని పిలుపుకోసం ఎదురుచూస్తూ.

*   *   *

వదిన్ని ఇక్కడకు తీసుకువచ్చి రెండు నెలలు పైగా అయింది ఈమధ్యనే ఆమె పాత సంగతుల్ని మరచిపోతున్నట్టూ, కొంచెం నలుగురితో కలిసి తిరుగుతున్నట్టూ నాకు అనిపించింది. ఒకసారి ఏదో ప్రసక్తి వస్తే సరళతో అన్నాను.

'భగవంతుడు ఏవిషయం ఏర్పాటు చేసినా అందులో అంతో ఇంతో అర్థం ఉంటూనే ఉంటుంది చదివినన్నాళ్ళూ ఎందుకు చదివేనా అనుకున్నాను ఈ వూళ్లో ఉమెన్స్ కాలేజీ తెరుస్తారని పేపర్లో చదివేను పోనీ వూళ్లో వూరుగదా అప్లై చేస్తే వచ్చిన నష్టమేమిటి? ఇప్పుడు మాది ఒక కుటుంబం కూడా కాదు రెండు కుటుంబాలాయె. అంత బరువూ ఆయన మీదే పెట్టేస్తే ఏంబాగుంటుంది?' సరళ నానోరు మూసింది నెమ్మదిగా నాతో అంది

'నువ్వు ముందు వెనకా చూసుకోకుండా మొదలెడతా వెందుకక్కా! బావ అసలే అదో రకం మనిషి దానికి తోడు ఆ హరిగోపాల్‌గాడు తిరిగొచ్చాడు కూడాను'

'ఎక్కడికి వెళ్లాడు యిన్నాళ్లూ?'

'బాగుంది! అతనికి కవలలు కలిగేరని నీకు తెలీదా ఏమిటి?'

'ఈ అదృష్టానికి తోడు కవలలు ఒకటా?' నేను గట్టిగా నవ్వేశాను

సరళ నా నోరు రెండవసారి మూసింది.

'నీతో బాగానే ఉంది వరస మీ వదిన ఎక్కడా?'

'ఎక్కడో వంటింట్లో ఉంది'

'అయితే మా యింటికి పోదాం పద'

'పద' వాళ్లింటికి వెళ్లి కూచున్నాక సరళ ప్రారంభించింది

'మా సంసారం సరిదిద్దే విషయంలో నిన్ను చూసి ఎంతో తెలివైనదాని వనుకున్నాను. కాని చిత్రమైన మనిషివి నువ్వు ఒక్కొక్క విషయంలో ఎంతగా కళ్లు తెరచి చూసుకుంటావో, ఒక్కొక్క విషయంలో అంత గుడ్డిగానూ ఉంటావు అదే తమాషా!' సరళ ఏం చెబుతూందో నా కర్థంకాలేదు చిన్నగా నవ్వేసి వూరుకున్నాను

'నీ గురించి ఒక్క మాటలో చెప్పొచ్చు. వూరి సంసారాలన్నీ సంస్కరిద్దామని బయల్దేరుతావు. నీ విషయమే నీకు అక్కర్లేదు.'

'నా గురించి తరువాత చెబుదువుగాని, ముందు నన్నిక్కడికి ఎందుకు తీసుకొచ్చావో చెప్పు'

'సరే ముందు ఒక్క ప్రశ్నడుగుతాను చెప్పు. ఇందాక ఏమిటీ నువ్వు నాతో అంటున్నది? ఉద్యోగం చేస్తావా?'

'ఏం చెయ్యకూడదా?'

'చెయ్యకూడని పని అని కాదు చెయ్యవలసిన అవసరం ఏమిటని'

'చెప్పేనుగా—ఒక కుటుంబానికి ఇంకో కుటుంబము తోడయిందా. మేం ముగ్గురమైతే వాళ్ళు

ముగ్గురూ, ఆయన తెచ్చే జీతం ఎలా సరిపో తుంది ? వీళ్లందర్నీ పోషించమని ఆయనమీద పెట్టడం అది మాత్రం ఏం న్యాయమని !'

'అయితే మీ వదినగారి కుటుంబం యిక ఎల్ల కాలం ఇక్కడే ఉండిపోతుందా ?'

'ఇదేం ప్రశ్న సరళా, నీ కేమైనా మతి పోయిందా అడగవలసిన ప్రశ్నా ? దీనికి జవాబు నీకు

సంపెంగలూ సన్న జాజులూ

తెలీదా ? ఇక్కడుండకపోతే యింకెక్కడికి పోతుంది? ఆమెకిక ఎవరున్నారని !'

'ఏమోలే ! కష్టం వచ్చింది గదా, రెండు మూడు నెలలు యిక్కడ ఉండి వెళ్లిపోతుం దనుకున్నాము గాని ఆవిడ శాశ్వతంగా యిక్కడ ఉండిపోతుందనీ, నువ్వు అందుకే ఆవిణ్ని యిక్క డకు తీసుకొచ్చావనీ మే మెవ్వరం అనుకోవడం లేదు '

'మీ రెవ్వరూ ? అంటే ?'

'. . . . . .'

'చెప్పు చెల్లీ, మాటాడవేం ? ఎవరా అను కున్నది ? ఎందుకని ?'

'నువ్వు తప్ప తక్కిన అందరం అలాగే అను కుంటున్నామని నా ఉద్దేశం'.

నా పెదవులు వొణికేయి.

'అవును ఆడవాళ్లం, మనం ఎంతో చదువు కున్నా, ఎన్ని కబుర్లు చెప్పినా మన కట్టు బాయి దాలు మనకు ఉండనే ఉన్నాయి. వాటికి సరిపడే టట్టే లోకం వూహిస్తుంది కూడా ఇవి సర్వ సాధారణం, సహజమూను' సరళ చెప్పుకుపోతోంది

'ఇదివరకే నిన్ను మించిన పొరుగులు కొన్ని నువ్వు పెట్టేవు పడ్డావు దెబ్బలు తిన్నావు కూడా కాని, ఏమాత్రమూ పాఠాలు నేర్చు కున్నట్టు లేదు. నీ బుద్ధికి ఏది మంచిదని తోస్తే అది ఆచరించెయ్యడమే ఇక ముందూ వెనకా చూసుకోడంలేదు స్వప్రయోజనపరులూ, స్వార్థ పరులూ అయిన లోకాన్నంతా నువ్వు ఆలోచించి నట్టే ఆలోచించమనడం ఏం న్యాయం ? నువ్వు చేస్తున్న రెండవ తప్పు ఏమిటంటే నువ్వు ఆలో చించిన పద్ధతిలోనే నీ భర్త ఆలోచిస్తాడని అను కోడం అలా జరగకపోతే ఆశాభంగమూ, అనవసర కలహమూ—అంతేనా ?'

నేను కళ్లు బాగా విప్పి ఆమె మొహంలోకి చూశాను

'సరళా ! ఇన్ని తెలివితేటలు ఎప్పుడు నేర్చు కున్నావ్ ?'

'కేవలం నీ మంచితనంవల్ల ఆయన్ని మనిషిగా మార్చావ్ ఆయన నన్ను మనిషిగా చూడ్డం నేర్చు కున్నారు ఈ గడియారానికి తగిన మరమత్తు చేసి ఆనాడే నువ్వు 'కీ' యిచ్చావు పెద్దముల్లూ, చిన్న ముల్లూ పొందికగా నడవడం నేర్చుకున్నప్పుడు వాటి సరైన టైము చూపించక ఏం చేస్తుంది !'

'ఎంతసేపూ ఒకళ్ల వెనక ఒకరు మీరు నడ వడమే కాబోలు 'గీ' మంటూ చిన్నచిన్న వాటి పిల్లలు కాళ్లకు అడ్డం పడుతూ లేస్తూ యింకా బయులుదేరరేం ?'

'అది కూడా గురూపదేశమేగా ' ఇద్దరం నవ్వు కొన్నాము.

'శిష్యులే గురువులయే రోజు కూడా వచ్చిం దిగా ! ఇంతసేపూ ఉపదేశం చేస్తున్న దెవరో ! ఇంతకీ నువ్వు చెప్పబోయేది, నన్ను మీ బావతో చెప్పి మరీ ఏదైనా మొదలెట్టమంటావ్, అంతేనా '

'అంతకంటే ఏముంది ? ఇదివరకు చెప్పకుండా చేసి నువ్వు అనుభవించిన బాధ చాలు ఇకముం దైనా అటువంటి పొరపాట్లు చెయ్యకూడదని నా కోరిక '

'అలాగే .. యిక బోధించి 'బోర్' చెయ్యొ ద్దని నా కోరిక '

మళ్లీ యిద్దరం నవ్వుకున్నాం. (సశేషం)

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం



ఎక్కడ
లైఫ్‌బాయ్ వున్నదో
అక్కడ ఆరోగ్యము వున్నది

హాయిగా! ఉల్లాసంగా! ఆరోగ్యంగా! వుంటారు లైఫ్‌బాయ్‌తో స్నానానంతరం. లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగివేస్తుంది. మిమ్మలను శుభ్రంగా. హాయిగా. ఆరోగ్యంగా. వుంచుతుంది! అంతేగాక, లైఫ్‌బాయ్ పైగల కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు వాటమైన కొత్త ఆకారం గలది. మీ కోసమే నిర్మించబడింది. లైఫ్‌బాయ్ సబ్బును నేడే కొనండి!

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

వార్తలు - విశేషాలు

'ప్రేమించి చూడు' లో బసవేశ్వర్ గానం

పద్మశ్రీ పిక్చర్స్‌వారు హాస్యరస ప్రధానంగా నిర్మించిన తెలుగు చిత్రంలో శ్రీబసవేశ్వర్ గానం ఒక ప్రత్యేకాకర్షణ

"అందాలు తొంగి చూసె హాహాహా, ఆనందం ఈల వేసె రారారా" అనే యుగళగీతాన్ని శ్రీవేణు గారి సంగీత సారధ్యంలో శ్రీబసవేశ్వర్‌తోబాటు శ్రీమతి సుశీల, ఎల్ ఆర్ ఈశ్వరి కూడా పాడారు గీతరచన శ్రీ సి నారాయణరెడ్డి

శ్రీబసవేశ్వర్ పాటను కథానాయకులు శ్రీనాగేశ్వరరావు, జగ్గయ్యగారల మీద చిత్రీకరించారు. లోగడ "పూజాఫలం" చిత్రంలో కూడా బసవేశ్వర్ పాడినపాట విశేషంగా ప్రజాదరణ పొందింది 'ప్రేమించి చూడు' చిత్రంలోని యీగీతాన్ని విన్న



19 సంవత్సరాల భారతీయ వనిత కుమారి నీనా సుందరం పశ్చిమ జర్మనీ టెలివిజన్ రంగంలో చక్కని ఖ్యాతిని పొందింది.

వారు శ్రీబసవేశ్వర్‌కు గాయకుడుగా ఉజ్వలభవిష్యత్తు వుందంటున్నారు.

ఈచిత్రానికి దర్శకులు: శ్రీ పుల్లయ్య.

ఆంధ్ర విశ్వసాహితి కథలపోటీ

ఇంతకుముందే ప్రకటితమయిన ఆంధ్ర విశ్వసాహితి కథలపోటీలో మూడు బహుమతు లుంటాయి. మొదటి బహుమతి రు 116 లు, రెండో బహుమతి రు 75 లు, మూడవ బహుమతి రు 50 లు దీనికి ప్రవేశరుసుము ఒక రూపాయి పోటీదారులు ఆంధ్ర విశ్వసాహితి కార్యాలయం, 208, న్యూ బోయి గూడా, సికింద్రాబాద్‌కు తమ రచనలను మే 31 వ తేదీలోగా పంపాలి.

ఆంధ్రనాటక సాహిత్య సంఘం, జంషెడ్‌పూరం

శ్రీ భమిడిపాటి రాధాకృష్ణగారి సమక్షాన జంషెడ్‌పూరు ఆంధ్ర నాటక సంఘం మార్చి 20వ తేదీ సాయంత్రం తమ నాటకభవనంలో "దైవశాసనం" నాటకం అత్యంత విజయవంతంగా ప్రదర్శించారు ప్రతి పాత్రధారి చక్కని నటనానైపుణ్యత, సమిష్టిభావం కన్పరచి నాటకాన్ని ఉత్తమ స్థాయిలో నడిపారు

రాజధానిలో నృత్య శిక్షణాలయం

కూచిపూడి నృత్య రీతులలో చక్కని ప్రావీణ్యతను సంపాదించిన శ్రీ వేదాంతం జగన్నాథశర్మగారు హైదరాబాదులోని ఆంధ్ర యువతీ మండలి (బర్కత్‌పురా) వద్ద నృత్య శిక్షణాలయాన్నొక దానిని ప్రారంభించారు. కూచిపూడి నృత్యాన్ని బోధించటం యీ సంస్థ ప్రధాన కార్యక్రమం.

ప్రజాసంస్థగా రూపొందించబడిన యీ శిక్షణాలయానికి నిర్వాహకవర్గం కూడా ఏర్పాటయింది. అధ్యక్షులు : శ్రీ తాపీ ధర్మారావు, ఉపాధ్యక్షులు : శ్రీ బి. రామరాజు, కార్యదర్శి : శ్రీ సి. వి. వి. ఆర్. ప్రసాద్ (సారథీ స్టూడియోస్.)

టెలివిజన్‌ల తయారీ

రేడియో మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్‌వారు తమ ఇటీవలి కమిటీ సమావేశంలో టెలివిజన్ రిసీవర్స్ సెట్స్ తయారీకి సంబంధించిన విషయాల్ని చర్చించారు. ఈ అసోసియేషన్ సభ్యులకి ప్రఖ్యాత రేడియో సంస్థల నుంచి సాంకేతిక సహకారం లభిస్తుంది. అందువల్ల మంచి టి. వి. సెట్స్‌ని ఇండియాలో తయారుచేయగలమనే నమ్మకంతో ఉన్నారు. ప్రభుత్వ సహకారం కూడా దీనికి ఉంటుంది.

పాండిచ్చేరిలో ఆంధ్ర మహాసభ

పాండిచ్చేరిలో ఆమధ్య నెలకొల్పబడిన ఆంధ్రమహాసభ ఈ ఏడు ఉగాది పండుగలు వైభవంగా జరుపుకున్నట్లు వార్త వచ్చింది. ఆ వూరికి వచ్చే ప్రతి ఆంధ్రుడినీ తమ సభకు రమ్మని సభ్యులు కోరుతున్నారు.

—ఒ. వి.

అనంతపురంలో 'తేనెమనసులు' వారికి సన్మానం

ఏప్రిల్ 9వ తారీకు నాడు అనంతపురం లలితకళా పరిషత్తులో శ్రీ ఆదుర్తి సుబ్బారావు, శ్రీ సి సుందరం ఇంకా ఆచిత్రంలోని నటీనటులకి సన్మానం జరిగింది పురప్రముఖులు కొందరు వచ్చి సభలో పాల్గొన్నారు. (ఒ. వి) ★



మీరు త్రాగే ప్రతికప్పు టీ రుచి, సువాసన పోకుండా వుండాలని బ్రూక్ బాండ్ వారు ఎలా తాపత్రయ పడుతున్నారంటే

ఒక కప్పు టీ మీకు ఎంత ముఖ్యమో — అదేవిధంగా సువాసన, కమ్మదనం ముఖ్యంగా టీలో వుండితీరాలి అని బ్రూక్ బాండ్ వారు రుచి చూడటంలోను, బ్లెండింగ్ చేయటంలోను, టీ సరఫరా చేయటంలోను వారికిగల 60 ఏండ్ల అనుభవంతో తెలుసుకో గలిగారు.

వారికి గల ముఖ్యమైన బ్లెండ్లలో ఒకదానిని తయారు చేయడానికి బ్రూక్ బాండ్ టీ టేస్టర్లు నిత్యం 600 రకాలకు పైగా మాదిరి చూస్తారు. వీటిలో 30కి పైగా వేరువేరు తోటలనుండి వచ్చే టీలను ఎంచి, ఆఖరి బ్లెండు ప్రత్యేక సువాసన కమ్మదనాలతో మీ అభిరుచులకు తగినట్లుగా వుండే టట్లు హామీ యిస్తారు.


కాని యింత నేర్పుతో చేసే టీ బ్లెండింగు ఒక్కటే సరిపోదు. ఎంత శ్రేష్ఠమైన బ్లెండ్లయి నప్పటికి సువాసన, కమ్మదనం పూర్తిగా అనుభ వించాలంటే అవి తప్పనిసరిగా తాజావే అయి వుండాలని బ్రూక్ బాండ్ వారికి తెలియని సంగతి కాదు. తాజాదనం పోకుండా వుండాలంటే టీని గాలి చొరలేని డబ్బాలలో ప్యాక్ చేయడం ఒక మార్గం. అలా చేస్తేనే నాణ్యత తగ్గకుండా, శక్తి చెడకుండా టీ లభిస్తుంది.

బ్రూక్ బాండ్ వారు యింతటితో వూరుకోలేదు. వారి సేల్స్‌మెన్ స్వయంగా ఎప్పటికప్పుడు తాజా సరకులను సరాసరి చిల్లర షాపులకు వారంవారం అందిస్తూంటారు. వీటిలో మీదొకటి అందుకే మీరు కొనే బ్రూక్ బాండ్ టీ మిక్కిలి తాజాగా లభిస్తుంది .... ఎప్పుడూ ఒకే రుచి, సువాసనలను ఇస్తుంది.





మీ చిట్టి తండ్రికి



'కీలుబొమ్మలు'లో జమున, జగ్గయ్య.

ఉభయతారక చిత్రం 'కీలుబొమ్మలు' -సమీక్ష

మామూలు తరహా ప్రణయగాధలతోను, కుస్తీల తోను, కలహాలతోనూ ప్రతి ఏడూ తయారయ్యే సజన్న చిత్రాలకు అతీతంగా ఉండే చిత్రాలను తీయాలని యీమధ్య తెలుగువారికి పట్టుదల ఎక్కువయింది అదే భావాన్ని పురస్కరించుకొని కొన్ని చిత్రాలు వచ్చాయి కూడా

హైదరాబాద్ మూవీస్‌వారి 'కీలుబొమ్మలు' చిత్రంలో మనకు కనిపించే ప్రత్యేకత యిదే బెంగాలీలో అన్నపూర్ణా మందిర్—రచన నిరుపమాదేవి—కథను ఆధారంగా చేసికొని నిర్మితమయిన చిత్రం ఇది

ఒకప్పుడు బాగా బ్రతికిన అభిమాని రామశేషయ్య పరిస్థితుల ప్రాబల్యంవల్ల దీనుడయిపోతాడు గుంపెడు పిల్లలు, గంపెడు సంసారం యీాద పడిసి వచ్చినా, తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకొనేందుకు ప్రయత్నం చేస్తుంటాడు పెళ్ళీడుకొచ్చిన ఇద్దరు ఆడపిల్లలు జానకి, రాధలూ, వయసొచ్చి చేతి కందని కొడుకూ, ఇంట్లో పేదస్థితీ—ఇవన్నీ అతనికి నిత్యజీవితంలో సమస్యలు వీటితో సతమతమవుతూ, చివరకు ఏదయినా ఉద్యోగం చేయాలనే నిశ్చయాని కొస్తాడు

ధనవంతులబిడ్డ, ఆదర్శవాది, తాత్వికుడు అయిన మోహన్ ద్వారా అతనికి ఒక చిన్న మిల్లులో ఉద్యోగం లభిస్తుంది మోహన్ ఎప్పుడూ రామశేషయ్యగారి నిజాయితీని అభినందిస్తూ ఉంటాడు. నిగర్వి, నిరాడంబరుడూ అయిన మోహన్‌ను చూచి రామశేషయ్య కూడా ఎప్పుడూ ప్రశంసిస్తూ ఉంటాడు

మోహన్‌కు తలిదండ్రులు లేరు పిన్నిగారి సాయంతోనే పెరిగి పెద్దవాడవుతాడు పిన్ని మీద భక్తిప్రపత్తులు కూడా కలిగే ఉంటాడు తరచుగా ఆ యింటికి రామశేషయ్య కుమార్తె జానకి కూడా వెళ్ళటం జరుగుతూఉంటుంది ఒకనాడు జానకి గానాన్ని విన్న మోహన్, కేవలం ఒక సంగీత కళా పిపాసిగా, ముగ్ధుడవుతాడు అందుకు ప్రతిగా, జానకి అతణ్ని ప్రేమిస్తుంది జానకిని తన కోడలిగా చేసికోవాలని మోహన్‌పిన్ని అభిలాష ఈ సంగతి విన్న రామశేషయ్యగారు, అతని భార్య ఎంతో సంతోషిస్తారు తన కూతురు పెద్దఇంటి కోడలవుతుందంటే ఏ తండ్రి సంతోషించడు?

తనకు తెలియకుండా, ఇంత వ్యవహారం జరిగిందని తెలిసికొన్న మోహన్ బాధపడి, జానకికి తానే పెళ్ళి చేస్తానని, కాని తాను ఇప్పట్లో పెళ్ళి చేసికోనని చెప్తాడు ఇది విన్న ఆ తలిదండ్రులు నివ్వెరపోతారు కూతురు పెళ్ళి, ఎలాగైనా జరిపించాలన్న భావంతో ఆరుగురు పిల్లల తండ్రికి రెండవ సంబంధాన్ని ఖాయపరుస్తాడు ఆ సంబంధం కూడా, మంగళసూత్రధారణం అనంతరం, బెడిసి వెడిపోతుంది కూతురుకాపురం ఇలా అయిందన్న బాధతో రామశేషయ్య కన్నుమూస్తాడు క్రమేణా ఆ యింటికి కష్టాలు ఎక్కువవుతాయి. పేదరికం ఆ యింటిని ఆపాదమస్తకం వూపేస్తూ ఉంటుంది మోహన్ పంపిన డబ్బును వారు అంగీకరించలేక పోతారు ఇల్లు జప్తుచేసే పరిస్థితి వస్తుంది. మరోవైపు ఆ ప్రక్కవూరిన ఉండే జమీందారు జానకిమీద కన్నువేసే ఉంచుతాడు తనతో వస్తే కావలసినంత డబ్బిచ్చి, ఇంటిజప్తు ఆపుచేస్తానన్నాడు. ఇంటిజప్తు ఆపేందుకు ఆమె డబ్బు తీసుకొంటుంది జమీందారు చేతిలో పడకముందే, జానకి విషం తిని చనిపోతుంది ఆ ఇంటి శోభ మాయమయిపోయింది చిన్నమ్మాయి రాధ వివాహము చేయటానికి మోహన్ సిద్ధపడ్డాడు.

దగ్గరి సంబంధం చూస్తారు. కాని, జానకి విషం తిని చనిపోయిందన్న వార్త విన్న పెళ్ళివారు పీటల మీద పెళ్ళి ఆపుచేసుకొని పోతారు. మోహన్ పెళ్ళి కొడుకవుతాడు. శుభం.

ఇది బెంగాలీ కథ. ఒక కోణం నుంచి ఆలోచిస్తే, సమకాలీన కుటుంబ సమస్యలకు చక్కని పరిష్కారం. మరో దృక్పథం నుంచి ఆలోచిస్తే, సన్నివేశాలు, కథా, కథాభాగాలు అన్నీ చర్వితచర్వణాలే.

కాకపోతే, ఎటొచ్చీ దర్శకత్వంలో, వినూత్నమయిన పోకడలు కనిపిస్తాయి. నాలుగు పాటలు, ఆరు ఆటలు కలిపి మూడు గంటల ఆట నడిపించటం ఒక ఎత్తు (మామూలుగా జరిగేదే!). అలా కాకుండా, వాస్తవికతను మారిపోసి, నాటికి నూరుపాళ్ళు సత్యజిత్‌రాయి 'ఫక్కీ'లో తీయటం మరో పద్ధతి. ఈ చిత్రంలో రెండూ జరిగాయి. అందువల్ల ఆ వర్గానికి, యీ వర్గానికీ అతీతంగా చిత్రం తయారయింది. కొన్నిచోట్ల కనిపించే వాస్తవికత కూడా, సత్యదూరమయిన వాస్తవికతగాను, నాటకీయతా పాలు ఎక్కువగాను కనిపిస్తుంది. మొదటినుంచీ వివాహమంటే ససేమిరా అంగీకరించని మోహన్ తుది క్షణంలో పెళ్ళికొడుకు కవటం మాని, విజ్ఞులైన ప్రేక్షకులు నివ్వెరపోవచ్చును గృహస్థుడు రామశేషయ్య కుటుంబంలోని వాతావరణం ఎంతో నిజమనిపించేలా ఉంది కుటుంబాల్లో తయారయ్యే సమస్యలను ఎలాంటి 'కల్తీలు' లేకుండ యీ కథలో చూపించటం జరిగాయి కాని, వాటి పరిష్కారాలు నిత్యజీవితంలో మరోవిధంగా ఉంటాయి.

మోహన్‌గా జగ్గయ్య నటన ఎంతో గొప్పగా ఉంది ఈ పాత్రకు మరెవ్వరూ సాటిరారేమో నన్న సందేహం కూడా ప్రేక్షకులకు ఉత్పన్నం అవుతుంది రామశేషయ్యగా గుమ్మడి ఆ పాత్రకొక అమూల్యమైన విలువను కల్పించారు. జానకిగా జమున ప్రేక్షకుల హృదయాల్లో—ముఖ్యంగా—స్త్రీల ఆదరాభిమానాలను సంపాదించుకొంటుంది రాధగా, వాసంతి—ఆ పాత్రకు సరిపోయారు హేమలత, లింగమూర్తి ప్రభృతులు కూడా వారివారి పాత్రలకు మెరుగులుదిద్దారు.

రమణారెడ్డి, చదలవాడ, సూర్యకాంతం, రాజ్‌బాబు, చలం, గీతాంజలి ప్రభృతులకోసం తయారయిన హాస్యరంగం, ఆ రంగంలోని జమీందారుగారి రంగస్థలం బాగానే ఉండొచ్చు గాని—ఇంతటి బరువైన కథతో ఆ హాస్యం మేళవించటంవల్ల కథ బలహీనం కాకుండా ఉంటుందా?

సంభాషణలు ఉన్నంతలో ముచ్చటగా ఉన్నాయి. పాటలు బాగానే ఉన్నాయి.

మొత్తంమీద ఇదొక విభిన్నమయిన చిత్రం. ఈ చిత్రం విజయవంతం కావటం అంటే ప్రేక్షకుల అభిరుచుల్లో చైతన్యం రావటమే.

—వాశిరాజు ప్రకాశం ★



మీ చర్మానికి తగినది

నివియా


ఇదే మీ చర్మానికి కావలసినది

చర్మ పోషణ - చిన్నతనమునుండియే - నివియాతో ప్రారంభించవలెను
నివియా క్రీమ్‌లో "యుసిరైట్". అద్వితీయమైన సహజ ప్రకృతి పదార్థమువంటిది ఉన్నది రోజూ స్నానంవల్లను, ఎండ, వాన, గాలిలో తిరుగుచుండుట వల్లను గోల్పోవునట్టి మీ చర్మమందలి చమురులను అది సమకూర్చుతుంది మీరు, మీచర్మము కనిపించునంత యౌవనవంతంగా వుంటారు. మీ చర్మ మంతయు యౌవనయుతమైన ఆరోగ్యవంతంగా వుండుటకు వాడ తగినది నివియా!

(S&N) నివియా - వివిధోపయుక్తమైన క్రీమ్

సోల్ డిస్ట్రిబ్యూటర్లు, జె. ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్.,
పోస్టు బాక్స్ నం. 1746, బొంబాయి-1.

Lintas C.615-TE



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ యన్ టి ఆర్‌ను పూలమాలాలంకృతులనుచేసి కరచాలనం చేస్తున్న దృశ్యం ప్రక్కనున్నది ఐ. జి. నంబియార్. ప్రక్క ఫోటో — ప్రదర్శన చూడవచ్చిన తీర్థ ప్రజ.

రాజధానిలో యన్. టి. రామారావు

ఏప్రిల్ 25 వ తేదీన న్యూ ఎం ఎల్ ఏ క్వార్టర్స్ లోకి వచ్చేసరికి సాయంకాలం ఆరుగంటలవుతున్నది జనం రణగొణ ధ్వనితో ఆవరణ అంతా నిండి వున్నది సినిమా తారలంతా అప్పటికే అక్కడికి వచ్చి మేడ పైభాగాన గల గదుల్లో వున్నారు పోర్టికోలో హడావిడిగా తిరుగుతున్న శ్రీ ఫణిభూషణరావుగారు నన్ను చూడగానే రిసీవ్ చేసుకొని, రామారావుగారి సోదరులు శ్రీ త్రివిక్రమరావు గారికి పరిచయం చేశారు రామారావు గారికి నేను తెలిసివున్నంతగా, త్రివిక్రమరావుగారు నన్ను ఎరుగరు ఆయన నవ్వుతూ "అలాగా, చాలా సంతోషం కూర్చోండి, పది నిమిషాల్లో బయలుదేరుదాం!" అన్నారు

మనరాష్ట్రంలోని పోలీసు కుటుంబాల పరిస్థితులు చాలా దైన్యస్థితిలో ఉంటున్నవి వాటిని మెరుగు పరిచేందుకు, వారి పిల్లలకువిద్య, వైద్య సౌకర్యాలు కలిగించేందుకు హైదరాబాద్‌లో "ఆంధ్ర ప్రదేశ్ పోలీసు కుటుంబాల సంక్షేమ సమితి" ఒకటి నెలకొల్ప బడింది ఇది 1959 ఫిబ్రవరిలో ఉన్నత పోలీస్ ఆఫీసర్ల భార్యలచేత స్థాపించబడి, నిర్వహింపబడుతూన్నది ఈసంస్థకు శ్రీమతి లక్ష్మీనంబియార్ అధ్యక్షురాలు వారు తలపెట్టిన యీ ప్రయత్నం సఫలం కావాలంటే అందుకు కొంత నిధి విరాళాలు రూపంలో వసూలు కావలసి వున్నది

ఈ పరిస్థితులన్నీ రామారావుగారికి విపులీకరించి మీసహాయం కావాలని కోరారు శ్రీనంబియార్ వారుకోరినదే తడవుగా శ్రీ యన్ టి ఆర్ 'ఇలాంటి ఉన్నతాదర్శానికి తప్పక పాటుపడతానని' హామీ యిచ్చారు తత్ఫలితంగా రూపొందించబడినవే యీతారల వినోద కార్యక్రమాలు మొదట గుంటూరులోను, ఆమరువాడు రాష్ట్ర రాజధాని హైదరాబాదులోను ప్రదర్శించాలని నిశ్చయించుకొన్నారు

ముప్ఫయిమంది నటీనటులు, దాదాపు మూట యాభైమంది సాంకేతిక నిపుణులతో— నాలుగు బస్సులు, ఆరు చిన్నకార్లలో మద్రాసునుంచి బయలుదేరి వచ్చారు. ఆరున్నరకాగానే కార్లు అన్నీ కదిలినవి ఆ క్వార్టర్స్ నుంచి నైజాం కాలేజీగ్రౌండ్స్ (ప్రదర్శన లిచ్చే స్థలం) వరకూ రోడ్డు కిరువైపులా బారులు తీర్చి నిలిచివున్నారు, తారలను చూడాలని వచ్చిన ప్రజ. పోలీసు బందోబస్తు (పోలీసులకు సంబంధించిన కార్యక్రమాలే గనుక) నగరంలో చాలా పకడ్బందీగా వున్నది

ఆవరణలో కార్లు ఆగగానే ఆర్టిస్టులంతా మేకప్ రూమ్స్‌కి చేరుకున్నారు ఓపెన్ ఎయిర్ థియేటర్. ఈ ప్రదర్శనలు తిలకించేందుకు వచ్చిన జనం సుమారు నలభైవేలమంది ఉండవచ్చు (నాకు అలా అనిపించింది) ప్రెస్ వాళ్లకు కొన్ని సీట్లు ప్రత్యేకంగా కేటాయించారు శ్రీ ఫణిభూషణరావు గారు నన్ను అక్కడికి తీసుకువెళ్లి కూచోబెట్టారు

ప్రదర్శనలు మరో అయిదు నిమిషాలకు ప్రారంభిస్తారనగా ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, వారి సతీమణి శ్రీమతి రాఘవమ్మా బ్రహ్మానందరెడ్డి వచ్చారు

ఘంటసాల ప్రార్థన గీతంతో ప్రదర్శనలు ఆరంభమయినవి మొదట "నవరస మంజరి" నృత్యనాటిక శ్రీమతి రాజసులోచన సమర్పించినది జూనియర్ సముద్రాల రచన విశిష్టంగాఉన్నా, మల్లిక్ సంగీతమూ, ఆలాపనా చక్కగావున్నా— ఎందుకనో యీ నృత్యం అంత ఆకర్షించ లేకపోయినది

రెండవది దంతవేదాంతం (నాటిక) భమిడిపాటి రచన ఇందులో యస్ వి రంగారావు, రామకృష్ణ, ధూళిపాళ, అల్లురామలింగయ్య, మిక్కిలినేని, బి హెచ్ వెంకటేశ్వరరావు, శ్రీమతి ఛాయాదేవి పాల్గొన్నారు రంగారావు, ధూళిపాళ అల్లురామలింగయ్య, ఛాయాదేవిల నటన ప్రశంసనీయంగా ఉన్నది మూడవది నరకాసుర హృదయం (ఏకపాత్రాభినయం) సమర్పణ కె వి యస్ శర్మ శర్మగారి నటనా, వాచకం ఉన్నత ప్రమాణంలో ఉన్నవి.

నాలుగవది భీమాంజనేయ యుద్ధం (పేరు చూడగానే పౌరాణిక మనుకునే ప్రమాదం వున్నది. కాదు, సాంఘిక నాటిక) పహిల్వాన్ భీమారావుగారి కుమార్తెను పైలా పచ్చీసు ఆంజనేయులు ప్రేమించేందుకు పడే పాట్లు ఇందులోని ప్రధాన అంశం. పద్మనాభం, గీతాంజలి, రామచంద్రరావు పాల్గొన్నారు నటీనటులు బాగా చేశారు కాని, అప్పలాచార్య రచనలో 'వల్గరిటీ' ఎక్కువగా వుండి రక్తి కట్టించ లేకపోయిందీ నాటిక ఐదవది గోవకలాపము(నృత్యనాటిక) బేబి సుచరితతో కలసి రాజసులోచన చేసినది ఆలాపనా, సంగీతమూ మల్లిక్‌ది. ఈనృత్యం నేత్రపర్వంగా, హృద్యమంగా ఉన్నది.

ఆరవది తుపాన్(నాటిక) రామకృష్ణయ్య రచన. రాజనాల, కాంతారావు, సత్యనారాయణ, శేషగిరిరావు, వాణిశ్రీ నటించారు ఇందులో కొత్త తరహాలో ఉండేదీ, క్లిష్టమయినదీ రాఘవరెడ్డిపాత్ర అది అత్యంత నేర్పుతో నిర్వహించి మార్కులన్నీ కొట్టేశారు రాజనాల ఏడవది షేక్స్‌పియర్ మహాకవి వ్రాసిన "ఒథెల్లో" నాటిక ముక్కామల కృష్ణమూర్తి, వాసంతి పాల్గొన్నారు డెస్డిమోనాగా వాసంతి కావలసినంత చెయ్యలేకపోయినా, ఫరవా లేదు ముక్కామలగారి దర్శకత్వమూ, నటనా ఉన్నత పోకడల్లో సాగినవి

ఎనిమిదవ అంశం చెవిటిప్రేమ (నాటిక) డి వి. నరసరాజు రచన రేలంగి, గిరిజ, రమణారెడ్డి— ముగ్గురూ కలసి కావలసినంత హాస్యం కుమ్మరించారు తొమ్మిదవది అర్ధనారీశ్వరుడు రాజసులోచన నృత్యం కష్టతరమయిన యీనృత్యాన్ని మళ్లీ మళ్లీ చూడాలనిపించేంత చక్కగా చేసినది రాజసులోచన

ఈ నృత్యానంతరం వేదికపై సభ ఏర్పాటు చేశారు సభకు ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు ఐ. జి శ్రీ కె కె నంబియార్ పోలీసు కుటుంబాల పరిస్థితులనూ, వారికీ, వారి పిల్లలకూ కావలసిన సదుపాయాలనూ గురించి చెప్పి,— ప్రముఖ నటుడు


వస్తున్నాడు
ఆకాశరామన్న
నిర్మాణం S.భావనారాయణ, దర్శకత్వం G.విశ్వనాధం
రచన వేటూరి సంగీతం కోదండపాణి కెమెరా వేణు నృత్యం: చోప్రా
సోల్ డిస్ట్రిబ్యూటర్స్: విజయలక్ష్మి ఫైనాన్సర్స్.
పూర్ణా రిలీజ్
NAVRANG

శ్రీ యన్ టి రామారావు యీ సందర్భంలో చూపిన తోడ్పాటు మరువలేనిదని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ 'సాటిలేని మేటి నటుడు, మిత్రుడు శ్రీ యన్. టి. రామారావు ఉన్నతాదర్శాలు గల వ్యక్తి. ఇలాంటి విషయాల్లో ఆయన ఎపుడూ ముందంజ వేస్తారు. ఆయన నాకు వెనకొక లక్షరూపాయల చెక్కు ఇచ్చారు. అది జాగ్రత్తగానే వాడుతున్నాను. (నవ్వు) ఈ సంక్షేమనిధికి చాలాశ్రమ తీసుకొని యిక్కడికి వచ్చి ప్రదర్శనలు యిస్తున్నందుకు నా ధన్యవాదాలు" అన్నారు

శ్రీ యన్. టి రామారావు అందుకు సమాధానం చెబుతూ "అహర్నిశలూ సంఘశ్రేయస్సే ధ్యేయంగా, ప్రజాహితమే పరమార్థంగా భావించి, శ్రమించే వీరికోసం ఏదిచేసినా—చేయగలిగినా, అది చంద్రునికో నూలుపోగు వంటిదనీ, ఇది ఉడుతా భక్తితో చేస్తున్న సేవ" అనీ అన్నారు

శ్రీ కె. శ్రీనివాసరావు (నవయుగ ఫిలింస్) పది వేల రూపాయల చెక్కును శ్రీ యన్ టి ఆర్ ద్వారా సంక్షేమనిధికి శ్రీమతి లక్ష్మీనంబియార్ గారికి అందజేశారు.

శ్రీ యన్. టి రామారావు స్వాగతపత్రం సమర్పించారు తదనంతరం "పోలీసురామన్న"(నాటిక, పోలీసుల సమస్యపై) జూనియర్ సముద్రాల వ్రాసినది ప్రదర్శించారు ఇందులో కుమారి జమున, నాగయ్య, బాలయ్య, బాలకృష్ణ, రాజ్ బాబు, పేకేటి, జయంతి, పాల్గొన్నారు సముద్రాల (జూ) సంభాషణలు, యితివృత్తం చక్కగా ఉన్నది. అంతాబాగా చేసిన నాటికయిది యన్ టి ఆర్ సమర్పణ

"పత్రికలవారు మిమ్మల్ని చూడాలను కొంటున్నారు" అని శ్రీఫణిభూషణరావు, రామారావుగారితో చెప్పినపుడు—ఆయన ఎంతో ఉత్సాహంతో మా మధ్యకు వచ్చి విషయాలన్నీ వివరంగా విశదీకరించారు గుంటూరులో జరిగిన ప్రదర్శనలకు రెండున్నర లక్షరూపాయలు వచ్చినవనీ, హైదరాబాద్‌లో లక్షయాభైవేలు వచ్చినవనీ చెప్పారు. ఆయన పలుకుల్లో ఉత్సాహంధ్వనిస్తున్నా, మొహంలోను, కళ్లలోను అలసట కనిపించింది నాకు.

రాజధానిలో

అంతకు మూడురోజుల ముందునుంచి విశ్రాంతి ఎరుగరు శ్రీ రామారావు శ్రీ నంబియార్ తనను కోరిన రెండుసెకండ్లలో తన అంగీకారం తెలిపానని, ఈ కార్యక్రమాల్లో పాల్గొంటూంటే తనకెంతో తృప్తిగా వున్నదనీ కూడా అన్నారు.

శ్రీ యన్ టి రామారావు నన్నుచూసి మొదట చిరునవ్వుతో పలుకరించారు శ్రీ ఫణిభూషణరావు వచ్చి, "ఆంధ్రసచిత్ర వారపత్రిక తరఫున వచ్చారు" అని చెప్పగానే కరస్పర్శ చేస్తూ "వెరీగ్లాడ్, థాంక్‌యూ బ్రదర్" అన్నారు ఆయనకు పత్రికలన్నా పాత్రికేయులన్నా మొదటనుంచీ ఎంతో అభిమానం. శ్రద్ధగా దగ్గరుండి ప్రదర్శకులను (నటీనటులను) వో ప్రక్కనుంచి హెచ్చరిస్తూ, ప్రదర్శనలు సవ్యంగా సైముకి జరిగేట్టు చూస్తూ—అన్ని విధాలా శ్రమ తీసుకుంటూ తనకేం శ్రమలేదు అనుకునే నిగర్వి, నిరాడంబరులూ శ్రీ యన్. టి. ఆర్.

చివరి అంశం: జానకి, ఘంటసాలల సంగీత కచేరీ. వారి గొంతుల్లోని లాలిత్యం, మాధుర్యం పాఠకులకు వేరే చెప్పాలా? అనంతరం శ్రీ యన్. టి రామారావు కృతజ్ఞత తెలుపుతూ "ఒక విధిని పోగు చేయాలనే ఆదర్శంతో ఇక్కడికి వచ్చాము. మీ అందరి అభిమానంతో యీప్రోగ్రామ్ విజయవంతమయినది. కళ కళకోసం, ప్రజలకోసం ఇది మా తొలిప్రయత్నమే కాని, తుది ప్రయత్నం కాదు. మీ అందరికీ నా అభివందనాలు . .... మీరేకార్యక్రమం తలపెట్టినా మీవెనక ఉంటామని అభిమానించి వచ్చిన నా మిత్ర నటీనటులకు—వారి సేవలకు విలువ కట్టలేను. ఏమీ యివ్వలేను .. ఈ సదవకాశం కల్పించిన శ్రీ ఏ. కె కె. నంబియార్ గారికి, ఈ ఉత్సాహం కలిగించిన శ్రీమతి నంబియార్ గారికి, మమ్మ ప్రోత్సహించిన శ్రీ హనుమంతరావు (పోలీసు ఆఫీసరు)గారికి, మిగతావారికి నా కృతజ్ఞతలు" అంటూ ముగించి నటీనటులను, సాంకేతిక నిపుణులను పేరు, పేరునా పిలిచి సభికులకు పరిచయం చేశారు తరువాత శ్రీ ఘంటసాల "జనగణమన"తో సభ, కార్యక్రమాలుపూర్తి అయినవి.

శ్రీయుతులు డి. వి. యస్. రాజు, డి రామానాయుడు, వి. యస్ ఆర్ ఆంజనేయులు, అట్లూరి పుండరీకాక్షయ్య, శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం, బి. ఏ. సుబ్బారావు, బి విఠలాచార్య, జగన్నాథం (జలరు,) మేకప్‌మన్‌లు శ్రీ పీతాంబరం, శ్రీ భద్రయ్య, స్టిల్ ఫొటోగ్రాఫర్లు, శ్రీ భూషణ్, శ్రీ రాధాకృష్ణమూర్తి, కవులు శ్రీ కొసరాజు శ్రీ సముద్రాల (జూనియర్) మద్రాసు నుంచి, వచ్చినవారిలో ఉన్నారు.

రాత్రి ఏడుగంటలకు ఆరంభించిన కార్యక్రమాలు పూర్తి అయ్యేసరికి సుమారు రెండు గంటలయింది.


* * *

ఆ మరునటి దినం నేనూ వారితోపాటే బస్సులో హైదరాబాద్‌నుంచి మద్రాసుకు బయలు దేరాను. అబిడ్స్ సర్కిల్ ప్రాంతానికి చేరుకునేసరికి బస్సులు, కార్లు ఆగిపోయినవి ఏమిటంటే "ఎన్. టి ఆర్. ఎస్టేట్" ఇక్కడే, చూసి వెళదాం అన్నారంతా. సరేనని లోపలికి వెళ్లాం. చూడాలనే కుతూహలం నాకూ ఉన్నది. ఇంతవరకూ పడలేదు. ఇప్పుడు ఆ అవకాశం లభించింది. శ్రీ యన్. టి ఆర్ దగ్గరుండి చూపించారు. సుమారు రెండున్నర ఎకరాల స్థలంలో ఆ ఎస్టేటు నిర్మింపబడింది. అందులో ఓ ప్రక్కనుంచి షాపుల నిర్మాణం ఆరంభించారు. మొత్తం నూటపద్దెనిమిది షాపులు ఉంటాయట! వాటికి ఎదురుగా రెండు థియేటర్లు—ఒకటి 70 ఎం. ఎం. మరొకటి 35 ఎం ఎం ఆ రెండింటికీ పునాదిరాళ్ళువేశారు. మొదట 70 ఎం. ఎం. థియేటర్ తయారవుతుందిట!

మధ్యాహ్నం ఒంటిగంటన్నర ప్రాంతాలకు నాగార్జునసాగర్‌లో పోలీసువారు లంచ్ ఏర్పాటు చేశారు. లంచ్ ముగించుకుని "రివర్‌వ్యూ రెస్ట్ హవుస్" నుంచి యివతలకి వస్తున్నపుడు రామారావుగారి అభిమానులు వారిని చూసేందుకు (ఎండమండి పోతున్నా) విపరీతంగా వచ్చారు అతిథిభవనం నుంచి రెండు ఫర్లాంగుల దూరంవరకూ వున్నారు జనం. యన్. టి. రామారావు జిందా



పోలీసు సంక్షేమ నిధి సేకరణకై వినోద ప్రదర్శనము ఇస్తూ గుంటూరునుంచి హైదరాబాద్ వెడుతూ ఏప్రిల్ 25 ఉదయం విజయవాడ వచ్చిన శ్రీ యన్. టి. రామారావు బృందం వారికి విజయవాడ సినిమా ఎగ్జిబిటర్స్ అసోసియేషన్‌వారు గొల్లపూడి బి. ఎల్ టి. డి. గ్రౌండ్స్‌లో సన్మానం చేసినప్పుడు తీయబడిన ఫొటోలు ఫొటోలు: యమ్. ఎ. మోహనరావు (విజయవాడ)


వస్తున్నది
యస్. ఆర్. మూవీస్ వారి
ప్రమీలార్జునీయము
దర్శకుడు
యం. మల్లిఖార్జునరావు
నిర్మాతలు
కె. ఆదిబాబు • కె. నాగమణి
రచన • పింగళినాగేంద్రరావు • సంగీతం • పెండ్యాల • ఛాయ • రవికాంత్, రహిమాన్
కళ గోఖలే • నృత్యం • పసుమర్తి, హీరాలాల్
వాహిని విడుదల
BAKTHA

రాజధానిలో

గాడ్, యన్. టి. రామారావు జిందాబాద్ అంటూ
ొకటే వినాదాలు. అలాగే ఒంగోలులోను ఘన
స్వాగతం యిచ్చారు బయటికి వచ్చి అందర్నీ
ప్రేమాదరాలతో పలుకరించి, నటీనటులందర్నీ
పరిచయం చేశారు. ప్రజల్లో శ్రీ యన్. టి రామా
రావుగారికి గల పలుకుబడీ, వారిపట్ల ప్రజలకు
ఎలాంటి ప్రేమాభిమానాలున్నవో చూసి నిజంగా
నాహృదయం ఆనందంతో ఉప్పొంగిన మాట
వాస్తవం.

పా రాకవట్ల హర్షామోదాలు తెలిపి ఆహ్వా
నించిన నందమూరి సోదరులకు (శ్రీ యన్. టి.
ఆర్ శ్రీ త్రివిక్రమరావు), శ్రీ వెరుకూరి భాస్కర
రావు (విజయ పబ్లిసిటీస్) గారికి, శ్రీ ఎం. ఫణి
భూషణరావుగారికి, శ్రీ కె ఆర్ వి ప్రసాదరావు
(యస్. ఏ. టి) గార్లకు నాకృతజ్ఞతలు

వినోద కార్యక్రమాలు ప్రదర్శిస్తున్నప్పుడు
"పోలీసు కుటుంబాల సంక్షేమ సమితి" 1965
సం॥పు సావనీర్‌లు పంచి పెట్టారు. అందులో
సమితి ఆదర్శాలు, కార్యకలాపాలు, కృషి—ప్రము
ఖుల సందేశాలు (ఫొటోలతో) ఉన్నవి నూటనలభై
పుటలతో, ఆకర్షణీయంగా రూపొందించారు,
సావనీర్.

—మోహన్‌కుమార్ ★

మధుర


21 వ పేజీ తరువాయి

శ్వరుడు 'ఆవణి' నుంచి 'చిత్ర'
దాకా—పాలించేట్లు ఒప్పందం చేసు
కున్నారుట. 'చిత్ర' ఉత్సవాలు ఈ
సందర్భంలోనే అతి వైభవంగా
జరుపుతారు. పట్టాభిషేకం, దిగ్విజ
యం, వివాహం, రథోత్సవం జరుగు
తాయి.

ఈ ఉత్సవం గురించి చెప్పే
టప్పుడు 'అళగర్' గురించి కూడా
చెప్పాలి. మీనాక్షీ పెళ్లికి వెడదా
మని ఇతను కూడా బయలుదేరా
డుట కాని వేళకి చేరలేకపోవటం
వల్ల నగరం ప్రవేశించకుండానే తిరిగి
వెళ్లిపోయాడుట. ఈ నాడు కూడా
అతను 'తిరిగి వెళ్లిపోయిన' దారి
వెంబడే భక్తులు నీరు చల్లుతూ వెళ
తారు.........

1939 లో మధుర గుడిలోకి
హరిజనుల ప్రవేశానికి ఒప్పు
కున్నారు. ఇది ఈ ఊరి చరిత్ర
ముఖ్య ఘట్టాలలో ఒకటి. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Street Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



కొత్తనటి విజయ

(ఫొటో : ప్రభాకర్)

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.



నిగనిగలాడు నల్లని కేశములకు

కేస్టర్ హేర్ ఆయిల్

CRITERION RP. 580